నవశక్తి

Vol. 2, no. 34

(Aug. 9, 1939)

బెజవాడ, 1939

Record no. 682

Navaśakti

Vol. 2, no. 34

(Aug. 9, 1939)

Bejavāḍa, 1939

Record no. 682

Regd. No. M. 3824

నవశక్తి

సాలు చందా రు 3

విడి ప్రతి అణా

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వారపత్రిక

సంపుటం 2 } బుధవారం 9-8-39 బెజవాడ { సంచిక 34

బీహార్ బక్సత్ రైతుసత్యాగ్రహం

కామ్రేడ్ జయప్రకాశ నారాయణ

(అఖిల భారత కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి)

బీహార్ రాష్ట్రానికి బక్సత్ భూముల సమస్య నూతనమైనది కాదు. అనేక సంవత్సరాలనుండి బీహారు ప్రాంతీయ అర్థిక సమస్యలలోకెల్ల యిది భీషణ సమస్యగా వుంటూవచ్చింది. దీనివిషయమై జరిగిన పోరాటాలలో — స్వాతంత్ర్య పోరాటాన్ని మినహాయిస్తే-అన్నిటిని మించిన త్యాగం ప్రదర్శించబడింది. రైతు స్త్రీలు సైతం యిందులో వెనుకపడలేదు. జమీందారీ నౌకరులు తమకు సహజమైన పని గావించారు: రైతుల తలలు బద్దలయ్యాయి: వారి హాహాకారాలు రక్తరంజితమైన గ్రామసీమలను నింపాయి.

బక్సత్ భూముల సమస్యను ప్రజలందరూ యీపాటికి అర్థంచేసికొనే వుంటారు: ఏమంటే దీనిని గురించిన చర్చలు ప్రతిచోటా రాత్రింబగళ్లు జరిగాయి. ఇది అనేక అర్థికసూత్రాలు యిమిడివున్న క్లిష్టసమస్య అయినా, నేడు పోరాటం సాగుతోంది అతిసామాన్యమైన చిన్న కోరికకోసం మాత్రమే. ఏబక్సత్ భూములను దున్నుకొంటూ నేటివరకు రైతులు వాటిని అనుభవించుతున్నారో, వానినే నేడు జమీందారులు లాక్కొంటున్నారు. ఇలాంటి భూమి నేడు వేలు, లక్షలు బీఘాలువుంది. ఇవుడు జరుగుతున్న బక్సత్ పోరాటాలన్నీ జమీందారులుచేసే యీ అన్యాయాక్రమణాన్ని రైతులు ఎదిరించుట చేతనే జరుగుతూన్నాయి.

రైతులలో చైతన్యం

రైతులలో నేడు చైతన్యంకలిగింది: కిసాన్ సభ రైతులను సంఘటనచేసి సరియైనమార్గాన నడుపుతూ వుండబట్టిగాని లేకపోతే యీ సమస్యపై రాష్ట్రమంతటా ఖూనీలు, రక్తపాతం జరిగిపోయేవి. ఆధునిక భారతదేశ చరిత్ర గమనించితే అనేక రైతు తిరుగుబాట్లు గోచరమౌతాయి: బ్రిటీషు ప్రభుత్వం కాయంపడిన తరువాతకూడ అనేకం జరిగాయి. నేటి బీహారు పరిస్థితులు గమనించితే మరల రైతు తిరుగుబాటుకు సమయమాసన్నమైనదని స్పష్టపడుతుంది. రైతులలో కలిగిన చైతన్యాన్ని, అసంతృప్తిని సంఘటితపరచి సత్యాగ్రహ మార్గం అవలంబించకపోతే సాంఘికవిప్లవం తప్పక వస్తుంది. అన్యాయాలను సహించలేక ఎదురుతిరిగి రాజాలను పదచ్యుతలను గావించడం భారతదేశంలో అనేకసార్లు జరిగింది.



కామ్రేడ్ జయప్రకాశ నారాయణ

ఈబక్సత్ ఆందోళనకు ఫలితం ఏమిటి? ఈరెండు సంవత్సరాల కాంగ్రెసు ప్రభుత్వంలో ఉద్యోగులు వేలకొలది రైతులను జైలుకంపారు. అనేక రైతు సత్యాగ్రహాలు జరిగాయి. కాని రైతుల యీ అక్రందనము, త్యాగము మంత్రులదృష్టిలో ఎట్టిమార్పు తీసికొనిరాలేదు. రాష్ట్రాన్నంతా కదల్చివేస్తున్న యీచిన్న సమస్యను పరిష్కరించడానికి వారు పూనుకోలేదు. 60 లేక 70 బీఘాలకోసం జరిగే చిన్న సత్యాగ్రహంలోసైతం వందలకొలదిరైతులను జైలు కంపుతున్నారు. ధనరాజశర్మ, జమునాశర్మ, రామనందన మిశ్ర, సూర్యనారాయణసింహ వగైరా అనేకమంది ప్రముఖులు జైలు కంపబడ్డారు. కాని యీ బక్సత్ సమస్యను పరిష్కరించే ప్రయత్నాలైనా ప్రభుత్వం చేయలేదు. మంత్రులు "జమీందారుల లాటీలుగాని జైలుఖానా శిక్షలుగాని, దీన్ని పరిష్కరించలేవనే" సంగతి గుర్తునందుంచుకోవాలి.

నూతన శాసనం అవసరం

ఈ బక్సత్ సత్యాగ్రహాల చరిత్రను గమనించితే, జమీందారుకు - రైతుకు మధ్య తగాదా వచ్చిన చోటెల్లా రైతులు మధ్యవర్తి పరిష్కారానికి సిద్ధంగా వున్నారని రుజువౌతుంది. కాని జమీందారులే పంచాయితీకి ఒప్పుకోడం లేదు. ఏమంటే తమ అక్రమణ న్యాయమైనది కాదని, భూమిని గోల్పుతామనీ, వారికి ఖాయంగా తెలుసు. అందుచే జిల్లా కలెక్టర్లు యీ తగాదాలన్నీ తప్పనిసరిగా పంచాయితీ ద్వారా పరిష్కారం చేసికోవాలని జమీందార్లపై ఒత్తిడి తెస్తే, యీ సమస్య సులభమౌతుంది. కాని యిది అంత సులభమైన పనికాదు. ఏమంటే కలెక్టర్లు, డివిజనల్ అఫీసర్లు జమీందారుల వర్గానికే చెందినవారు. సాధారణంగా జమీందారీ పక్షపాతులు. ఐతే ప్రభుత్వం పంచాయతీల ద్వారానే యిది పరిష్కారమవ్వాలని నిర్ణయించితే కలెక్టర్లు చేయగలిగిందేమీ లేదు. కాంగ్రెసు ప్రభుత్వం యీ పాలసీ అవలంబించినట్లయితే యీ సమస్య యింత భీషణ రూపం దాల్చవలసిన అవసరమే వుండేదికాదు.

ఈ సమస్యను పరిష్కరించడానికి నూతన శాసనం గావించడం నేడు అవసరం. మంత్రివర్గం, రాష్ట్రకాంగ్రెసు సంఘం కూడ యీ అవసరాన్ని గుర్తించాయి. కాని ఆచరణలోమాత్రం ఏమీ చేయకపోవడమే విషాదకరం. వారు సత్యాగ్రహాలకుమాత్రం ఆటంకాలు పెడుతున్నారు. అంటే కడుపునొప్పికి తలకాయనొప్పి మందిస్తున్నారు. ప్రజల అసంతృప్తిని అణచివేయడానికి చేసే ప్రయత్నాలు - కాంగ్రెసు పవిత్ర నామంతో జరుపబడుతున్నా-ఏమైనా ఫలించాయా? బొంబాయి వెళ్లి అఖిలభారత కాంగ్రెసు కమిటీచేత సత్యాగ్రహం చేయకూడదని తీర్మానం చేయించవచ్చు కాని సత్యాగ్రహానికి మూలకారణం తొలగించనిదే యిది ఎలా సాధ్యమౌతుంది?

నేను రెవిన్యూ విధానాన్నంతను మార్పు చేయాలని కోరుతాను. కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో యిందుకు సూచనలు కూడ యివ్వబడినాయి కాని ప్రస్తుతం నేను మంత్రిమండలిన యింత గొప్పకార్యం చేయమని కోరుట లేదు. బక్సత్ భూముల విషయమై కనీస కర్తవ్యాన్ని నెరవేర్చమని కోరుతున్నాను. రైతులు, జమీందారులు తమకు విశ్వాసమున్న పంచాయితీదారుల పరిష్కారానికి తగాదాలను విడువాలని నిర్ణయించాలి. పంచాయితీలో రెండు పక్షాలకు ఒక్కొక ప్రతినిధి వుండాలి. మూడవ వ్యక్తి జిల్లాకలెక్టరు, జిల్లా కాంగ్రెసు సంఘం, జిల్లా కిసాన్‌సంఘం కలసి నిర్ణయించిన విశ్వాసనీయులైన వ్యక్తులలో ఒకరుగా వుండాలి. ఈ పంచాయితీ పరిష్కారాన్ని రెండుపక్షాలూ అంగీకరించాలనీ, దీనిపై కోర్టులకు అప్పీలు చేయరాదనీ శాసనం గావించాలి. జమీందారులు నిర్బంధంగా యీ పద్ధతిని అంగీకరించునట్లు శాసనంలో వుండాలి. ఈ విధమైన శాసనాన్ని వెంటనే గావించి కాంగ్రెసు మంత్రివర్గం బక్సత్ భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

సంపుటం 2 **నవశక్తి** బుధవారం
సంచిక 34 9-8-39

సంపాదకవర్గం: మద్దుమారి చంద్రశేఖరరావు (సంపాదకుడు). కంభంపాటి సత్యనారాయణ, పుచ్చలపల్లి సుందరయ్య, తుమ్మల వెంకట రామయ్య.

పొగాకు పన్ను

పొగాకు పన్ను అగష్టు 1 వ తేదీనుండి వసూలు చేయడానికి ప్రభుత్వము ఆరంభించింది. చిన్న చిన్న దుకాణదారులందరిలో చాల అసంతృప్తి రేగుతూ ఉంది. ఏ పట్టణానికి వెళ్ళినా, కాంగ్రెసును దూషించడము వినబడుచున్నది. కాంగ్రెసులో సభ్యులుగా చేరడానికి నిరాకరిస్తున్నారు. కాంగ్రెసు ప్రచారకులను కొట్టబోవుట కూడ జరుగుచున్నది.

చిల్లర వర్తకులకు ఎట్టి రుసుములేకుండానే కావలసినన్ని లైసెన్సులు ఇస్తూ ఉన్నారు. సంవత్సరానికి 200 రూ.ల లోపు అమ్మకము గలవారికి నెలకు 8 అణాలే కదా పన్ను ఎందుకీ ఆందోళన అని ప్రశ్నించవచ్చు. రూపాయికి అణాకన్న వారు లాభము తీయుడము అసంభవమని జ్ఞాపక ముంచుకోవాలి. అందుచే 200 రూ. అమ్మకముగల చిన్న దుకాణదారునికి దీనిపై లాభము రూ. 12-0-0 అంటే నెలకు రూపాయి. రూపాయి లాభము వచ్చే వ్యక్తిని అర్ధ రూపాయి పన్ను కట్టమంటే ఆందోళన రాదా మరి?

కాని ఈ పన్నునంతా కొనేవారిపై వేసి వసూలు చేసుకోవచ్చుగదా? అప్పుడే ఈవరకు అణా అమ్ముతూ ఉండిన బీడీకట్ట అణాకానీకి అమ్ముతున్నారుగదా? ఎందుకీ ఆందోళన? అని మరియొక ప్రశ్న. అణా బీడీలు అణాకానీకి అమ్మడానికి కారకులు చిల్లర దుకాణదారులేగాక, ఈ లోపల పొగాకును కొనే మనిషి, ఆ పొగాకు బీడీలుగా తయారుచేసే పరిశ్రమాధికారి, ఆ బీడీలను టోకుగా అమ్మే వ్యాపారస్థుడు, వీరందరూ పన్ను కట్టుకోవలసి యుండుటచే వీరు తమ లాభాలు తగ్గకుండేటట్లు ధరలను పెంచడము ముఖ్య కారణము. అందుచే చిల్లర దుకాణదారునికి ఎక్కువ చేయబడిన మూడు దమ్మిడీలు గిట్టుతూ ఉన్నాయని అనుకోకూడదు. పైగా వెలలు ఎక్కువయ్యేకొద్దీ అమ్మకము తగ్గుతుంది. తనకు ముందు వచ్చునంత ఆదాయము రాబట్టుకోవాలంటే, మునుపటంత అమ్మకము చేయాలి. అది అందరూ చేయలేరు. కాబట్టి చాలమంది చిన్న దుకాణదారులు పొగాకును తాము అమ్మలేక, పొగాకును అమ్మే దుకాణమును ప్రత్యేకంగా పెట్టిన వ్యక్తితో పోటీ పడలేక, తమ వ్యాపారాన్ని మానుకోవలసి వస్తూ ఉంది. అందుచే చిల్లర దుకాణదారులలో అసంతృప్తి రేగుతూ ఉందంటే ఆశ్చర్యములేదు.

పొగాకు, బీడీల ధరలు పెరిగిపోవుటచే, ప్రజలలో వీనికి అలవాటు పడిన వారందరిలో అసంతృప్తి చాల హెచ్చుతుంది. ప్రజాసామాన్యములో చాలమంది వీనికి అలవాటుపడి ఉన్నవారు అనునంగతి మరచిపోవుట, లేక గ్రహించపోవుట, చాలప్రమాదకరమైన పరిస్థితులను తెచ్చి పెట్టుతుంది. ఉప్పుపన్ను ఎంత ద్వేషించబడుతూ ఉందో, పొగాకుమీద పన్నుకూడ అంత ద్వేషింపబడుతుంది. పొగాకు మీద వచ్చే లాభాలపై పన్నువేయడము వేరు. పొగాకుమీదనే పన్నువేయడము వేరు. లాభాలపై పన్నువేస్తే కొద్ది ధనవంతుల పైననే పడుతుంది. అలాకాక అకుపైననే వేస్తే బీదలందరిపై పడుతుంది.

అంతేగాక వాడుకకోసం 40 తులాలకన్న ఎక్కువ పొగాకు ఎవరూ ఉంచుకోరాదనడము, 200 బీడిలు, చుట్టలకన్న ఉంచుకో రాదనడము, కూడ గ్రామప్రజలలో చాల అసంతృప్తిని కలిగిస్తుంది. టోకుగా కొనుక్కోడానికి వీలులేకుండా చేసినందున తరుచు దుకాణము వద్దకు పోవలసి వచ్చుటచే చాల విసుక్కొంటారు.

పొగాకు పన్నుకే ఇంత అసంతృప్తి కలుగుతూ ఉంటే, ఇక అమ్మకము పన్నుకూడ వసూలు చేయడానికి పూనుకొన్నప్పుడు ప్రజలలో అసంతృప్తి మరింత ప్రబలుతుంది. ఈ పన్నులను సమర్థింప బూనకొనడము అసంభవమౌతుంది.

కాంగ్రెసు మంత్రులకు మధ్యపాననిషేధము కోసం డబ్బుకావాలంటే, కేంద్రప్రభుత్వ సైనికవ్యయమును తగ్గించమని పోరాడాలి. లేక ఉద్యోగస్థుల జీతాలను తగ్గించడానికి పూనుకోవాలి. లేక ధనవంతులమీద పన్నులు వేయాలి. అంతేగాని ప్రజాసామాన్యమంతటిపై ఇట్టి పన్నులు విధించగూడదు.

ఒకవేళ విధించవలసి వచ్చినా, ప్రజలకు ఉపయోగకరములగు కార్యాలు చేసిన పిదపైనా ఇట్టి పన్నులువేస్తే ప్రజలు తమకు గల్గిన సౌకర్యాలకోసం ఈభారాన్ని వహించడానికి పూనుకుంటారు. నేడు ప్రజలు ఈ పన్నుల భారము వహించడానికి ఉత్సాహపడవలసినన్ని సౌకర్యాలను వేనిని కాంగ్రెసు మంత్రులు చేయలేదు.

మధ్యపాన నిషేధము రాష్ట్రమంతటా పెట్టనందున, ఈ నిషేధములేని జిల్లాలలోని ప్రజలకు మున్ముందు మీజిల్లాలలోకూడ ప్రవేశపెట్టెదమన్నను సంతృప్తి పడుటలేదు.

ఋణనివారణ చట్టము కొంతవరకు మధ్యతరగతి ఋణగ్రస్థులకు లాభము కలుగజేసినా, దానికి తగిన పరపతివసతులు లేనందున రైతులోకానికి ఎక్కువగా ఉపయోగించక పోయింది.

ఆదాయము తక్కువగా వచ్చే రైతులపై పన్నువేయక, ఎక్కువ ఆదాయం వచ్చే వారిపై పన్ను వేయాలనే చట్టాన్ని ఇంతవరకు మంత్రులు తేలేదు. జమీను రైతుల హక్కులను కాపాడుతూ చట్టమింకను తేలేదు. పంచాయతీ బోర్డులకు ఎక్కువ అధికారాలిచ్చే చట్టాలుకూడ చేయబడలేదు.

ఈ పరిస్థితులలో ప్రజలలో ఈపన్నులకు వ్యతిరేకంగా ఆందోళన రేగుతూ ఉండనిచో ఆశ్చర్యములేదు.

కాబట్టి కాంగ్రెసు మంత్రులు లోపము చేశారు అని మనము ప్రజలముందు అంగీకరించక తప్పదు. కాని జస్టిసు మంత్రివర్గమయితే, కాంగ్రెసు మంత్రివర్గము చేసినదానికన్న ఎక్కువమేలు ఏమీ చేయజాలక పోవడమేగాక, మరింత నష్టము కలిగేటట్లు చేసేది. ఈ విషయము ప్రజలలో నాటుకొనేటట్లు కాంగ్రెసు సేవకులు ప్రచారం గావించాలి.

కాంగ్రెసు మంత్రుల లోపానికి కోపపడి కాంగ్రెసునుండి దూరమగుట ఆత్మవినాశకరము. కాంగ్రెసులో లక్షలకొలదిగా చేరి ప్రస్తుతము మంత్రివర్గము గావించే లోటులను జరుగనివ్వకుండా కాంగ్రెసు కమిటీలద్వారా చేసుకోవాలి.

మంత్రులు ప్రజోపకరములగు చట్టాలు చేయలేక పోవడము, ప్రజలపై భారమైన పన్నులు విధించడము, దీని బాధ్యత కేవలము వారిపైనేలేదు. ప్రస్తుత రాజ్యాంగ విధానములో వారికి కావలసినంత అధికారము లేనందున, గవర్నరు ఒత్తిడికి లొంగవలసి వస్తుంది. గవర్నరు ఒత్తిడిని వ్యతిరేకించుటకు మన మంత్రులకు మనము తగినంత బలము చేకూర్చాలి. దాని కోసం కూడ ప్రజలు కాంగ్రెసులో చేరాలి. కాంగ్రెసును తమదిగా చేసుకోవాలి.

అంతేగాక, ప్రజలలో ఈ పన్నులెంత అసంతృప్తిని కలిగిస్తూందీ కాంగ్రెసు కమిటీలు వెంటనే తెలియజేయాలి. ఈ అసంతృప్తిని తగ్గించడానికి ఏమేమి సవరణలు చేయవలసినదీ కాంగ్రెసు కమిటీలు, అసంతృప్తికి కారణాలు గ్రహించి తెలియజేయాలి. నేటికి తెలిసిన విషయాలను బట్టి ఈక్రింది సవరణలు చేయాలని మంత్రివర్గాన్ని కోరుతున్నాము:

1. 500 రూ.లు లోపు పొగాకును అమ్మే చిల్లర దుకాణదారులనుండి ఈ పన్నును వసూలు చేయకూడదు.

2. టోకు వ్యాపారస్థులు ధరలను పెంచకుండా తగిన ఏర్పాటులు చేయాలి.

3. వాడుక కోసం కొన్న పొగాకు, బీడీలు వగయిరాలకు పరిమాణమేమీ ఉంచ నవసరములేదు.

మన రాజకీయాలు

విదేశాలకు సైనికుల రవాణా.

యూరోపాలో అంతర్జాతీయ పరిస్థితులు విషమిస్తూన్న కొద్దీ రాబోయే ప్రపంచ యుద్ధములో ఇండియాను బ్రిటిషు ప్రభుత్వం పూర్తిగా వినియోగించుకోడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ యుద్ధ సన్నాహాలు యిప్పుడు మామూలైపోయాయి. 5000 మంది భారతీయ సైనికుల్ని ఈజిప్టుకు, 8000 మందిని మలయా దీవికి, రవానా చేసారు. అక్కడ ఉన్నప్పుడు వీరికి అయ్యే ఖర్చు సుమారు 1 కోటి రూపాయలు గ్రేట్ బ్రిటనే భరిస్తుందట. బ్రిటిషు పార్లమెంటులో ఒక సభ్యుడడిగిన ప్రశ్నకు ఇండియా అండర్ సెక్రటరీ మూర్ హెడ్ జవాబు చెపుతూ, 1937 జూలై 1 వ తేదీ నాటికి ఇండియాలో 3052 గురు బ్రిటిషు సైనికోద్యోగులు, 52,387 గురు బ్రిటిషు సైనికులు ఉండగా, 1939 జూలై 1 నాటికి 2630 మంది ఉద్యోగులు, 37,668 గురు సైనికులు మాత్రమే ఉన్నారనీ; ఈ తగ్గింపు "సాధారణ రక్షణ" నిమిత్తమనీ: యీ భర్తీని నింపడానికి బ్రిటిషు సైనికులు ఇండియాకు పంపబడుతారో పంపబడరో తాను చెప్పజాలననీ జవాబు చెప్పాడు. ఈతని భాషలో "సాధారణ రక్షణ" అనే శబ్దాల కర్థం "సామ్రాజ్య రక్షణ" అని తప్ప మరొకటి కాదని అందరికీ తెలిసిన విషయమే. తగ్గించబడిన బ్రిటిషు సైనికుల సంఖ్యను భర్తీ చేయడము వెంటనే అవసరం కాకపోవచ్చు. యుద్ధము ప్రకటించబడినప్పుడు, దేశంలో స్వరాజ్య పోరాటము తిరిగి ప్రారంభమయినప్పుడు, తప్పకుండా బ్రిటిషు ఆఫీసర్లను బ్రిటిషు సైనికుల్ని దింపవచ్చు ఈలోగానే ఇతర ప్రదేశాలలో అవసరం కాబట్టి బ్రిటిష్ సైనికుల్నే కాకుండా, భారత సైనికుల్నికూడా, తీసుకెళుతున్నారు.

ఇంతేగాక, డెహ్రాడూన్ మిలిటరీ కాలేజిలో యిప్పటికంటె హెచ్చుమందిని ఆర్టిలరీ (తుపాకులు, మరఫిరంగులు వగైరా) శాఖలో తరఫీదు చేయడానికి ఆశాఖ శాశ్వతంగా వేరుచేయబడింది. గుఱ్ఱపు దళం కాల్బలం - యీశాఖలు ప్రత్యేకంగా ఉంటాయి. ఇండియాలో గల ఇనుము, ఉక్కు, పరిశ్రమల యజమానులు సిమ్లాలో సమావేశం కావడానికి ఇండియా ప్రభుత్వంచే ఆహ్వానించబడ్డారు.

సంస్థానాలు, బ్రిటిష్ ప్రభుత్వం

యుద్ధసన్నాహాల విషయంలోనే కాకుండా, యుద్ధములో కూడా బ్రిటిష్ ప్రభుత్వం జయం పొందాలంటే, సంస్థానాధీశుల సహాయం అవసరం. కనుకనే సంస్థాన ప్రజా ఉద్యమాలను సంస్థానాధీశులు అణచడంలో బ్రిటిష్ ప్రభుత్వం సహాయపడుతోంది. హైదరాబాద్ సంస్థానపు జైళ్లలో నిర్బంధించబడి యున్న 8000 మంది సత్యాగ్రహ ఖయిదీలవిషయమై తామేమీ జోక్యం కలిగించుకోమనీ: వారి స్థితిగతులను గురించి నైజాం ప్రభుత్వం చేసిన ప్రకటన తమకు సంతృప్తికరముగానే ఉన్నదనీ - పార్లమెంటులో ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశాడు. ఇప్పటికి 15 గురు సత్యాగ్రహులు హైదరాబాద్ జైళ్ళలో మరణించి నప్పటికీ, బ్రిటిష్ ప్రభుత్వానికి చీమైనా కుట్టినట్లు లేదు.

ఒరిస్సా సంస్థాన ప్రజల ఆందోళనకు కారణము లేవో తెలుసుకొనుటకు యిటీవల నియమించబడ్డ సంస్థాన ప్రజాప్రతినిధుల విచారణ కమిటీవారు తమ నివేదికలో భయంకరమైన గాధలెన్నో ఆధారసహితముగా వ్రాశారు.

ఒరిస్సా సంస్థానా లన్నింటినీ బ్రిటిష్ ఇండియాలో కలిపేసి, వారి సనద్‌లను రద్దుచేసి, జమీందార్ల హోదా నుమాత్రమే ఉంచవలసినదిగా సిఫార్సుచేశారు. సిమ్లాకు సమీపంలో ఉన్న ధామి సంస్థాన పరిస్థితులను గూర్చి విచారించడానికి వెళ్లిన అనధికార సంఘంవారు కూడా అక్కడి ప్రజల బాధలను వివరించారు. అడవిజంతువుల బాధనుండి రక్షించమని సంస్థానాధీశుని అడగడానికి వెళ్లిన 6 గురు మీద కుట్రనేరం ఆరోపించి జైలు శిక్షవిధించాడట. సంస్థానాధీశుని కుటుంబములో వివాహం జరిగినప్పుడల్లా ఒక్కొక్కడు 1 రూపాయి మొదలు 50 రూపాయలవరకు అర్పించుకోవాలి. ఎవరైనా చచ్చిపోతే, పురుషులంతా జుట్టు, మీసాలు గొరిగించుకోవాలి స్త్రీలు తమ ఆభరణాలు తీసివేసుకోవాలి. శ్రాద్ధం 16 రోజులు, ప్రతిరైతు కుటుంబం ఉచితంగా పాలు సప్లయి చేయాలి.

జైపూర్ సంస్థానంలో సంభార్ అనే గ్రామంవద్ద కొందరు రైతులు కలిసి వెళ్లుతూంటే, సంస్థానోద్యోగులు అకారణంగా వారిపై బడి తుపాకులు కాల్చగా 9 గురికి గాయాలు తగిలాయి.

మైసూర్ సంస్థాన కాంగ్రెసువర్కింగుకమిటీసభ్యులు చెల్లకెరీలో ఒక రైతు మహాసభకు యేర్పాట్లు చేస్తే, జరుపకూడదని చితల్‌దుర్గ మేజస్ట్రీటు నిషేధాజ్ఞను జారీ చేశాడు.

ఈ విధంగా ఉన్నాయి సంస్థాన వ్యవహారాలు.

కాంగ్రెసు రాష్ట్రాలలో పౌరసత్వ హక్కులు

ఒక వైపు బ్రిటిష్ ప్రభుత్వం, మరోవైపు సంస్థానాధీశులు, యీ విధంగా ప్రజలను మాడ్చేయ పూనుకొంటూంటే, కాంగ్రెసు రాష్ట్రాలలో పౌరసత్వపు హక్కులు మట్టిపాలౌతున్నాయి.

యు. పి. రాష్ట్రంలో, "విప్లవ్" అనే హిందీ మాస పత్రిక (లక్నో)కు సంపాదకుడును, యిటీవల విడుదల అయిన లాహోర్ కుట్ర కేసు ఖైదీయు, అయిన యశపాల్‌గారి యింటిని రాత్రిపూట పోలీసులు సోదా చేశారు. ఏమీ దొరకలేదు 'జై ప్రెస్' అనే ముద్రణాలయం (కాన్పూరు) ప్రవేశించి, "ఝాన్సీ రాణి" అనే నిషిద్ధ గ్రంథముయొక్క 1000 ప్రతులు, కార్మిక కరపత్రంయొక్క 1500 ప్రతులు తీసుకుపోయారు బీహార్ రాష్ట్రంలో 52 రు ధన్‌బాద్ బొంచెల కర్మాగార సమ్మెదారులను 144 వ సెక్షన్ ధిక్కరించినందుకు వారిని అరెస్టు చేశారు. "ముస్లిం జాగరణ్" అనే గ్రంథం "బ్రిటిషు ఇండియాలో న్యాయ సమ్మతంగా స్థాపించబడిన ప్రభుత్వం యెడల ప్రజలకు అసహ్య భావం" కలిగిస్తుంది కనుకను, "చక్రవర్తిగారి ప్రజలలో వివిధ తరగతుల మధ్య అసహ్య భావం" కలిగిస్తుంది కనుకను బీహార్ కాంగ్రెసు ప్రభుత్వము ఆ గ్రంథాన్ని నిషేధించింది. మీర్‌దాద్‌ఖాన్ అనే ఒక సరిహద్దు కాంగ్రెసు వాదిమీద పంజాబ్ ప్రభుత్వం (కాంగ్రెసేతర) విధించిన నిషేధాజ్ఞను తొలగించవలసినదిగా హెచ్చరిస్తూ జాబు వ్రాసిన సరిహద్దు కాంగ్రెసు మంత్రి వర్గము తమ రాష్ట్రంనుంచి మీర్జా అమీర్ హొసన్ అనే బెంగాల్ ఫార్వర్డుబ్లాక్ ప్రచారకుని 109 వ సెక్షన్ క్రింద అరెస్టు చేయించి, తక్షణము రాష్ట్రం విడిచి వెళ్ళవలసిందని ఉత్తరువు చేసిరారు. ఇటీవల బొంబాయి రాజధానిలో ప్రవేశపెట్టబడిన ఆస్తి పన్నుకు వ్యతిరేకంగా "వార్తలుగాని, వ్యాసాలుగాని, వ్యాఖ్యానాలుగాని" ఏ బొంబాయి పత్రిక ప్రభుత్వోద్యోగి అనుమతి లేకుండా వ్రాయకూడదని ఆంక్ష విధించారు.

కాంగ్రెసు ప్రభుత్వాలే యీ విధంగా పౌరసత్వపు హక్కులకు భంగం కలిగిస్తూంటే, బెంగాల్ రాజకీయ ఖయిదీలను గురించి సంపాదకీయం వ్రాసినందుకు "హిందుస్థాన్ స్టాండర్డు" పత్రికా సంపాదకుడు, పబ్లిషర్, ముద్రాపకుడు ఒక్కొక్కరు రు. 3000ల చొప్పున, సెక్యూరిటీ చెల్లించాలని అడిగిందంటే గాని; అ ప్రభుత్వమే సిరాంపూర్ అనే చోట కార్మికు లెవరూ 5 గురు కంటె ఎక్కువ సమావేశం కాకూడదని 144 వ సెక్షన్‌క్రింద ఉత్తరువు జారీచేస్తేగాని - ఆశ్చర్యము ఏమిటి?

కాంగ్రెసు మంత్రులు కనీసపు వేతనము

మరోవైపున కరాచీ కాంగ్రెసు తీర్మానంలో ప్రతి కార్మికునికి "సముచితమైన జీవన ప్రమాణం" ఉండాలని, 1937 మార్చిలో జరిగిన వార్ధావర్కింగ్ కమిటీ తీర్మానంలో ప్రతి కార్మికునికి జీవించడానికి సరిపోయే వేతనము, రోజుకు 8 గంటలపని ఉండాలనీ, స్పష్టీకరించబడినప్పటికీ, మద్రాసు కార్మికమంత్రి గిరిగారు శాసన సభలో ఒక ప్రశ్నకు జవాబు చెపుతూ, కార్మికులకు కనీసపువేతనం నిర్ణయించడానికి ప్రభుత్వం ఆలోచించడంలేదని చెప్పాడు. మధ్యపరగణాల శాసనసభలో ఒక అనధికార సభ్యుడు యిట్టిబిల్లునే ప్రతిపాదించి, మార్పులేవైనా ఉంటే సెలక్టుకమిటీకి పంపవలసినదిగా తీర్మానము పెట్టినప్పుడు, కాంగ్రెసుపార్టీ సభ్యులు వ్యతిరేకముగా వోటుచేశారు.

నాయకుల ధోరణి

ఇక మన నాయకులు నిత్యము చేసే ప్రకటనలు, యిచ్చే ఉపన్యాసాలు బ్రిటిషు ప్రభుత్వం యొక్క బలాన్ని ఏ విధంగా ఎక్కువ చేస్తున్నారో బోధపడుతుంది. మద్రాసులో సత్యమూర్తి ఉపన్యసిస్తూ, గవర్నర్ల ప్రత్యేకాధికారాల విషయంలో కాంగ్రెసు మంత్రులు ఇండియా చట్టాన్ని నాశనం చేసేశారనీ; బొంబాయి సభలో సంస్థానాధీశులు ఫెడరేషన్‌లో చేరకపోతే వారి స్థితి విషమించి పోతుందనీ; చెప్పాడు. మద్రాసు విద్యాశాఖా మంత్రి చెన్నపురి శతాబ్దోత్సవంలో ఉపన్యసిస్తూ, బక్సార్, పానిపట్టు యుద్ధాల ఫలితంగా బ్రిటిషువారి అధికారమే స్థాపించబడినప్పటికీ, అవి చరిత్రాత్మకమైన ఘటనలని పొగడడం; బెంగాల్ రాజకీయ ఖయిదీలు నిరశనవ్రతం చేయడంవల్ల "సక్రమ పరిపాలన" అసాధ్య మవుతుందని గాంధీజీ ఖండించడం; యివి అన్నీ పోరాట సంస్థగా అభివృద్ధి చెందిన కాంగ్రెసును బలహీన పరచతమానవు.

సామ్రాజ్యవాద యుద్ధాలలో పాల్గొనరాదు!

రాబోయే సామ్రాజ్యవాద యుద్ధంలో భారతీయులు పాల్గొన వద్దనీ, ఆ సమయంలో స్వరాజ్యపోరాటాన్ని సాగించవలసిందనీ, ప్రజలను హెచ్చరిస్తూ 1-8-39 వ తేదీని ఆంధ్రరాష్ట్రమంతటా బహిరంగసభలు జరిగెను బెజవాడలో ఎం. ఎస్. ఎం. రైల్వే కార్మికసంఘ యాజమాన్యమున; తెనాలిలో పట్టణకాంగ్రెస్-కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ, ప్రెస్‌వర్కర్సు యూనియన్, ల యాజమాన్యమున; విజయనగరంలో పట్టణ సంయుక్త కాంగ్రెస్ కమిటీ, కాంగ్రెస్ సోషలిస్టుపార్టీల యాజమాన్యాన; పల్లెకోనలో రైతు, యువజనసంఘాల యాజమాన్యమున: భీమవరంలో కాంగ్రెస్ కమిటీ తరపున; కాశీపట్నంలో రైతుసంఘ యాజమాన్యమున విడివలూరులో గ్రామరైతుసంఘ యాజమాన్యమున; చిత్తూరులో జిల్లాకాంగ్రెసు కాంగ్రెసు సోషలిస్టుపార్టీల యాజమాన్యమున వెంకటగిరిలో టవున్ యువజన సంఘయాజమాన్యమున; కర్నూలులో పట్టణకాంగ్రెస్ సోషలిస్టుపార్టీ యాజమాన్యాన, పండిత విల్లూరులో గ్రామకాంగ్రెసు సంఘయాజమాన్యమున, కడనూతల గ్రామంలోను, కంచర్లపాలెంలోను గ్రామ కాంగ్రెసు కమిటీల యాజమాన్యమున: పిఠాపురంలో తాలూకా కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ యాజమాన్యాన; కవుతరంలో శ్రీ నాగేశ్వరరాయ మెమోరియల్ క్లబ్బువారి యాజమాన్యమున: జరిగినబహిరంగ సభలలో యుద్ధవ్యతిరేక తీర్మానాలు ఆమోదించబడెను. ఇవిగాక, చిత్తూరు జిల్లా కరకంబాడు ఎస్టేటులో కామ్రేడ్స్ చినచెంగయ్య, ఎద్దుల వెంకటేశు, వెన్నేటి శ్రీనివాసులు, చెరుకుల ఎల్లయ్యగారలు ప్రచారక దళంగా బయల్దేరి, అనేక గ్రామాలలో యుద్ధ వ్యతిరేక తీర్మానమును ప్రచారం గావించారు.

కర్నూలు సభలో పొగాకు చట్టమును ప్రతిఘటిస్తూ ముస్లింప్రజలు అల్లరి ప్రారంభించి దౌర్జన్యం జరిపిరి, సభాధ్యక్షులైన కైవ సుబ్రహ్మణ్యశర్మగారికి, కామ్రేడ్సు టి. వి. నరసింహామూర్తి, కె వి. కృష్ణమూర్తి రావు గారలకు దెబ్బలు తగిలెను.

పైసభలలో బెంగాల్ రాజకీయఖైదీల విడుదలకు ఆందోళనకూడా జరిగెను. తిలక్ జీవితసంగ్రహము చెప్పబడెను.

* * *

కాకినాడ వాలంటీరు దళం.

జూలై 29 వ తేదీ కాకినాడలో వాలంటీరు సభ జరిగింది. కామ్రేడ్ యస్. వి. రత్నం కమాండరుగానూ, కామ్రేడ్ పి. వెంకటేశ్వరరావు రాజకీయ డైరెక్టరుగ్గానూ ఎన్నుకోబడ్డారు.

30 వ తేదీ ఆదివారం ఉదయం 5 గంటలకు 30 మంది గల దళము బయలుదేరింది. కామ్రేడ్ కె. పట్టాభిరామయ్య, పి. వెంకటేశ్వరరావు, యం. వి. వీరయ్య, యస్. వి. రత్నం, చునీలాల్ ముఖర్జీ, కె. యల్. పతి గారలు నాయకత్వం వహించారు. 10 మంది స్త్రీ వాలంటీర్లు పాల్గొన్నారు.

కొండయ్యపాలెం, గైగోలుపాడు, సర్పవరం, పనసపాడు, అచ్చంపేట, గొంటాల, తిమ్మాపురం, రమణయ్యపేటలలో సుమారు 13 సభలు జరిగాయి.

కామ్రేడ్స్ కె. పట్టాభిరామయ్య, పి. వెంకటేశ్వరరావు, యస్. వి. రత్నం, యం. వి. వీరయ్య, చునీలాల్ ముఖర్జీ, కె. యల్. పతి గారలు, వాలంటీరులలో కామ్రేడ్స్ ఏ. అప్పలస్వామి, కె. పోతురాజు, పి. యస్, రాజు, సి. హెచ్, కాకమ్మ, యం వీరమ్మలు మాట్లాడారు.

సామ్రాజ్యవాద యుద్ధాలను గురించీ, కాంగ్రెసును గురించీ, కాంగ్రెసు సోషలిస్టు పార్టీని గురించీ, జమీందారీ బిల్లును గురించీ, ఋణ విమోచన చట్టాన్ని గురించీ, విపులంగా మాట్లాడారు. జమీందారీ బిల్లును వెంటనే రైతులకు వ్యవసాయ కూలీల కనుకూలంగా ప్యాసు చేయాలని తీర్మానించబడింది.

రైతుల్లోను వ్యవసాయ కూలీల్లోనూ మంచి ఆదరం చూపబడింది. కొన్ని గ్రామాలలో ప్రశ్నలు వేశారు, సమాధానమిచ్చిన వెంటనే వారంతా సంతోషించారు. జమీందారీ బిల్లును గురించి ఎలా అలజడి చేయాలో తెలియక తహ తహ లాడుతున్నామని చాల మంది చెప్పారు. వర్షాలులేక భూములన్నీ పాడైనాయి, జమీందారీ భూములలో కాలువలు అసలు సాగుకు అనుకూలముగనే కన్పించలేదు. రైతులు వ్యవసాయ కూలీలు తమ తమ యిబ్బందులను గూర్చి తెలియ చెప్పారు. కొందరు స్త్రీ వాలంటీర్లు మాట్లాడుతుండగా మిగిలినవారు సభలకు రాలేని స్త్రీలవద్దకు వారి యిబ్బందులను తెలిసికొని చిన్న చిన్న సభల నేర్పాటుచేసి వచ్చేవారు. గ్రామాలలో యిబ్బందులను బాగా గ్రహించారు.

కాంగ్రెసు వార్తలు

వెంట ప్రభుత్వ సి. ఐ. డి. లు షార్టుహాండు రిపోర్టరులతో 6 గురు వచ్చారు. రిపోర్టరులతోపాటు 4 గురు దారితప్పి పోయారు. యిద్దరు మాత్రం కలుసుకుని సభలుచేసి ఊరు దాటగనే గ్రామంలో దుష్ప్రచారము మొదలెట్టారు గాని రైతులు మంచి బుద్దినే వారికి చెప్పారు.

దళం సుమారు 30 మైళ్లు సంచారం చేసింది.

* * *

కాశీపట్నంతీర్పు వెంటనే ప్రకటించాలి.

4-8-39 వ తేదీని పాలకొల్లులో శ్రీయుత భూపతిరాజు లక్ష్మీనర్సరాజుగారి అధ్యక్షతక్రింద సమావేశమైన నర్సాపురం తాలూకా కాంగ్రెసు సంఘసాధారణ సమావేశంలో యీక్రింది తీర్మానాలు ఆమోదించబడెను.

1. కాశీపట్నంలో రైతులు తమ హక్కులకై సత్యాగ్రహము చేయుటయు, కాంగ్రెసు మంత్రివర్గము సలహాపై ఆపుచేయుటయు, అందరు ఎరిగిన విషయమే. రివెన్యూ మంత్రిగారు అచ్చటికి స్వయంగా వెళ్లి విచారించిరి. తరువాత భ్రుత్వము కలెక్టరుద్వారా విచారణ జరిపింది. ఇది జరిగి కొన్నినెలలు పైగా గడిచిపోయినను ప్రభుత్వము ఇంతవరకు ఎట్టిప్రకటన గావించలేదు. కాంగ్రెసు మంత్రివర్గము యీవిధముగా ప్రజలకు సంబంధించిన సమస్యను వెంటనే పరిష్కరించక జాగుచేయుట బాగులేదు. ఈ సంవత్సరం వ్యవసాయతరుణం మించిపోతూంది. బీదలగు రైతులు భూమిపైనే ఆధారపడువారు కాబట్టి మద్రాసు ప్రభుత్వం కాశీపట్నం తగాయిదాపై తమతీర్పు వెంటనే ప్రకటించాలి అని మద్రాసు రివెన్యూమంత్రి ప్రకాశంగారిని యీసభవారు కోరుచున్నారు.

4-8-39 వ తేదీని జరిగిన తాలూకా కాంగ్రెసు కమిటీ కార్యనిర్వాహకవర్గ సమావేశములో, బెంగాల్ రాజకీయ ఖైదీల విడుదలకై కాంగ్రెసు మంత్రివర్గములుగల అన్నిరాష్ట్రాలలోను పరిపాలనా ప్రతిష్టంభనను కలిగించవలసినదిగా వర్కింగ్ కమిటీని కోరుచు తీర్మానించబడెను.

* * *

గుంటూరు జిల్లాలో జాతీయ వాంఛా ప్రచారము.

గుంటూరుజిల్లా జాతీయ వాంఛా దళమువారు ఒంగోలు తాలూకాలో జూలై 10 వ తేదీ మొదలు 15 వరకు జాతీయ వాంఛా తీర్మానమును ప్రజలకు తెలియజేస్తూ సంచారము చేసిరి. దుద్దుకూరు ఫిర్కాలో తిమ్మసముద్రం, కొణిక, దుద్దుకూరు; అమ్మనబ్రోలు ఫిర్కాలో ఉప్పు గుండూరు, అమ్మనబ్రోలు, నాగులుప్పలపాడు; ఒంగోలు ఫిర్కాలో పెల్లూరు, వల్లూరు, టంగుటూరు; సంతనూతలపాడు ఫిర్కాలో చీమకుర్తి, సంతనూతలపాడు, పేర్నమెట్ట, ఒంగోలు; వెలంపల్లి ఫిర్కాలో వెలంపల్లి, కొలచవకోట, మల్లవరం, దొడ్డవరం; అద్దంకి ఫిర్కాలో దేసువకొండ, అనమనమూరు, మేదరమెట్ట, అద్దంకి—గ్రామాలలో జరిగిన బహిరంగ సభలలో వావిలాల గోపాలకృష్ణయ్య, పాటిబండ్ల సూర్యనారాయణగారలు, బాచిన సుబ్బారావు, గుళ్ళపల్లి ఆదినారాయణ, జగర్లమూడి వెంకటేశ్వర శాస్త్రి, నాగినేని వెంకయ్యగారలు త్రిపురీ కాంగ్రెసులో ప్యాసయిన జాతీయ వాంఛా తీర్మానాన్ని గురించి విపులంగా ఉపన్యసించి, త్వరలో రానున్న జాతీయ పోరాటానికి ప్రజలందరు సిద్ధంగా ఉండవలసిందని ప్రబోధించిరి.

* * *

ఉత్తరవిశాఖపట్నంజిల్లా కాంగ్రెస్‌కమిటీ

పైకమిటీ కార్యనిర్వాహక వర్గంవారు 22-7-39 వ తేదీని ఇచ్ఛాపురంలో శ్రీ గేదెల చంద్రయ్య నాయుడు గారి అధ్యక్షతను సమావేశమై గావించిన తీర్మానాలలో ముఖ్యమైనవి:—

1. ప్రకాశం కమిటీరిపోర్టు శాసనసభలో 7 నెలల క్రితమే ఆమోదించబడి, ఇంతవరకు శాసనరూపముగా రాకపోవుటచే జమీందార్లు ఈ అవకాశాన్ని తీసుకొని రైతుల్ని తొలగించుట, సెటిల్మెంట్లు చేయుట, అక్రమ ఆక్రమణలు, జప్తులు, వేలాములు మున్నగు జబర్దస్తీలు జరుపుచుండుటచే, రైతుల రక్షణనిమిత్తం, మద్రాసు ప్రభుత్వము యిటీవల మధుర దేవాలయ సమస్యవిషయమై ప్రకటించిన ఆర్డినెన్సువంటి ఒక ఆర్డినెన్సును ప్రకటించవలసినదిగా కోరుట.

2. మందసా ఎస్టేటు కోర్టుఆఫ్‌వార్డ్సు పరిపాలనలో భాగాలు వసూలు చేయుటయందు ఎస్టేటు అధికారులు రైతులపై జరిపిన దుర్ణయాలను గూర్చివచ్చిన స్టేటుమెంట్లను గురించి ప్రభుత్వాధికారులతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుట.

3. జిల్లాబోర్డు కాంగ్రెసుసభ్యులు తమ కార్యక్రమ రిపోర్టులను జిల్లా కాంగ్రెసు కమిటీకి పంపక, కమిటీ తీర్మానాలను ఉల్లంఘించినందున వారిపై రాష్ట్రకాంగ్రెసు కమిటీ చర్యతీసుకొనవలసినదిగా కోరుట.

4. విశాఖపట్నం జిల్లాబోర్డు అధ్యక్షులు కాంగ్రెసు పార్టీ తీర్మానాల నకళ్లు జిల్లాకమిటీకి పంపుట, జిల్లా కమిటీచేసిన సిఫార్సు తీర్మానాలను పార్టీ ఎజెండాలో చేర్చుట, జరుపనందున రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి యీ విషయమై తెలియపరచుట.

కాంగ్రెస్ మితవాదుల భాష్యకారుడు కృప్లానీ

డిసిప్లిన్ విషయంలో కపట ప్రజాతంత్ర రాజ్యాలను ఆదర్శంగా పెట్టుతున్నాడు

కామ్రేడ్ పోలేపెద్ది నరసింహమూర్తి

దేశంలోని తీవ్రవాదశక్తులన్నీ కలిసి, అఖిల భారత కాంగ్రెసు కమిటీవారు గావించిన ప్రజాపోరాట ప్రతికూల తీర్మానంపట్ల, కాంగ్రెసు మంత్రులను విమర్శించకూడదనే తీర్మానంపట్ల, అసమ్మతిని తెలుపుటకుగాను దేశమంతటా సభలను జరిపిన దగ్గరనుంచీ మితవాద నాయకులలో కొందరు ఘోరమైన విమర్శనలతో పలువిధములైన దుష్ప్రచారాలతో, తీవ్రంగా యెదుర్కొంటుంటే మరియొకచెంపను కొందరు వాటిని సమర్థిస్తూ భాష్యపరంపరలను గుప్పిస్తున్నారు. ఈ భాష్యకారులలో మేటిఆచార్య కృప్లాని. ఇతడు అఖిలభారత కాంగ్రెసుకమిటీ కార్యదర్శి. పై తీర్మానాలకు వీరు వింతరీతిని రెండు భాష్యాలను తయారుచేశారు. ఈరెండు భాష్యాలను జాగ్రత్తగా పరిశీలించితే కృప్లానీగారికి సామ్రాజ్యవాదుల బూటకపు ప్రజాస్వామ్యంపట్ల యెంత మోజు, యెంత భ్రమ ఉన్నదీ విశదమవుతుంది.

ఒక రాజకీయసంస్థలోనుండు అల్ప సంఖ్యాకులు కార్యనిర్వాహక పదవులలోనుంటూ అధిక సంఖ్యాకపువారి నిర్ణయాలను విమర్శించగూడదనీ, చట్టసమ్మతమైన పద్ధతులు పరిపూర్ణంగా పూర్తి చేసినమీదటగాని ప్రజాపోరాటాన్ని నడపకూడదనీ ఈయన చెప్పిన వాదనలను సమర్థించుకొనుటకు సామ్రాజ్యవాదుల కపట ప్రజాస్వామ్య సూత్రాలను, దాని కాన్స్టిట్యూషన్ ఆచారాలను, అలవాట్లను, పార్లమెంటరీ సాంప్రదాయాలను ఉదాహరణగా చెప్పారు. అస్వాతంత్ర్య స్థితిలోనుండి, బ్రిటిషు సామ్రాజ్యపు దోపిడీ ఫలితాలను అనుభవిస్తూ, యెంతో అసంతృప్తిచెంది, స్వాతంత్రం కొరకు బ్రిటిషు ప్రభుత్వంతో పోరాడుతున్న కాంగ్రెసువాది, ఆచార్య కృప్లాని, డిసిప్లిన్ గురించి గుణపాఠాలను చెప్పవలసి వచ్చినప్పుడు, సామ్రాజ్యవాదులు సాగించు దోపిడీకి నిరంకుశత్వానికి సహాయభూతముగా నుండు ధనికవర్గ రాజ్యాంగపు సాంప్రదాయాలను పొగుడుతూ, అవే ఆదర్శప్రాయాలు అని చెప్పేస్థితికి తయారైనాడంటే, సామ్రాజ్యవాదానికి ప్రతికూలంగా పోరాడు యే ప్రజాతంత్రవాదియైనా ఆశ్చర్యపడకపోడు.

మొదటి భాష్యం

విమర్శనా విషయంమీద చెప్పబడిన వీరి ప్రథమ భాష్యాన్ని చూద్దాం. "అల్ప సంఖ్యాకులు తమ అభిప్రాయమును ప్రజలకు తెలియచేసి వారి ఆమోదమును బడయటానికి ప్రయత్నించేందుకు వారికి హక్కు ఉందిగనక అల్ప సంఖ్యాకులు అధిక సంఖ్యాకుల నిర్ణయమును విమర్శించడం తప్పుకాదు" అని వీరు అంగీకరించారు. వీరు చెప్పిన యీ వాక్యాలే కార్యనిర్వాహక స్థానాల్లో నున్నప్పటికి కూడా అల్ప సంఖ్యాకులకు అధిక సంఖ్యాకుల నిర్ణయాలను విమర్శించే హక్కు ఉన్నదని స్పష్టపరుస్తున్నాయి. ఎందుకంటే, అల్పసంఖ్యాకులు కార్యనిర్వాహకస్థానాల్లో ఉన్నంతమాత్రాన వారియొక్క అల్ప సంఖ్యాకస్థితి పోదుకాబట్టి. కాని వెంటనే "భారత సంఘం వారి నిర్ణయాలను ... నెరవేర్పవలసిన కార్యనిర్వాహకులు ఆ నిర్ణయాలను ఆక్షేపించడం (విమర్శించడం) గొప్ప అపరాధమే" అని ఆయన అన్నారు. దీనిని నిరూపించడానికి ప్రజాసత్తాకపద్ధతిగల దేశాలను, జాతీయ ప్రభుత్వాలనబడే ప్రభుత్వాలను, ఆదర్శప్రాయముగా చూపుతూ కార్యనిర్వాహకులుగా నుండెడి అల్పసంఖ్యాకులునిర్ణయాలను విమర్శించరన్నారు. బ్రిటిషుప్రభుత్వంతో పోరాడుతూ స్వాతంత్ర్య సంపాదనకొరకు ప్రజా పుద్యమాన్ని నడుపుతున్న కాంగ్రెసును సామ్రాజ్యవాదుల డంబాచారపు ప్రజాప్రభుత్వాలతోటి, జాతీయ ప్రభుత్వాలనబడే ధనికవర్గ ప్రభుత్వాలతోటి, పోల్చటం యెంతవరకు సబబు? ఇంపీరియలిజంయొక్క నిజస్వరూపాన్ని తెలుసుకున్న సామ్రాజ్యవ్యతిరేకి యెవరును ఆవిధంగా ముడిపెట్టడు.

స్వరాజ్య పోరాటం సమాప్తి కాలేదు.

కాంగ్రెసు సంపూర్ణ స్వాతంత్ర్యం కొరకు బ్రిటిషు ప్రభుత్వంతో ప్రజాపోరాటాన్ని సాగిస్తున్న ప్రజాసంస్థ. స్వాతంత్ర్యం ఇంకా సం



కృప్లానీ

ప్రాప్తి కాలేదు. స్వరాజ్య పోరాటం సమాప్తి కాలేదు రోజురోజుకు పోరాటాన్ని అభివృద్ధిచేయవలసిన కర్తవ్యం చాలా వున్నది. యావత్తు ప్రజాసామాన్యాన్ని కాంగ్రెసు తన పోరాటంలోకి తెచ్చుకోవలసిన ఆవశ్యకత చాలా ఉన్నది. ప్రజాసామాన్యబలం లేనిది పోరాటం సన్నగిల్లిపోతుంది. అందుకని ప్రజాసామాన్యాన్ని పోరాటంలోకి తెచ్చుకోవాలంటె, వారి ఆర్థిక రాజకీయ హక్కులను కాపాడు ప్రజా కార్యక్రమమును కాంగ్రెసు కలిగియుండాలి. వారి రోజురోజు పోరాటాలను ప్రోత్సహిస్తూ నడుపుతూఉండాలి. కాంగ్రెసుయొక్క నిర్మాణ స్వరూపం తీసుకుంటే దానిలో అన్నివర్గాలవారున్నారు. కార్మిక కర్షక, తదితర పీడిత ప్రజాసామాన్యంయొక్క వర్గ దృష్టివేరు. కాపిటలిస్టులు, భూస్వాముల వర్గ దృష్టి వేరు. వీ రుభయుల వర్గ లాభాలు కూడా వేరు. కాని బ్రిటిషు ప్రభుత్వం పోవాలని, సంపూర్ణ స్వాతంత్రం కావాలని, ఈ వివిధశక్తులు కోరుతున్నాయి. స్వాతంత్ర పోరాటము బలపడాలంటే, యీ వివిధ ప్రజా శక్తుల కలయిక ఉండాలి. ఈఆశయాన్ని యీ వివిధశక్తులు అంగీకరించినప్పటికి, ఆ ఆశయంకొరకు పోరాటాన్ని నడుపువిషయంలో విభేదాలుంటాయి. కార్మిక కర్షకుల ప్రతినిధిగా పనిచేస్తున్న సోషలిస్టులు, కమ్యూనిస్టులు, తదితర రతీవ్రశక్తులు ప్రజా సామాన్యాన్ని వారి హక్కులకొరకై రోజు రోజు పోరాటాలద్వారా జాతీయ స్వాతంత్రపోరాటంలోకి తెచ్చుకోవాలంటారు. వీరు ధనికవర్గం వారో? ప్రజల రోజు రోజు పోరాటాలు అక్కర్లేదు, ఇవి పెద్ద పోరాటాన్ని బలహీనపరుస్తయి, పోరాటం విషయం అవసరావసరాలను బట్టి చూద్దాం అంటారు. ఈ బేదాలున్నపుడు కలయిక కుదరదు అనే అభిప్రాయంతో యే తరగతికి ఆ తరగతి ఉంటే, మనం సాగించు జాతీయపోరాటం బలహీన మవుతుంది. బలపడాలంటే, స్వాతంత్రాభిలాషులైన యీ వివిధ తరగతుల మధ్య కలయిక తప్పని సరి. కాని వేర్వేరు పోరాట పంథాలు, వర్గ దృక్పథాలు, భావాలు కల్గిన తరగతుల మధ్య ఒకే ఒక ఆశయం కొరకు పోరాడుటకు యేర్పడు కలయిక, విమర్శనా స్వాతంత్ర్యం, కార్య స్వాతంత్ర్యం (right of independent action) మొదలగు ప్రజాతంత్ర సూత్రాలపైన ఆధారపడి యుండాలి. ఇతర దేశాల్లో ఫాసిజానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడు వివిధశక్తులమధ్య యేర్పడుచున్న యునైటెడ్ ఫ్రంటు సంస్థలు, యీ వివిధశక్తులతో యేర్పడుచున్న పాప్యులర్ ఫ్రంటు ప్రభుత్వాలు. (ప్రజాఐక్య ప్రభుత్వాలు) యిటువంటి ప్రజాతంత్ర సూత్రాలనే పురస్కరించుకొని పనిచేస్తున్నయి.

కపట ప్రజా తంత్ర దేశాలు

ఇక వీరి ప్రియతమమైన ప్రజాతంత్ర దేశాలను, జాతీయ ప్రభుత్వాలను పరికిద్దాం. ఒక్క రష్యా దేశంలోని కార్మిక కర్షక సోవియట్ ప్రజాస్వామ్యంతప్ప మిగతా స్వతంత్ర ధనికవర్గపు దేశాల్లోని ప్రజాతంత్రాలు, జాతీయ ప్రభుత్వాలు, ధనికవర్గంచేత సృష్టింపబడినయి. ధనికవర్గం ప్రజాతంత్ర బురఖాలు వేసుకొని ప్రజాసామాన్యాన్ని పీడిస్తున్నది. ప్రజాసామాన్యన్ని దరిద్రంలో దాస్యంలో అణగద్రొక్కుతున్నఅట్టి క్యాపిటలిస్టు ప్రభుత్వాల పరిపాలనలో అల్పసంఖ్యాకులకు విమర్శనాహక్కు లేదంటే మనమేమీ ఆశ్చర్యపడక్కరలేదు. ధనికవర్గ ప్రభుత్వాలు ప్రజాసామాన్యంలో బలం సంపాదించుకోటానికి ప్రజాతంత్ర బురఖాలతో ప్రవర్తిస్తున్నయి. మరియొకవైపు ప్రజాసామాన్యం యొక్క ప్రజాతంత్ర హక్కులను నాశనం చేస్తుంటయి. కృప్లానీగారికి ప్రియతమమైనది ఆదర్శప్రాయమయినది యిటువంటి కపట ప్రజాతంత్రాలు, కపట ప్రభుత్వాలు.

కాని కాంగ్రెసు ప్రత్యేక ధనికవర్గ సంస్థ కాదు. వివిధ తరగతుల సంస్థ. ఇండియాలో బ్రిటిషు ప్రభుత్వాన్ని వెళ్లగొట్టి స్వాతంత్రం సంపాయించుకోటానికి సామ్రాజ్య వ్యతిరేకశక్తులన్నిటిమధ్య ఐక్యత యేర్పర్చుకొని పోరాటాన్ని సాగించవలసిన విషయాన్ని, యితర దేశాల్లో ప్రజాతంత్రం, జాతీయ ప్రభుత్వ వేషాలు వేసుకొని ధనికవర్గాలు ప్రజాసామాన్యాన్ని దోపిడి చేస్తున్నాయనే యదార్థాన్ని మర్చిపోయినారు ఆచార్య కృప్లానీ. దీనిఫలితంగానే కాంగ్రెసు పరిస్థితి, ఆ ప్రభుత్వాల పరిస్థితి, అంతా ఒకటే అనుకున్నారు. దీనికి ప్రజాపోరాటం, వాటికి ప్రజలదోపిడి ప్రధానమనేది వీరికి దృగ్గోచరం కాలేదు.

రెండవ భాష్యం.

ఇక, వీరి రెండవ భాష్యమైన సత్యాగ్రహ ప్రతికూల సిద్ధాంతాన్ని పరిశీలిద్దాం. ఈభాష్యంలో అసలు పోరాటంయొక్క నామరూపాలే లేకుండా పోయినయి. పోరాటానికి బదులు చట్టసమ్మతమైన పద్ధతులు, న్యాయస్థానాలు, న్యాయవాదుల సలహాలు-యివిప్రధాన ప్రజాఉద్యమ పద్ధతులుగా భావింపబడినయి. కృప్లానీగారు మనలను చట్ట సమ్మతమైన పద్ధతులను యెంతదాకా కొనసాగిస్తూ ఉండమన్నారంటే, పోరాటం సాగించ దలచుకున్న ప్రజాసామాన్యం కరిగి నీరై మట్టిపాలయేంతవరకు; ఇంపీరియలిస్టు ప్రభుత్వాలు దోపిడి సాగించటానికి యేర్పర్చుకొన్న ఇండియాలాంటి పరాధీనదేశాల్లో బ్రహ్మాండమైన రోజురోజు ప్రజాపోరాటాల ద్వారా, ఆందోళనద్వారానేగాని సామ్రాజ్యవాదం, దాని అండచేరిన ధనికవర్గాలవారు, లొంగరని, వాటిద్వారానేగాని సంపూర్ణ స్వాతంత్ర్యమును సంపాయించి పెట్టుటకు తగినంత శక్తివంతమైన జాతీయ పోరాటము అభివృద్ధి కాదని, గ్రహించలేకపోయినారు. రాజకోటలో గాంధిగారి రాయబారాలు విఫలంకావటం, రాజకీయ ఖైదీల విడుదల విషయమై నెలలతరబడి గాంధీగారు బెంగాల్ మినిస్ట్రీతో సల్పిన దీర్ఘ రాయబారాలు కొరకాకుండా పోవటం, యు. పి. బొంబాయి, సి. పి. గుడ్డల మిల్లు యజమానులు, ఇప్పటికైనా ఎంక్వైరీ కమిటీల నిర్ణయాలను అమలు జరపకుండా కాంగ్రెసు మంత్రులకు యెదురు తిరగటం మొదలగు విషాదఘటనలను ప్రత్యక్షంగా చూచికూడా మన ప్రజాఉద్యమానికి సంస్కరణ తత్వసంబంధ యగు చట్టసమ్మతమైన ఆందోళన, రాయబారాలు, రాజీ ముచ్చటింపులు, ఆఖరికి కోర్టులు, కేసులు, న్యాయవాదుల సలహాలు యీ నిర్వీర్య పద్ధతులను ప్రధాన సాధనాలుగా చూపెడుతున్నాడంటే, పోరాటమనేది లేకుండా సామ్రాజ్యవాదుల, ధనికవర్గాలవారి ఇష్టానికి, నిరంకుశత్వానికి, లొంగిపొమ్మని కోరుతున్నాడన్నమాట.

కాంగ్రెసు-ప్రజా పోరాటాలు

కాంగ్రెసు నేడు యింత పెద్ద ప్రజాబాహుళ్య సంస్థగా పెంపబడిందంటే దైనందిన ప్రజాపోరాటాలు, అప్పుడప్పుడు సాగించు కొద్దిపాటి జాతీయ పోరాటాలే కారణం. ప్రజాపోరాటాలద్వారానే, ప్రజాందోళనల ద్వారానే, కాంగ్రెసు ఇంత పెద్ద జాతీయ సంస్థఅయినది. ఈ ప్రజాపోరాటాలే 1920 నుంచి కాంగ్రెసును తీవ్రపర్చుతుంటూ, పోరాటానికి తగిన నాయకత్వమును యేర్పర్చుకొని, కాంగ్రెసు కార్యక్రమమును పోరాటానికి తగిన ప్రజాకార్యక్రమంగా మార్చి వేసినయి. 1930 లో ప్రజాసామాన్యంతో ఒకమోస్తరు సంబంధమును కల్గించిన మహాత్మ గాంధిగారి ఖద్దరు, అస్పృశ్యతా, హిందూ-ముస్లిమ్ ఐక్యతా కార్యక్రమం, 1929 లో సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుట, 1930 లో కరాచీ ప్రాథమిక హక్కుల తీర్మానం, 1934 అనంతరం ఎన్నికల ప్రణాళిక, యుద్ధ ప్రతికూల తీర్మానం, రైతు కార్యక్రమము (agrarian programme) తదనంతరం సంస్థానాల పోరాటాలతో ఐక్యపర్చుకోవాలననే తీర్మానం, జాతీయ వాంఛా తీర్మానం, మొదలగు కార్యక్రమం, యీవిధముగా ఆనాటికి ఆనాటికి కాంగ్రెసు కార్యక్రమం తీవ్రమవుతూ వస్తున్నదనుటకు తార్కాణాలు. ప్రజాపోరాటాలు వాటిద్వారా కాంగ్రెసులో పెంపగు తీవ్రత్వము మూలకారణాలు, ప్రజలలో కలుగుచున్న యీ తీవ్రత, చైతన్యం, పోరాటాలవృద్ధి వల్లనే నాయకత్వం తప్పనిసరిగా పోరాటంయొక్క పెంపుతోపాటు నడువవలసి వస్తున్నది.

ప్రజాసామాన్యం ప్రజాపోరాటాల ద్వారా, చేకూరిన అపార రాజకీయ చైతన్యం ద్వారా, ప్రజాకార్యక్రమాన్ననుసరించి యీపోరాటాలకు ప్రధాన నాయకునిగా పనిచేయుచున్న కాంగ్రెసును తమ హక్కులకొరకు పోరాడేదని గుర్తించి కాంగ్రెసు మెజారిటీలను శాసనసభల్లోకి యెన్నుకున్నది.

కాంగ్రెసు నడుపుకున్న జాతీయ పోరాటాన్ని యింత ఉన్నతస్థితికి తీసుకొచ్చిన యిట్టి రోజురోజు ప్రజాపోరాటాల నిమిత్తం "కాంగ్రెసువారు....తగినంత కారణం లేకుండా తమ కాలమును శక్తిని వ్యర్థపరచగూడదు" అని కృప్లానీ అనటం, తాను లక్నో కాంగ్రెసులో సంఘప్రాతినిధ్యాన్ని గురించి మాట్లాడుతూ కార్మిక కర్షక సంఘాలను బోగంవారి సంఘాలతోను, లాయర్ల సంఘాలతోను, పోల్చటం లాగఉన్నది దీనిఫలితమేమిటి? కాంగ్రెసును ప్రజాపోరాటాలనుంచి, ప్రజాసామాన్యంనుంచి వేరుచేయటం; దేశం మొత్తంమీది జాతీయ ప్రజాపోరాటాన్ని అభివృద్ధిపర్చు రోజురోజు పోరాటాలను కాంగ్రెసు, కాంగ్రెసు వర్కర్లు ప్రోత్సహించకూడదనటం; మన జాతీయ పోరాటాన్నే బలహీనపర్చుకోటం; అవుతుంది. బయటి ప్రజాపోరాటం, ఆందోళన బలహీన మవుతున్న కొద్దీ, సామ్రాజ్యవాద ప్రభుత్వ యంత్రం కాంగ్రెసు మంత్రుల యెన్నికల ప్రణాళికను అమలు జరపనివ్వదు.

కాంగ్రెసు మంత్రిపదవులను స్వీకరించింది, వాటిద్వారా స్వాతంత్ర పోరాటాన్ని పెంపు చేసుకోటానికే. అంతేగాని యీఅంత్య పోరాటంయొక్క పెంపుకు తోడ్పడు రోజురోజు ప్రజాపోరాటాలను వదులుకొని, న్యాయస్థానాలకు, న్యాయవాదులవద్దకుపోయి తమ యిబ్బందులను తీర్చుకోమని చెప్పటానికికాదు. ఇట్లు చెప్పటానికి మనమే అక్కర్లేదు. బ్రిటిషు ప్రభుత్వపు సివిల్ ప్రొసీజర్‌కోడ్, యిండియన్ పీనల్ కోడ్లుఉన్నయి. కాంగ్రెసు, కాంగ్రెసు మంత్రులు, బ్రిటిషు ప్రభుత్వము పరిపాలనలో ఉన్నంతకాలము ప్రజల కష్టాలను న్యాయస్థానాలద్వారా, చట్టసమ్మత పద్ధతులద్వారా పోగొట్టలేరు. ప్రజాపోరాటాలను సాగిస్తుంతవలసిందే. దైనందిన పోరాటాలులేనిదే జాతీయ పోరాటం, సత్యాగ్రహమూపేక్షా సర్వశ్వాంత్రిగా ఉండనే ఉండదు; జాతీయ పోరాటం ప్రజాసామాన్యంలోకి పాకనేపాకదు; కొద్దిపాటి జనాభాతో కూడుకొనియుంటే యుండవచ్చు, అదిచాల బలహీనంగా ఉంటుంది. ప్రజల హక్కులకొరకైన చిన్నచిన్న పోరాటాల ద్వారానే ప్రజలలో రాజకీయ చైతన్యం, పోరాటశక్తి, ఐక్యత వృద్ధిఅవుతూ వుంటుంది, దేశం మొత్తంమీద సాగించవలసిన రాజకీయ పోరాటపు అవసరాన్ని ప్రజలుగుర్తించకల్గుతారు, ఆవిధంగా జాతీయ పోరాటంలోకి వస్తుంటారు. ప్రజాపోరాటమనేది ఒక పెద్ద ముద్దకాదు. ఒక రోజు శుభలగ్నాన కేకవేయంగానే ఆకాశం నుంచి వూడిపడేవస్తువుకాదు ప్రజాపోరాటంరోజు రోజు నిర్మాణంమీద ఆధారపడి యుంటుంది.

కాంగ్రెసు కమిటీలు, కాంగ్రెసు వర్కర్లు యెంత యెక్కువగా నాయకత్వం వహించి ప్రజాపోరాటాలను, సత్యాగ్రహాలను నడుపుతుంటే, అంత త్వరితంగా కాంగ్రెసు సంపూర్ణ స్వాతంత్ర్య లక్ష్యాన్ని ప్రజాబాహుళ్యంలో చాటగల్గుతుంది; స్వాతంత్ర్య పోరాటంలోకి ప్రజలను తెచ్చుకోగల్గుతుంది. మాటల్లో స్వాతంత్ర పోరాటం స్వాతంత్ర పోరాటం అన్నప్పటికి, రోజురోజు పోరాటాలను వదిలేసి, యేదో ఒకరోజున పోరాటాన్ని సాగించవచ్చులే అనుకుంటే, అది ఆచరణలో పోరాటంయొక్క పెంపుకు సాయపడటం యేమాత్రంకాదు; పోరాటాన్ని బలహీన పర్చటం అవుతుంది. కనుక కాంగ్రెసు ప్రజాపోరాటాలకు ప్రధాన సాధనంగా ఉండాలి. ప్రజాపోరాటాలను నిరుత్సాహపరచేదిగా నుండకూడదు. కాంగ్రెసు ప్రజాపోరాటాలకు నాయకత్వం, ప్రోత్సాహం యిస్తూఉండాలి గాని, మీరు అర్జీలుచేసుకోండి మేము అనుమతి యిస్తాం అని ఒక ఆఫీషియల్ బ్యూరొక్రెట్ (నిరంకుశాధికారి) ధోరణిలో నుండకూడదు.

ముగింపు.

కృప్లానీగారి యీరెండు భాష్యాలను జతచేసి చదువుతే అనేకమైన విప్లవ సంస్కరణతత్వపు భ్రమలు, వ్యామోహం వీరిలో ఉన్నట్లు కానొస్తున్నది. ప్రజాతంత్ర రూపాలలోనున్న ధనికవర్గ ప్రభుత్వాల ప్రజాతంత్రాన్నిచూచి మురియటం, ఆప్రజాతంత్రాంతోటి కాంగ్రెసులో ఉండవలసిన ప్రజాతంత్రాన్ని పోల్చటం, ప్రజాపోరాటం ద్వారానే కాకుండా చట్టసమ్మతమైన పద్ధతులద్వారా యెన్నికలద్వారా ప్రభుత్వాన్ని కూలద్రోయవచ్చుననటం ఎంత కష్టమైనప్పటికి చట్టసమ్మత పద్ధతినే న్యాయస్థానాలద్వారానే, కష్టాలను పోగొట్టుకోటానికి ప్రయత్నించాలసింది అనటం, పోరాటాలు కూడదనటం, వీటినిబట్టి చూస్తే కృప్లానీగారు కాంగ్రెసుయొక్క మంత్రిపదవీ స్వీకరణతోటి ప్రజాతంత్రం ప్రాప్తించిందనుకుంటున్నట్టుగా స్పష్టపడుతున్నది. ఈసంస్కరణ తత్వపు దృక్పథం పోవాలంటే, ఆటివాదులు ప్రజా పోరాటాలలో ఇంకా యెక్కువగా పాల్గొనాలి.

కష్టజీవి

రచయిత: యడ్లపల్లి దేవయ్యచౌదరి గారు, ఆచార్య రంగాగారి పీఠికవుంది. వెల నాల్గణాలు.

పుస్తకాలకు : గ్రంథకర్త పేరిట, చింతలపూడి (వయా) పొన్నూరు, గుంటూరుజిల్లా అని వ్రాయాలి.

★

"మలమల నిప్పులం జెఱిగి
మాడ్చుచు నుండిన యెండలోపలన్
జలజల స్వేదబిందువులు
జాల్కొని మేనుకరంగఁ జేయఁగా
విలవిల యేడ్చుచుం గృషిని
వేసట లేకయొనర్చి తత్ఫలం
బిలఁగల సర్వ జీవులకు
నిచ్చెడి కాపు కుమారు"

ని జాతికి చెందినవాడు కవి.

భాషలోను, ఆచారాల్లోను పూర్వపువాసనలు కలవాడు. కవి. కాబట్టే 'సత్కరుణాలవాలుని' మొదలుకొని, హాలికునివరకూ 'వేడి'కొన్నాడు. కాని రైతులు పడుచున్న బాధలలోని వాస్తవికత (రియాలిటీ) అతన్ని పూర్తిగా మార్చివైచింది. పాత ధోరణిలోనైనా, పాతభావాలతోనైనా, క్రొత్త చైతన్యంతో, క్రొత్త ఉద్యమాలకు ప్రోత్సాహ మిస్తున్నాడు.

"హర్షింప ప్రజలు సింహాసనంబెక్కి
వరఁగ దేశంబేలు ప్రభువర్యులైన
దేశ పరిస్థితుల్ తిలకించుచుండి
ధనము నార్జించు వర్తక వర్యులైన
గర్వాంధతను గన్నుగానక యుండి
యతిశయించుచుండు నధికారిమైన
రాజాశ్రయంబునరాణించి, కవిత
సృష్టింపు నా, కవిశేఖరులైన
రైతుమూలమనే రాణించుచుందురు....."

అని తెలిసినా, పూర్వకాలంలో అంతా సుభిక్షంగా ఉందనీ, ఇపుడు లేదనీ వాపోతున్నాడు. కాని నాడుకూడా భూస్వాముల నిరంకుశత్వానికి రైతాంగం గురియైనదనీ, ఆ దోపిడి ఈ నాడు మరో రూపంలో సాగుతుందనీ ఎరుగడీ కవి.

నేటి రైతుల బాధలను గుండెలు చీల్చివైచే ఉద్వేగంతో వ్రాశాడు.

ఆకలి మంటతో గ్రమ్గే కష్టజీవులనుగూర్చి:

"....దయా విహీనతన్
గుండెలుచీల్చి రక్తమును
గ్రోలుచునుంటగసాయి రాజ్యమందుండిన నుండఁగాక భర
త్తోర్విని జెల్లనె...".

అని ప్రశ్నిస్తున్నాడు.

"మలమల యెండలో మాడుచునుండి
వడవడ జలిలోన వడఁకుచునుండి
వరువంపురొంపిలో వాఁడిముండులను
మూఁగవసులతోడ ముచ్చటల్ సలిపి
యెంతకష్టించిన నేమేలులేక
యంటుదొక్కలతోడ నాఁకలిమంట
నారు గాలంబును దీరికలేక
పలు వెతల్ బొందుచుఁ గాటుకావించి
చివరికి ఫలితంబు చేతికిరాక
'అన్నమన్న' మటంచు నల్లాడవలనె"

అని చిలపిస్తున్నాడు.

"కగనగద్పకుఁడోయి కవళమంచడిగి
తినగాడుచుండెడి తిరిపెగాఁడైన"

మేలని ఒక్కొకసారి నిట్టూర్పువిడుచుచున్నాడు.

పశుసంపద నశించి, దున్నలనుకొంటే

"కాడిక్రిందకురావు కదలఁగాలేవు
ఎండకాఁకునడస్సి యెగరొప్పు రోఁజు
కొండాటమధికమై కొమ్ము తాటించి
మొండిగాను పెడంకె మోటించివేసి
మోకాళ్లపంచియు ముందుకుంకించి
పోవనోపిక లేక బోరగిల్లంగ
బండి దొర్లకపోవ...."

ప్రాణం విసుగులోం దంటున్నాడు.

రైతుల బాధలకు, అధికారులూ పట్టణవాసులూ కారకులు అని కవిభావం.

"ఉత్కోచ మిమ్మంచు నుగతంబుపి
నీటితీరువలంచు నిలఁబెట్టి గుంజి
యాక్రమణంబు లంచదలించిదోచి
యధికారి మాకూటి కడ్డంబుతగిలె"

★

"పట్టణంబులనున్న ప్రజలు నిత్యంబు
మాసంకటంబు లేమాత్రంబుకూడఁ
గన్నార దిలకించి కరుణింపరైరి"

రైతులకు తోడ్పడని, రైతులపై స్వారిచేసే వారిని, రైతుల పీడించేవారిని కవి ఈవిధంగా దూషిస్తున్నాడు.

"కడుపుమాడ్చుకొనియు గష్టింపుదనుట
దానవత్వముగాని మానవత్వంబె?"

★

"........సాటి మానవుని
రక్తముపిండి శీకముపోలెఁ ద్రావి
చంపితిను దుష్టజన సంఘంబులకును"

రైతుల కష్టాలను తుదముట్టించమని మాటిమాటికి భగవంతుని ప్రార్థిస్తున్నాడు కవి.

"మాతప్పులెన్నక మది గిన్కపడక
కరుణించి మమ్ముంలఁగాపాడుదేవ"

★

"మా దుఃఖముల బాపి మాకు దోడ్పడఁగ
దగిన బుద్ధి నొసంగ ధర్మంబు దేవ."

ఇంతే గాదు. "రైతు వర్గంబు లేర్పాటు నేయంగ" సంఘంలో బలమీయాలని ప్రార్థిస్తున్నాడు. కాని కవికే సందేహం వచ్చింది.

"....కర్షక చక్రవర్తి,
కలమెత్తి లిఖియించి కఠిన శాసకుల
గజగజలాడించి, కరమొప్ప విల్చి
సామ్యవాదంబునే సాధించునేమొ?"

అంటున్నాడు.

ఈ సందేహంలో బడ్డ కవికి మా హెచ్చరిక. భగవంతుని అతడు ప్రశ్నించిన ప్రశ్ననే మేము కవిని ప్రశ్నించుతున్నాం. కవి భగవంతుని వ్రేమోల

"అవనాథుల (ని) విధాన నడబుచునుండి
కరములు ముకుళించి గడగడలాడి
కాలంబు గడపఁగా గారణంబేమి?" అని.

కాబట్టి, సేద్యగాని స్వశక్తిపైననే కవికూడా ఆధారపడమని మా మనవి.

ఇంతచక్కని ఖండకావ్యాన్ని సమర్పించిన కవి నిజంగా శ్లాఘనీయుడు.

మరాఠీ కథ

చంద్ర

ప్రొఫెసర్ యస్. యస్. పాండ్యే

సూర్యుడస్తమించాడు. వాళ్ళు పనిముట్లను అవతలపారేశారు. అలసటచెందిన అవయవాలను కాస్త సర్దుకొని, ఇద్దరిద్దరుగా నల్గురు నల్గురుగా, గుంపులు గుంపులుగా క్వారీ వదిలి పోతున్నారు. వాళ్ళందరూ రెండుమైళ్ల దూరంలో వున్న క్రిమినల్ ట్రైబ్సు సెటిల్‌మెంటులో నివసించే వాళ్లు. వాళ్లు ఎందువల్ల నేరస్థులో, ఏమీ బోధపడటంలేదు. వాళ్లముఖాలు, మాటలు, చేష్టలు, ఏదిచూచినా నిరపాయంగా మనం చూచిన్న మనుష్యులలాంటివే. వాళ్ళచేతుల్లో ఏమీ ఆయుధాలులేవు. వాళ్ల బక్క చిక్కి కృశించిన దేహాల్ని చూస్తే, వాళ్లకి ఆయుధాలిచ్చినా, ఏమీ దౌర్జన్యం చేయగల సమర్థత ఉన్నదనే అభిప్రాయం మనకు కల్గజేయజాలదు. వాళ్లబలమంతా క్వారీలోని రాళ్ల బద్దలు గొట్టడంలో ఖర్చైంది. ఒళ్ళు—బావులమధ్య బతకడానికిచేసే ప్రయత్నాలలో వారి మానసిక శక్తి, ఓపికా నశించిపోయింది. రోజల్లాచేసిన శ్రమకు, వారికి కొద్దిఅణాలు పారేస్తారు. కసుపుదిమ్మలతో, పట్టగుడ్డలు లేకుండా, ముడికి చేతులతో, అలసిపోయిన మూగపశువుల్లాగా, వాళ్లు తిరుగుతూ ఉంటారు. వాళ్ల కంఠస్వరాలు బలహీనంగా వినబడతాయి. వారి ముఖాలు శవాకృతిలో జాలిగొల్పుతూ వుంటాయి! వాళ్లు దొంగలా? కాదు—మూగజంతువులు!

ప్రభుత్వం — మనుష్యులుకాదు — న్యాయసూత్రాల్ని సృష్టించింది. అందులో పూర్వం బయిల్పడిన ఒక 'లా' పేరిది "క్రిమినల్‌ట్రైబ్సు" అన్నది. ప్రభుత్వ చూపులో, వీరిని అరెస్టు చేయమని. అవివి బంధువులలాగా ముండ్లతీగె చుట్టూవేసిన ఒక ఆవరణలోకి తోలమనిఉంది, గౌరవంగా స్వతంత్ర జీవితం సాగించుకొనే హక్కును నిరాకరించమని వుంది. కఠినంగా పని చేయించమనివుంది. జీతంక్రింద చాలీచాలని నాలుగుడబ్బులు పారేయమని వుంది. జైలు దొంగలకిచ్చే అన్ని బహుమానాలేగాక ఇన స్పెక్టర్సు వాడ్లను కూడా ప్రసాదించి సూపర్‌వైజ్ చేయమని వుంది. ఎవరైనా ఎదురు తిరిగితే, అవమానాలు, కొరడా దెబ్బలు, "సపరేట్"లు—మొదలగువాటిని బహూకరించి వారికి తెలిసివచ్చేటట్లు చేయమనికూడా వుంది.

ఉదయం లేవగానే క్వారీకి సెటిల్‌మెంటు నుండి పరుగెత్తుతారు. అస్తమానం కాగానే, క్వారీనుండి ఇంటికి పరుగెత్తుతారు. ఇదే ఆ అభాగ్యుల జీవితం! ముండ్లకంచె చుట్టూ ఉన్న ఆ ఇండ్లు—నిజంగా జైళ్లు అనవచ్చు—అలాంటి ఇండ్లకు పోవాలని వీరు ఆతృత పడటం ఆశ్చర్యంగానే ఉంటుంది. మానవ హృదయమే వింతమైనది. వాస్తవిక పరిస్థితులేమీ సమస్యను పరిష్కరించనపుడు చిరుకే ఊహాలకు అంటిపెట్టుకుంటుంది హృదయం. వాడెంత అధమాధముడైనా కానీ—దిన మెల్లారోజుతుంటూ రొప్పుతుంటూ, చెమటగార్చి చేయవలసిన పనిభారం ఎంతయినా ఉండనీ—తాను మేనువాల్చటానికి తన కున్నది మురికితో కూడి, దుర్గంధ పూరితమైన చిన్న ఇరుకుకొట్టై—కానీయండి—ఇంటికి పోవడం అనే భావనరాగానే అతని హృదయం ఆనందపరవశమౌతుంది.

బహుశా ఈ భావ అనుభూతియే (సెంటిమెంటల్ ఎఫెక్షన్) ఈ అన్యాయ సంస్థలను ఇలా వదలివేసి, మనుష్యులను నోరు మెదపని బానిసల గావించుతోంది.

ధనికులు, మధ్యతరగతివారు, కోర్టుల నుండి, ఆఫీసుల నుండి, స్కూళ్ల నుండి ఎంత ఆతృతతో, తమ ఇళ్లకు తిరిగివస్తారో, మిల్లులలో నుండి బయటపడే వందలకొలది కూలీలు కూడ సాయంత్రపు పూట వీధులగుండా తమ ఇంటికి అంత ఆతృతతోనూ పోతారు. క్వారీ నుండి పోయే, ఈ క్రిమినల్ ట్రైబ్సు ముఖాల్లో కూడ అంతే ఆతృత కన్పించుతుంది.

చూడు! ఆ గుంపుకు వెనకాలే వొంటరిగా—బహుశా ఆలోచనలలో పడిపోయిందేమో, వెనకబడింది—పోతున్న ఆ స్త్రీ ఎంత చూడు.

ఆమెను చంద్ర అని పిలుస్తారు. పాతికేళ్లుంటాయి. కాని బందావాలేకపోవటంవల్ల ఆమె యౌవ్వనంలోని పటిమ అంతా నశించింది. ఆమె ముఖం ఆయాస భేద మేఘావృతమై, మసిలిబానిలా కన్పిస్తోంది. ఆమె ధరించిన చిన్న చీరెకొస్త మురికితో మలినమై, చాలాచోట్ల చిల్లులు పడి వుంది. ఆమె అయినులువేసిన ఐవికె, ఎప్పుడు క్రొత్తగా—పూర్తిగా ఉంది ఉంవో ఊహించడం కష్టం.

నాల్గు నెలల క్రిందటే కొడుకు చచ్చిపోయాడు, టైఫాయిడ్ జ్వరం వచ్చింది, ఆమెకిప్పుడు ఒకేకూతురు - కాశి - ఆరేండ్లది ఒకటి వుంది. 15 రోజుల క్రిందట హఠాత్తుగా చంద్ర పెనిమిటిని పోలీసులు, సెటిల్‌మెంటు నుండి లాక్కుపోయారు. అతని నేరమేమిటో, యెక్కడికి తీసుకుపోతున్నారో ఎవరికీ తెలియదు. ఎవరూ అడగడానికి సాహసించలేదు. సెటిల్‌మెంటులో ఇలాంటివి జరగడం అసాధారణం ఏమీకాదు. వాళ్ల కాపు అణగ్గొడదామనే ఉద్దేశ్యంతో ప్రభుత్వాధికారులు సెటిల్‌మెంటు నుంచి మారుమైన మరో సెటిల్‌మెంటుకు, భార్య భర్తల్ని, పిల్లల్ని తలిదండ్రుల్ని, విడదీసి పంపడం కద్దు. సెటిల్‌మెంటులో ఉండే వాళ్ల దానికి ఆశ్చర్యపడరు; అసమ్మతి చూపరు. వాళ్ల జీవితం అలా మారిపోయింది ముండ్ల కంచెలోని ఆవరణలో ఉండే తమ జీవితంలో ఇదొకభాగం అని వాళ్ల నమ్ముతూండేవారు. అందుకనే తమ కొడుకు చనిపోయినపుడు. బాధను ఎలా మెదలకుండా భరించిందో అలాగే హఠాత్తుగా భర్తనులాక్కెళ్ళినా భరించింది చంద్ర.

నిజానికి ఈ దెబ్బలను తట్టుకొని, ఆమె మరచిపోయిందికూడా. క్వారీవదలిఇంటి వైపుకు మరలుతుంటే, ఆమె మనస్సులో కొద్దిగా ఆనందం చిందులాడింది, కాశీ ఆడుకుంటూ ఉంటుంది. వికృతహాసంచేసే ఆ గుడిసెలముందు పెంటకుప్పల్లో ఇతర పిల్లలతోకూడి కాశీ ఆడుకొంటూ ఉంటుంది. ఈ మాట తలపుకువచ్చి చంద్రకు ఎంతో సుఖకరంగా ఉంది.

కాని హఠాత్తుగా ఆమెకు జ్ఞాపకం వచ్చింది. పిల్లకు ఆ మిఠాయి ఉండలు పట్టుకువస్తానని వాగ్దానం చేసింది.

ప్రొద్దున్నే, గుడిసెను వదలి పనికి వెళ్లేటప్పుడు ఒక అణా, రవికె ఎడమప్రక్క జేబులో దాచింది. కాని ఇపుడక్కడ కన్పడటం లేదు.

చంద్ర ఆగి చూచింది. కన్పడలేదు. ఆశ్చర్యపడింది. ఏమైపోయిందీ అణాబిళ్ళ!

తాను రాళ్లుకొట్టినచోట బహుశా ఎక్కడన్నా పడి ఉండవచ్చు అనుకున్నది చంద్ర. తానేదో ముల్లె దాచి పెట్టినట్లు క్వారీకి పరుగెత్తింది.

తాను రాళ్లను ముక్కలు ముక్కలుగా గొట్టిన ఆ ప్రదేశమంతా కప్పపోయేటట్లు వెదికింది. 'బాబుల్' చెట్టుక్రిందా, దాని చుట్టూ, వెదికింది. మధ్యాహ్నం తాను, రెండు ఎండురొట్టె ముక్కలను మ్రింగినచోట కూడా వెదికింది. రోడ్డుప్రక్కన తన ప్రేళ్లలో దావాపు ఎచ్చి చూచింది. కాని అణాజాడలేదు. పోయింది.

ఇంటికి పోవాలన్న ఉత్సాహం ఒక్కసారిగా తగ్గిపోయింది. బలహీనత, ఒళ్లు నొప్పులు మాత్రం మిగిలాయి. రోడ్డు ప్రక్కన ఒక బండపైన కూర్చున్నది. తలక్రిందికి దించుకు పోయింది. ఏడవసాగింది.

వెల్తురు క్రమంగా తగ్గిపోయింది. తూర్పున చంద్రుడప్పుడే పైకివచ్చాడు. ఇంకా కొద్దిగా మెరుగుబెట్టాలిసిన అవసరం ఉన్న వెండి ముక్కలాగా ఉన్నాడు చంద్రుడు. రహదారి జనం త్రొక్కిడివలన లేచిన రోడ్డుప్రక్క దుమ్ములో, సాయంకాలపు కిరణాలు మునిగిపోయాయి. ఇక వెలుతురు కనపడటంలేదు. ఈ ప్రశాంత సమయంలో పట్టణధ్వని తేనెటీగల ఝుంకారంలాగా దగ్గరగా వినపడుతోంది. నల్లటి చిన్నపక్షుల గుంపు, పట్టణంనుండి ఏరోడ్రోమ్ వైపుకు చంద్రుని తల దాపాపు తాకుతూ పోతున్నాయి.

కాని, చంద్రకు ఇవన్నీ చూసే ధ్యాసలేదు. సెటిల్‌మెంటుకు సకాలంలో చేరాలని తనకు జ్ఞాపకం రాగానే, చెక్కిళ్లు తుడుచుకొని లేచి నిలబడ్డది. ఆమెకు కన్పడేదల్లా ఒక్కటే. అది మిఠాయి తేలేదనే నిరాశవల్ల ఏడుస్తూ మారాం చేసే తన చిన్నపిల్లకాశి. ప్రతిరోజూ, చంద్ర క్వారీకి బయలుదేరగానే, కాళ్ళకు పెనవేసుకొని, సాయంత్రం మిఠాయి తెచ్చిపెట్టవూ అని, వారంరోజులనుంచి అడుగుతోంది కాశి. ప్రతిరోజూ చంద్ర "ఇవ్వాళకాదమ్మా. రేపు. తప్పకుండా. నన్ను నమ్మవూ?" అంటూ కాలం గడిపింది అణాకాసు లేకపోవడంవల్ల. ఎలాగైతేనేం ఒకరోజున "బిహారీ" నుండి అణా అప్పుపుచ్చుకొని ఎంతో సంతోషంతో కాశీతో "ఇదిగోఅమ్మాయీ! నాదగ్గర డబ్బుంది. సాయంత్రం తప్పకుండా మిఠాయి ఉండలు తెస్తాను" అని చెప్పింది.

కాని—ఇప్పుడు, అణా పోయింది! కాశీ మారాంపెడితే ఓదార్చడం ఎలా?....

చంద్ర పిచ్చిదానిలాగా తూలుతూ తూలుతూ నడక సాగించింది.

ఏదోధ్వని. ఎవరో ఆమెను పిల్చినట్లయింది. వెనక్కు తిరిగి చూసింది. రోడ్డుకు సమీపంగా ఎవరో కారు ఆపారు. కారులో ఎవరో స్త్రీలు నవ్వుతూ, కబుర్లు చెప్పుకొంటున్నారు. వాళ్లు ఎవర్లో డబ్బుగలవాళ్లు, పెద్దవాళ్లు, దొరసానమ్మలు అనుకొంది చంద్ర. షికారుకు వచ్చారేమో! వాళ్లెందుకు పిలుస్తారననున్ను, నా తెలివి తక్కువగాకపోతే, అని అనుకొంది. మళ్లా నడక సాగించింది.

కాని మళ్లా అదేధ్వని. ఆగి కారువంక చూచింది. కారులోని ఒక స్త్రీ

"ఏయ్ ఇలారా. రావేం. నిన్నేం మింగేయంలే...." అని అరిచింది.

చంద్ర, వాళ్లెందుకు పిలుస్తున్నారో ఊహించలేక పోయింది. కాని తప్పక వెళ్లాలి. కారు దగ్గరకు వెళ్ళగానే, ఆ అరచిన అమ్మాయి చేతిలో ఏమిటో పట్టుకొని "ఇదినీకు కావాలా" అని ప్రశ్నించింది.

అమెచేతిలో తీపిమిఠాయి. కారపుమిఠాయి ఒక పత్రికలో చుట్టివున్నాయి. చంద్ర కాస్త వెనుకతగ్గడంచూచి ఆమె "ఏం సంకోచిస్తావెందుకు. మంచిదే. మేం తిందామని తెచ్చాం. కాని ఎక్కువైంది. అవతల పారేద్దామనుకొంటున్నాం. ఇంతలోకి కన్పించావు. నిజంగానే. చెడిపోలేదు. తీసికో అమ్మాయి! తీసికోవేం."

చంద్ర అపొట్లాలను తీసుకొని రోడ్డువైపుకు నడిచింది. పట్టి అమాయక హృదయం. దేవుడికి దయగల్గింది. అందువల్ల తనబిడ్డకీ చిరుతిండి పంపించాడు, అని అనుకొన్నది చంద్ర. కాస్త మనస్సు కుదుటబడింది. ఆమె అడుగులు తేలికగాను, త్వరత్వరగాను పడసాగాయి.

కాని మరుక్షణమే ఆమె మనస్సులో సంతోషాన్ని చంపివేసే సందేహాలు ఉత్పన్నమయాయి.

అదృష్టవంతంది, కలలోకూడ కొననేని, విలువగల రుచికరమైన పదార్థాలు తనచేతిలో పడినమాట నిజమే; కాని తనబిడ్డకు వాటిని ఇచ్చేదెలా? సెటిల్‌మెంటు రూల్సు ప్రకారం అడుక్కుతినగూడదు. స్వతంత్రించి పనిచేసుకోడం ఎలా నిషేధించారో, దీన్నీఅంతే. ఈ నియమాలను అతికఠినంగా అమలుపెడతారు. అనుమానం వచ్చినపుడు గేటువద్ద కాపలావాడు సోదా చేస్తుంటాడు. చంద్రను ఎపుడూ సోదా చేయలేదు. కాని ఇతరులను సోదాచేయడం, వాని ఫలితంగా తర్వాతజరిగే ఘటనలూ, చంద్రకు తెలుసు. అవి జ్ఞాపకంరాగానే ఆమె కాళ్లు వణికాయి. కాశీచేతుల్లో ఈ చక్కని చిరుతిండి పెట్టేప్రాప్తం కన్పించలా.

చాలా దీర్ఘంగా ఆలోచించడానికి ప్రయత్నించింది. ఆమెకాళ్లు తడబడ్డాయి.

ఆమెకోఆలోచన తట్టింది. కొంత సంతోషంతో, కొంత అవిశ్వాసంతో నిలబడింది.

చీరెవిప్పి మిఠాయిపొట్లాన్ని చీరెకుచ్చెళ్లలో దాచివేసింది. భయంతో ఒక్కసారి చుట్టూ చూచింది. ఈ సాహసకార్యాన్ని ఎవరూ గమనించడం లేదుగదా అని. లేదు. ఎవరూ లేరు. మంచిదే. మళ్లాకొంత ఆనందంపొందింది. ఆమె అడుగులు, తేలిగ్గా త్వరగా పడసాగాయి.

మైన్‌రోడ్డు వదలి, మెరకా పల్లాలతోకూడిన ఇసుకమార్గాన సెటిల్‌మెంటుకు పోతున్నది. కొలది గజాల్లోనే, నదిఒడ్డున ఇసుకలో ఏమో గుంపుకూడినట్లు చూచింది. పురుషులు, స్త్రీలు కలసి రెండువందలుంటారు. కొంచెం దగ్గరగా చూచేసరికి వాళ్లందరూ తమ సెటిల్‌మెంటు వాళ్లే. ఎవరో ఒక జెండా పట్టుకొన్నారు. గాలిలో రెపరెపా కొట్టుకొంటున్నది. అది ఎఱ్ఱజెండా. చంద్ర అలాంటి దాన్నెపుడూ చూడలేదు. బాగా దుస్తులుధరించిన పట్టణంలో చదువుకొన్న తరగతులకు చెందిన సన్నటి మనుష్యుడొకడు ఆ గుంపును ఉద్దేశించి, బొంగురు గొంతుకతో ఉపన్యసిస్తున్నాడు.

ప్రేక్షకులను అతనేదో ప్రశ్నించినట్లున్నది, వాళ్ళందరూ ఒక్క మనిషిలా, "చిత్తం, మేం తప్పకుండా అలా చేస్తాం" అంటున్నారు. మళ్లా మాట్లాడటం ప్రారంభించాడు. మళ్లీ ఇంకో ప్రశ్న అడిగాడు. ఈ సారి ఆ గుంపు "లేదు. అలా ఎప్పుడూ చేయము." అంటున్నారు. ఉపన్యాసకుడు ఏమి అడిగాడో, ప్రేక్షకులు రెండు రకాలుగా ఎందుకు అరచారో, సకాలంలో సెటిల్‌మెంటుకు పోక, ఈ గోలలో ఎందుకు ప్రోగయ్యారో చంద్ర అర్థం చేసుకోలేకపోయింది.

రోడ్డుదిగి వెళ్లి, అదంతా ఏమిటో కనుక్కోడం కోసం, ఆ గుంపులో కలవడానికి ఆమెకు ఉత్సుకత జనించలేదు. ఇంకోసారి ఐతే అలా చేసివుండును, కాని ఇపుడు కాదు, మిఠాయిని ఎలాగయినా తీసుకు వెళ్లగలనని, తన బిడ్డకీయగలనని ధైర్యం వుంది ఆమెకు. అందుకని, తనను ఎప్పుడూ ధిక్కరిస్తున్న 'లా'ను ధిక్కరించి—ఆ ట్రిక్కు—కాస్తా చేయడానికి చంద్ర తొందరపడుతోంది. ఆ గుంపును గురించి ఆమె ఏమీ ఆతురత చూపెట్టలేదు. వెళ్లిపోతోంది.

కాని ఒక కంఠధ్వని పిలిచింది, "చంద్రా చంద్రా" అని.

ఆ గొంతు ఎవరిదో ఆమెకు తెలుసు. బహుశా ఆమె స్నేహితురాలు పార్వతి పిలిచి వుంటుంది. కాని ఆమె పిలుపుకు చంద్ర లెక్క చేయలేదు. త్వరత్వరగా సాగిపోతున్నది.

కాని ఎవరో పరుగెత్తుకుంటూ ఆమెదగ్గరకు వచ్చారు. "చంద్రా ఆగు. కాస్సేపు ఆగలేవూ" కాళ్లకు బంధాలు కట్టినట్లయింది.

చంద్ర వెనుదిరిగి చూసింది. బిహారీ ముందు నిల్చుని ఉన్నాడు.

వాడోపెద్ద ఆజానుబాహువు. సెటిల్‌మెంటులోని కష్టజీవితంకూడా అతని సుందరశరీర స్నిగ్ధతను అంతగా చెడగొట్టలేదు. అతను సిపాయిజాతికి చెందినవాడనీ అతని. తాత ముత్తాతలు మహారాష్ట్ర సైన్యాలలో పనిచేశారనీ చెబుతారు. అతడు నల్లగా ఉంటాడు. కాని చాలా అందంగా ఉంటాడు. అతని విశాలమైన నుదురు, తిన్నని ముక్కు, చంచలమైన పెద్దకళ్ళూ, అన్నిటికన్నా అతని ఉంగరాలు తిరిగిన నల్లజుత్తూ, అతని అందానికి కారణాలు. ఆత్మగౌరవమే అన్నిటికన్నా ముఖ్యమని అతడెంచుతాడు. కొంచెం ఉద్రేక స్వభావంకూడా. సెటిల్‌మెంటు ఆఫీసర్లకు ఇతనితో వ్యవహరించడం కష్టమే. ఎపుడూ ఇతనికీ, వాళ్లకీ మధ్య ఏదో రాద్ధాంతం జరుగుతూనే ఉంటుంది. చంద్ర ఒకసారి హెచ్చరించింది. "నీవంత నిర్లక్ష్యంగా ఉండకూడదు బిహారీ. ఎప్పుడో నిన్నిక్కడి నుంచి లాక్కుపోతారు." కాని బిహారీ నవ్వేసేవాడు. "ఏడ్చారు వెధవలు!" అన్నట్లు అతడు తల ఊపేవాడు. అతనిజుత్తు అందంగా నాట్యం చేసేది. చంద్ర ఎపుడూ, ఈనల్లటి అందమైన జుత్తు చూడడానికి ఇష్టపడేది. ఇపుడుకూడా అతడెదురుగా నిల్చుంటే ఆమె అతని మాటల్ని గాక, అతని ఉంగరాలు తిరిగిన జుత్తువంక చూస్తోంది, చాటువంకచూస్తూ నిలబడిపోయింది.

బిహారీ మళ్లాఅన్నాడు, "చంద్రా నీవెందుకు రావు? రా,"

ఆమె అతని జుత్తువంక చూడటం ఆపివేసింది. "ఉహూ, నేను సెటిల్‌మెంటుకు వెళ్లిపోవాలి, కాశీ నాకోసం చూస్తూఉంటుంది."

"అవును, నాకు తెలుసు. అది ఇంకో అరగంటఉంటుంది లే. రా, చంద్రా, నీవుకూడా కావాలి. నీవు మాతో చేరవూ?

"ఏమిటి—మీరు—"

"మేమొక మీటింగు పెడుతున్నాం."

"మీటింగా? మీటింగేమిటి?"

"చంద్రా! నీవెంత పిచ్చి ముండవు! మీటింగు అంటే, మనం అంతా కలిసి కూర్చొని, మన బాధలను తుదముట్టించడానికి, ఏదో ఒకటి చేయాలని నిశ్చయించుకోడం. అక్కడున్న పెద్దమనిషి దానికి మార్గం తనకు తెలుసునంటున్నాడు...."

"మార్గమా—ఎక్కడికి మార్గం?"

"మన స్వాతంత్ర్యానికి. మొదట మనకి సంఘం ఉండాలని, తర్వాత మనకష్టాలను గవర్నమెంటుకు సరిగా విన్నవించుకోవాలనీ, ఆయన చెబుతున్నాడు. ఇది చేయనంతకాలం మనమంతా కలిసి మనకాళ్ళమీద నిలబడనంత కాలం, మనల్ని వాళ్ళు పీడిస్తూనే ఉంటారు, అని ఆయనంటున్నాడు. ఆ పెద్దమనిషిమాటలు వినడం చాల సర్దాగా ఉంటుంది. మనబోటి వాళ్ళకుకూడా ఆశ ఉందని తెలుసుకోడం కులాసాగా ఉంటుంది. చంద్రా, రా! మీటింగుకు పోదాం పద."

అమెను అతని కళ్ళతో ఆహ్వానించాడు. కాని ఇపుడు అవి చంద్రకేమీ మాజిక్ చేయడం లేదు. ముక్తసరిగా జవాబుచెప్పింది. "క్షమించు బిహారీ, కాశీ నాకోసం ఎదురు చూస్తూ ఉంటుంది." వెళ్ళడానికి ఉద్యుక్తురాలైంది.

బిహారీ ఆమె చెయ్యి పట్టుకొన్నాడు, "చంద్రా! నీకేం మతిపోయిందా? మనం ఎంత అధోగతిలో ఉన్నామో తెలియదూ? మామూలు జైలులోకంటెకూడా అధ్వాన్నంగా మనల్నిబందీలుగా చేసారో నీకు తెలియదూ? మన మాన్యం ఈగపడిన సమయాలు జ్ఞాపకంలేదూ? ఎదురు జవాబు చెప్పాడన్న నేరంచేత నీ మొగుణ్ణి లాక్కెళ్లింది జ్ఞాపకం లేదూ? మన మంతా మేల్కోవాలి. పిచ్చి చేష్టలు చేయకు, రా ...."

ఆమె చేయి విదిలించుకొంది. "నన్ను పోనీయ్ బిహారీ! కాశీ నాకోసం ...." అతని వంక వక్క చూపుకూడా చూడకుండా వెళ్ళిపోయింది.

ఆమె మాన సంరక్షణకు దిక్కూ దివాణా లేదని తెలుసు. సెటిల్‌మెంటులో ఉండేవాళ్ళెపుడూ ఆకలితో, భయంతో చస్తుంటారని తెలుసు. తన భర్తను వెంటాడి బాధిస్తున్నారనికూడా తెలుసు. కాని ఈ క్షణంలో అవేమి పట్టలేదు. తన జన్మలో ఎన్నడు ఎరుగని తిండిని, ఇవాళ తన బిడ్డకు పెట్టగలిగితే ఇవన్నీ ఒక లెక్కలేదు. కాశిని కౌగిలింతలలో నలిపివేసి ముద్దాడబోతున్నది. తనబిడ్డను తొడపై పరుండ పెట్టి, అద్భుతమైన ఫలహారాన్ని పెట్టబోతున్నది. బిడ్డ తన కళ్ళల్లోకి "అమ్మా! కృతజ్ఞురాలను. నీవు నా తల్లి వైనందుకు ఇక సిగ్గుపడను." అన్నట్లు చూడబోతుంది. సంతృప్తినీ, కృతజ్ఞతనూ చూపే తన బిడ్డకళ్ళను తాను ముద్దాడబోతున్నది. వాగ్దానం నెరవేర్చటంవల్ల ఆమె మాతృత్వంలో ఉప్పొంగిన అనుభూతితో సెటిల్‌మెంటులోని కష్టభారిత జీవితం అంతా ఒక్కసారిగా, ఆమెస్మృతి నుండి తప్పిపోయాయి.

"కాదు, చంద్రా, నీవలా పోకూడదు." అని అడ్డగాడు బిహారీ.

కాని చంద్ర వినిపించుకోలేదు. ఆపుకోలేని ఆశాతరంగాలతో తేలిపోసాగింది.

కాని ఇలాంటివారి ఆశలన్నీ, శిథిలమవడానికే ఉద్భవించుతాయి. గేటువద్ద కాపలావాని రూపంతో దురదృష్ట దేవత కాచుకొని వుంది, అనుమానించి ఆగమన్నాడు. ఆమె నమ్రతను కూడా లెక్కచేయని ఆసోదాలో, పొట్లం క్రింద పడింది. బూతులవర్షం కురిపించాడు, ఫలహారాన్ని మట్టిలోకి తన్నేసాడు. గేటులోపలికి బూతులు తిడుతూ నెట్టాడు.

* * *

మరునటిరోజున క్వారీవద్ద రాళ్ల బద్దలు కొట్టేటపుడు, ఆమె హృదయంలో విచారమూ రోషమూ, సుత్తిదెబ్బలలాగా కొట్టసాగాయి, తననూ, తన లాంటి వేలకొలది ప్రజలనూ పట్టుకొని పీడించుతున్న నిరంకుశత్వాన్ని తలచుకొన్నపుడు, తనబిడ్డకు తాను చిరుతిండిని పెట్టుకొనేహక్కును తన్నివేసి, ఫలహారాన్ని మట్టిలోకి విసరివేయడాన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నపుడు, ఆమె క్రోధావేశంతో నిండిపోయింది....

దగ్గరలో ఓఆడకుక్క పడుకొనిఉంది. అది చాలాసన్నగా, బొమికలగూడులా ఉంది. దాని చన్నులు వల్లగా పాలులేనట్లుగా ఉన్నాయి. అయినా అది తన పిల్లలకి — ఎండిపోయిన రొమ్మును పీకుతున్న ఆ దేవెద జంతువులకు—పాలిస్తున్నది. అనతిదూరంలోఉన్న 'బాబుల్' చెట్టుకొమ్మమీద ఒక పక్షి—తన మధురమైన చిఱుత కంఠాలతో కిలకిలారావం చేస్తున్న పిల్లలకి—తిండి పెడుతోంది. ప్రపంచం అంతా మాతృప్రేమ మయంగా ఉంది. దానివల్లనే ప్రపంచమంత అందంగా ఉంది. ఇదిలేకుండా, జీవితప్రవంతి ప్రవహించనే ప్రవహించదు. కాని, సెటిల్‌మెంటు రూల్సు, దానిని గౌరవించడానికి బదులు ధిక్కరించడమేగాక, క్రూరంగా అణచివేశాయి. స్త్రీ అక్కడ స్త్రీగా ఉండేహక్కులేదు. తల్లికి అక్కడ తల్లిలాఉండే స్వేచ్ఛ లేదు....

కాని ఆమె చలించలేదు. ఆమె భావోద్వేగత భరింపరానిదై పోయినపుడు ఆపుకుంది. కన్నీళ్లను తనకొంగు చీరెతో తుడుచుకొంటూ—మధ్యమధ్య ఆగుతూ — ఆమె రాళ్ల బద్దలుకొట్టడం తిరిగి ప్రారంభించింది.

కార్మికులు, మధ్యాహ్నం కాస్తమేనువాల్చినపుడు, ఆమె బిహారీవద్దకు వెళ్లింది. 'బిహారీ' అని పిలిచింది.

కాని అతను వినిపించుకోనటుల నటించాడు.

ఆమెకిది ఎందుకో తెలుసు. "బిహారీ! నీకు కోపం రావలసిన అవసరం ఎందుకో నాకు తెలుసు. కాని ఇక నిన్ను సంతోషపెడతాను. ఇవ్వాళ నీతో మీటింగుకువస్తాను. ఏదన్నా మీటింగు ఉందా?"

బిహారీ తలపూపాడు. అతడు మీటింగును గురించి ఆలోచించడంలేదు. నిన్న తలవిసుగ్గా వెళ్లిపోయిన చంద్ర ఇవ్వాళ తనంతకు తానే మీటింగుకు ఎందుకు వస్తానన్నది చెపుమా అని ఆశ్చర్యపోయాడు. ఈ వింత మార్పు ఆమెలో ఎందుకు వచ్చింది.

"చంద్రా, నిన్న నామాట వినలేదు. ఇవాళ మీటింగుకు వస్తానంటూ బయలుదేరావు, మంచిదే. కాని ఆశ్చర్యంగాఉంది. ఎందుకొచ్చిందమ్మా ఈమార్పు?"

"నేను చెప్పలేను." చంద్ర అతనివంక చూచింది. నిగనిగలాడే ఆకాశంవంక చూచింది. ఆమె కళ్లలో ఏదో వింతమైన ఓజస్సు [illegible] ఆవేశించింది—చైతన్యం, శక్తి—నూతన చైతన్యం ఆమెకళ్లల్లో ఆవిర్భవించింది.

ఆమె కళ్ళతో "నీ కష్టం కావటంలేదా బిహారీ? నా కెవరూ బోధించలేదు. సెటిల్‌మెంటు ఆఫీసర్ల హృదయం లేని చేష్టలే నాకు పాఠం నేర్పాయి...." అని చెప్తున్నట్లున్నాయి.

ఆమె మూగచూపులో ఈ అర్థాన్ని బిహారీ గ్రహించలేదు, కాని అతను సంతసించాడు. సాయంకాలం పనిముట్లు అవతల పారేయగానే బిహారీ ఆమెను వెదకి పట్టుకొని 'పోదాం పద' అన్నాడు.

'పోదాం పద' అని ఆమె కూడా ఆతృతతో అంది

తమ మానవ హక్కులను భంగపరుస్తున్నందుకు నిరసించుతూ, తమ స్వాతంత్ర్యానికై పోరాడే, కొద్దిమంది సెటిల్‌మెంటు కూలీల ముఠాతో, ఆ విధంగా చంద్ర కలిసింది. నిరాయుధులైన, న్యాయంకోసం పెనగులాడుతున్న, విప్లవ అనుచరులలోకి మరొక క్రొత్త వ్యక్తి దూకింది.

[త్రివేణి, మే 1939]

వాయల్‌పాడు తాలూకాలో రైతు ప్రచారము

ఆర్. ఎ. రత్నం (జిల్లాకాంగ్రెస్ ఆర్గనైజింగ్ కార్యదర్శి) ఎస్. నారాయణ (జిల్లా కాం. సోషలిస్టు పార్టీ కార్యదర్శి) 21 వ తేదీని చిత్తూరునుండి బయలుదేరి పాకాల కిల్లారిమీదుగా రాత్రికి వంకాయలవారిపాటిపల్లె నుంచి యీ క్రింది గ్రామములలో ప్రచారము చేసిరి. బహిరంగ సభలయందు కాంగ్రెస్ చరిత్ర, మంత్రివర్గము—చట్టములు యుద్ధ ప్రతిఘటన, జాతీయవాంఛ ప్రచారముచేసిరి. యీ సంచారములో శ్రీ అశ్వర్థంగారు, ఆర్. సుబ్బయ్యగార్లు చాలా తోడ్పడి సంచారముచేసిరి. కాంగ్రెస్ మెంబర్లనుకూడా చేర్పించబడెను. ఈగ్రామములు చిత్తూరు జిల్లాకు, కడపజిల్లా సరిహద్దులు, అడవి, కొండ ప్రదేశములు ఇచ్చట యింతవరకు కాంగ్రెసు మీటింగులు జరిగియుండలేదని తెలిపారు. ఇవన్నియు రైత్వారీ గ్రామాదులు. జిల్లాకాంగ్రెస్ సంఘము వారిచే అచ్చొత్తించిన కరపత్రములు అన్ని గ్రామములలోను పంచిపెట్టబడెను.

వంకాయలవారి పల్లె, పురవర్ల క్రొత్తపల్లె, బొర్రెద్దగారిపల్లె, పుట్టా వారిపల్లె, బండమీద కమ్మపల్లి, మడిచెరువు, మదికొలవారిపల్లె, నేరబయలు, యెర్రవారి పాళెం, ముదుపుగుంట్ల ఇరబయలు సభకు 10 గ్రామముల (వెంకట్రైతులు) హాజరయిరి పెద్ద సభజరిగింది. సభ ఏర్పాట్లు పోపుమాప్రెడ్డిగారు, ఫారెస్టర్ (ఆఫీసరు) గార్లు, ధనికులు ఏర్పాటుచేసిరి. [illegible] అధ్యక్షత వహించిరి.

కా ప ర్

ఫోర్సు కొంచెం ఎక్కువ కూలీ ఇయ్యండి వాడిమటుకు.

ఆ ష్ లే

వల్లకాదు, నా ధర్మాన్ని అతిక్రమించను!

కా ప ర్

ఆ నేటివ్ వెధవని వెంటనే పడవ తెమ్మని చెప్పు. (కుర్రవాడు చైనా భాషలో చప్పట్లు కొడతాడు 'యూలీ యూలీ')

కు ర్ర వా డు

అమెరికన్ కెప్టెన్ మోసం చేశాడని ఆ కళాసు అంటాడు.

కా ప ర్

ఏమిటీ! మోసమా!! మా జాతిలో మోసమంటే ఏమిటో తెలియదా, బస్టార్డ్! (రివాల్వర్ తీసి బోటువాడివైపు గురిపెట్టి) మూడంకెలు చెప్పేలోగా బోటు తీసుకురావాలి ఇక్కడికి: ఒకటి!

కుర్రవాడు (కాపర్ దగ్గరికి పరుగెత్తి) వొద్దు—వొద్దు!

కాపర్ (కుర్రవాణ్ణి నెట్టివేస్తూ) అవతలికి నడు. ఒకటి.... రెండు!

కుర్రవాడు (పడవ కమ్మి పట్టుకుని వేలాడుతూ కాపర్‌ను వారించబోతాడు)

వొద్దు దొరా....వద్దు... వద్దు.

కా ప ర్

పిన్నుత్తింటావా నీవు? వెళ్ళిపోరా (కుర్రాణ్ణి నెట్టివేస్తాడు. వాడు నదిలో పడతాడు) నీకు బుద్ధి చెబుతాను.

కా ర్టీ లి యా (వొస్తుంది)

చాలా వేడిగా వుందండీ ఎండ!

కా ప ర్

ఎండ వేడి అబ్బ! ఈ వేడిమికి ఈనేటివ్ కుక్కల మెదడు కలిసిపోతున్నది (ఆవేశం తగ్గించుకుని) తెరలోపలికి పోదాం. ఎండ ఎక్కువగా ఉంది.

కా ర్టీ లి యా

ఏమిటది—ఎవరో మునుగుతున్నారు!

ఆ ష్ లే

వాడు నేటివ్‌లే. వాడు మునగడు. పూరికే తన్నుకుంటాడు.

కార్టీలియా

(గుండె మూసుకుపోయే కేకవేసి. అయ్యో వాణ్ణి పడవ మీదికి తీసుకురండి. నేటివ్ అయితే నేం మనలాంటివే వాడి ప్రాణాలు.

ఆ ష్ లే

చైనా వాడేలే!

కా ర్టీ లి యా

వాణ్ణి మనం రక్షించాలి. (లైఫ్‌బెల్టు తీస్తూ)

కా ప ర్ (ఆమెను వారిస్తూ)

కార్టీలియా! మంచీ చెడూ ఆలోచించు.

ఆ ష్ లే (విజయోత్సాహం)

బోటువాడు వొస్తున్నాడు. కుర్రాణ్ణి నీళ్ళల్లోంచి తియ్యడానికి.

కె ప్టె న్ (గోలవిని వస్తాడు)

ఏమిటది?

(కార్టీలియా లైఫ్ బెల్టు (Life Belt) పట్టుకుని వొళ్లుతెలియని ఆవేశంతో) కుర్రాణ్ణి పడవమీదికి తీసుకరండి!

కె ప్టె న్

ఆ లైఫ్‌బెల్టుమన కళాసుల కోసం. మన కోసం!

కా ర్టీ లి యా

అయితే కెప్టెన్‌గారూ—....!

కె ప్టె న్

మన పడవమీద ధర్మాన్ని మర్యాదను అతిక్రమించకూడదు. మర్యాద నతిక్రమిస్తే మరణమే దండన.

కార్టీలియా (సౌకుమార్యం చూపుతూ) నాకయినా అంతేనా కెప్టెన్?

కె ప్టె న్

అవును కార్టీలియా. కొంచెం వైన్ తీసికో—ఒక్క గుటక—(ఆమె చెయ్యి పుచ్చుకుని)

టిఫిన్ పుచ్చుకోడానికి పోదామా? (ఇద్దరూ నిష్క్రమిస్తారు)

ఆ ష్ లే

బోటువాడు సులభంగా వలలో పడ్డాడు. చూడు వాడిక్కడే ఉన్నాడు.

కా ప ర్

ఏమ్! అబోటు నిచ్చేసిన కష్టెయ్యరా!

(బోటువాడేదో చెబుతాడు) ఏమిటది? కుర్రాడికి గాయాలా? అష్‌లే అదిగో బోటు.

ఆ ష్ లే

చిత్తం, మంచిది వెళతాను (వెళ్ళుతాడు)

(కాపర్ క్షణం నిదానించి కూడావెడతాడు. కెప్టెన్ కార్టీలియా తిరిగి టిఫిన్ బల్లదగ్గర ఉంటారు.)

బ్రూ చ్ లే

(పొంగువలె పట్టలేని కోపముతో)

మట్టిబుర్ర! మట్టిబుర్ర! చవట! తన తెల్లజాతివాణ్ణి త్రోసిరాజని అష్‌లే చైనావాడికి అమ్ముకుంటున్నాడు

కె ప్టె న్

చైనాతో అమెరికా ప్రణయబాంధవ్యం!

బ్రూ చ్ లే

మనల్ని చూసి చైనావాళ్ళు నవ్వుతారు మన మొహాలమీదనే. విశ్వవిద్యాలయాలు కడతారు. అస్పత్రులు క్లబ్బులు నిర్మిస్తారు. మన నోటి దగ్గరకూడు లాక్కొంటారు. చైనాలో మన పరువు పోతుంది

(ప్రవేశము కాపర్)

కా ప ర్

ప్రత్యక్షంగా ఇప్పుడు కనిపిస్తూనే వుంది ఉదాహరణగా. బోటువాడి మీద రివాల్వర్ గురిపెడుతుంటే మనపడవలో పనిచేసే కుర్రాడు నాచెయ్యి పట్టుకొని అడ్డము వచ్చాడు.

కె ప్టె న్

నీచెయ్యి పట్టుకొన్నాడా? ఇక్కడికి లాక్కురా వాణ్ణి. (కాపర్ నిష్క్రమిస్తాడు కుర్రవాణ్ణి తీసుకురావడానికి)

కా ర్టీ లి యా

ఆచిన్నవాణ్ణి కొట్టకు కెప్టెన్. పాపం వాడు పడవ డెక్ మీద నుంచి నీళ్ళల్లో పడి దెబ్బతిన్నాడు. వాడిమూతి చిన్నది. ముద్దొస్తుంది. చక్కనివాడు.

కె ప్టె న్

కార్టీలియా (ప్రవేశము చైనాకుర్రాడు. కుర్రవాడు వేరే దుస్తులు వేసుకొంటాడు. తలకు కట్టు. కుంటుతూ నడక అంతా నిశ్శబ్దము)

బ్రూ చ్ లే

కెప్టెన్ వాడితో నన్ను మాట్లాడనియ్యి. నాకు కావలసినంత అనుభవము ఉంది.

కె ప్టె న్

నిజముగానే.

బ్రూ చ్ లే స తి

నువ్వు మహాపరాధము చేశావు కుర్రాడా?

కు ర్రా డు

అవును దొరసానమ్మా.

బ్రూ చ్ లే స తి

నీ దొరకు ఎదురు తిరిగావు.

కు ర్రా డు.

అవును దొరసానమ్మ తల్లీ.

బ్రూ చ్ లే స తి

ఏసునాథుణ్ణి ప్రార్థించు.

కు ర్రా డు

ఓ ఫెముడా! పెభువా! ప్రతిదినము మాకు తినుటకు రొట్టి నిమ్ము. మాతప్పులు మన్నింపడి!

కె ప్టె న్

ఉండు. మాతప్పులు క్షమించుము.

చీనా ...

రచ...

ప్రిపిర...

అను...

శ్రీ కృత్తి...

(నవ్యసాహి...

పా...

★ తెల్లవాళ్లు

కెప్టెన్—'చీనన్' తుపాకీ పడవ...

లెఫ్టనంట్ కాపర్

బ్రూచ్‌లే అతని భార్య, కుమార్తె...

అష్‌లే—అమెరికా కంపెనీ ఏజం...

మిషనరీ, బోటువాడు, నావికులు...

అమెరికన్ పత్రికా విలేఖరి

ప్రయాణీకుడు, అతని భార్య

★ చీనా వాళ్లు

డాయిన్—జమీందారు

తాయ్‌లీ—ధనిక వ్యాపారి

ఛీ—బోటువాడు, భార్య, కుమార్తె...

ఫీ—కళాసుల యూనియన్ చైర్...

విద్యార్థి—డాయిన్ తరపున దొర...

ముగ్గురు కళాసులు, ఒక మునస...

రెండో కళాసు భార్య, కొడుకు

అమా—తెల్లవాళ్లకు తార్పుడుకత్తె...

హూషాంగ్—చైనా జాతీయ సనా...

రేడియో స్టేషన్ కొలిమి కూలీ

తెల్లవారి పడవమీద పనిచేసే కు...

పోలీసు, ఊరివాళ్లు

కు ...

అవును దొరా.

బ్రూ చ్...

కాపర్ దొరగారి క్షమాపణ...

కు ర్రా డు...

నేను దుర్మార్గుణ్ణి....క్షమించ...

(కాపర్ చెయ్యిపట్ట...

కె...

ఇంకెప్పుడూ తప్పు చెయ్య...

బ్రూ చ్...

క్షణం ఉండు. కెప్టెన్ నువ...

వాడు మంచిపిల్లాడు కనక నోరు తి...

కె...

వాణ్ణి ఊరికే బుజ్జగించకు (...

బ్రూ చ్...

నువ్వు తినరాదూ తియ్యని...

తిను. నీ కిష్టం. నువ్వు తినకపోయి...

దువుగాని (బ్రౌనింగ్ కావ్యంకింద...

...ోదనం

...ఖిత:

...హూకోవ్

...వదం:

...సతీర్థులు

...్య పరిషత్తు)

...త్రలు

...త్త కార్టీలియా—ఫ్రెంచి వ్యాపారులు

...్శి!

...మన్, వాడి భార్య

...లో ఇంగ్లీషు మాట్లాడుతాడు

... కళాసు

...్రవాడు

...్రాడు

... లే స తి

...య.

...(కాపర్‌తో)

...ండి. తప్పుదొరా!

...కొని ముద్దెట్టుకొని)

...ప్టెన్

... పో,

... లే స తి

...్వ అగస్టైయిన్ భక్తుడివలె వున్నావే.

...య్యపడడానికి కొత్త చిరుతిండి పెట్టు.

...ప్టెన్

...కుర్రాడు నిష్క్రమిస్తాడు)

... లే స తి

...ప్పరమెంట్లు నీ జేబులో పోశాను.

...నా చిన్న పిల్లాడు కనిపిస్తే పెడు...

...ప్పరమెంట్లు పెడుతుంది) ఈ చైనా...

పిల్లలు ముద్దుగా వుంటారు కెప్టెన్! అసలు నువ్వు మతగురువు కావలసింది.

బ్రూచ్‌లే (తన తువ్వాలా తీసుకొని)

అందుకు బదులు సోల్జరయి నాను. నేను బయలుదేరాలి.

కె ప్టె న్

ఎక్కడికి?

బ్రూ చ్ లే (ఈసడింపుగా)

అష్‌లే పని తల్లకిందులు చెయ్యడానికి. తాయ్‌లీకి అమ్మగలనని అనుకొంటున్నాడు. బాంకీలోంచి డబ్బు తెచ్చుకోలేడు తాయ్‌లీ. వాడు గోడతో చీకొంటున్నాడు. అష్‌లేకు తెలీదు తనెవరితో వ్యవహరిస్తున్నదీని. (వెడతాడు)

కా ర్టీ లి యా (విజయోత్సాహంతో)

నాన్నా నాకు తెలుసు. పందెం. నా కిమోనా నాకు వస్తుంది.

కె ప్టె న్ (కాపర్‌తో)

కట్టర్ ఏదీ?

కా ప ర్

నేను చూస్తా లెండి. (వంతెనమీదికి వెళతాడు)

కా ప ర్ (వంతెనమీద కళ్ళజోడు తియ్యకుండా) సగం దూరములో వున్నాడు. కట్టర్ అష్‌లే నదీ తీరానికి చేరుకుంటున్నాడు. ఇప్పుడే.

కె ప్టె న్ (చేతిలో విస్కీతో)

ఎక్కడా?

కా ప ర్ (ఇంకా చూస్తూ)

రేడియో స్టేషన్‌వైపు వెడుతున్నాడు. బాబోయ్ చూడు అక్కడ.

కె ప్టె న్

(గ్లాసు అందుకొని గ్లాసులోంచి చూస్తాడు) ఏమిటది (గ్లాసు కిందపెట్టి, కళ్ళజోడు పెట్టుకొని భరించలేని అసహాయ సూచన స్వరంలో కోపంతో) దేవుడా—ఈ అష్‌లే నీచుడు!!

మూడో రంగము

స్థలం: రేడియో స్టేషను పక్కనున్న పడవలరేవు ప్లాట్‌ఫారం. సమయం: మధ్యాహ్నం. బస్తాలు ఎత్తుగా పేర్చబడివున్నాయి. బస్తాల నీడల్లో కూలీలు పండుకొన్నారు. ఒక కళాసు రేవుపొడ్డున పాతబోటు తలకిందుచేసి రంగు పూస్తున్నాడు.

అ మా (నదికేసి చూస్తూ)

'ఛీ' పెంకిమనిషి. వాడిదేనా ఆపడవ?

మొ ద టి క ళా సు

ఎక్కడ?

అ మా

తెల్లవాళ్ళ తుపాకీ పడవ దగ్గిర.

మొ ద టి క ళా సు

నీ చూపు బాగా అనుతుందమ్మా.

రెం డ వ క ళా సు

అవును వాడిదే ఆ పడవ.

అ మా

'ఛీ' ఇలాగే వస్తున్నాడు.

మొ ద టి క ళా సు

ఎందుకు? వాడితో ఏం పని?

రెం డో క ళా సు

కెప్టెన్‌గారిని చూడబోతావా అమ్మీ?

అ మా

తెల్లదొరలకు ముసలమ్మ లెందుకు బాబూ? పడుచుపిల్లల్ని అప్పగిస్తుంటాను.

రెం డో క ళా సు

బాగా డబ్బిస్తారేం?

మొ ద టి క ళా సు

ఒక రాత్రికి ఒక 'డయాంగ్'. వచ్చిన కుర్రది అందగత్తె అయితే సులభమైన నౌకరీ, పడవమీద పని చెయ్యక్కర్లేదు.

అ మా (బెంగగా)

ఒక 'డయాంగ్' ఇరవై కాపర్లు దొరలిస్తారు మా అమ్మాయిలకు. కష్టపడి కూలీచెయ్యడం కన్న అదే నయము.

మొ: క ళా సు (ఆమెను పరీక్షగా చూస్తూ)

'ఛీ' కూతుర్ని బేరం పెట్టింది, నువ్వేనామా?

అ మా (తల ఊపుతూ)

ఆ పనుముదానికి 'పదిడయాంగు' లు ఇప్పుకోలేడు.

రెం డో క ళా సు

నువ్వెంత ఇస్తావు?

అ మా

మూడు డయాంగులు.

మొ ద టి క ళా సు

మూడు! పదేళ్ళల్లో అంతకంటె ఎక్కువ విలువయిన పాలు తాగింది.

రెం డో క ళా సు

ఓ ముసిలి ముండా? వాళ్లు పదిహేను రోజులకు మూడు డయాంగులు చెల్లిస్తారు.

అ మా

వాళ్లు అలా చేస్తే నేను ఆ పిల్లకి పది డయాంగులు ఇస్తాను. రోజులు గడపడం కష్టంగా వుంది ప్రస్తుతం. పైగా కరువు. జనానికి డబ్బులేదు. ఎంతకయినా ఆశించి పిల్లల్ని పంపిస్తారు దొరల దగ్గరికి!!

మొ ద టి క ళా సు

ఇంకే పడుచుదాన్ని బేరమాడి, 'ఛీ' పిల్లని వదిలెయ్యి.

అ మా

'ఛీ' కూతురు గొంతు సన్నగా ఉంటుంది. చక్కగా హాయిగా పాడుతుంది. నీకంటె నాకు ఎక్కువ తెలుసు ఈ వ్యాపారం.

రెం డో క ళా సు

'ఛీ'కి కూడా ఎక్కువ తెలుసు. వాడసలే ఉక్కులాంటివాడు. పట్టుదల హెచ్చు. తన కూతుర్ని దొరలకు పంపడు.

అ మా

పెళ్లాం పిల్లల్ని పోషించుకోలేక అవస్థపడుతున్నాడు. తిండిలేక గంజిలేక అల్లాడిపోతున్నాడు.

కొ లి మి కూ లీ

వాడితల పగలగొడితే....?

మొ ద టి క ళా సు

ఇంకోతల మొలుచుకొస్తుంది.

కొ లి మి కూ లీ

అతలకూడా నరికేస్తే సరి.

మొదటి కళాసు (తుపాకీ పడవమున్కాని చూపిస్తూ)

తుపాకులైతే? నరకడము కూలీ విసర్జించడం వాళ్ళకు బాగా తెలుసు. తెల్లవాళ్ళతలలు ఎగిరిపోవడము భూమిమీద ఎక్కడన్నా చూశావా?

కొ లి మి కూ లీ

నిక్షేపంగా వుంటాయి వాళ్ళతలలు.

మొ ద టి క ళా సు

ఎక్కడ!

కొ లి మి కూ లీ

(చేతిలో బస్తావుండడం వల్ల గడ్డం వణుకుతుంది) అదుగో అక్కడ.

రెం డో క ళా సు

పెకింగ్ నగరములో.

కొ లి మి కూ లీ

ఇంకాపైన.

మొ ద టి క ళా సు

మనకూలీలగతి అంతరిదీ వకటే. రెక్కలాడితే డొక్కలాడతవి.

(పత్రికా విలేఖరి రేడియోస్టేషన్‌లోంచి ఇవతలకు వస్తాడు. మెట్లుదిగి ఎండకు చిరాకుపడుతూ, బోటువాడు పరుగెత్తుకొస్తాడు.)

ఆగస్టు 21 రైల్వే కార్మిక దినోత్సవం!

జులై 19, 20, 21 తేదీలలో బొంబాయిలో అ.భా రైల్వేమెన్సు ఫెడరేషను జనరల్ కౌన్సిల్ మీటింగు జమ్నాదాస్ మెహతాగారి అధ్యక్షతను జరిగింది. 19 వ తేదీ బొంబాయిలోని వివిధ రైల్వేకార్మికుల సంఘాలు కలసి బ్రహ్మాండమైన ఊరేగింపు ఏర్పాటు చేసాయి. దానిలో షుమారు 15 వేల మంది పాల్గొన్నారు. వాటిలో బి. బి. టి. రైల్వే కార్మికుల యూనియన్. జి. ఐ. పి. రైల్వే కార్మికుల యూనియను. బి.బి.సి. రైల్వేకార్మికుల యూనియన్లు పాల్గొన్నాయి. సాయంకాలము ఆజాద్ మైదానంలో జరిగిన సభకు 20 వేల మందికి పైగా రైల్వేకార్మికులు వచ్చారు. ఈసభలో రైల్వేకార్మికుల కష్టాలను గురించి. ఎన్. యం. జోషి జమ్నాదాస్ మెహతా. ఖేడ్గికర్. మిరాజ్‌కర్. ఎం. ఏ. ఖాన్ వగైరా కార్మికనాయకులు మాట్లాడారు. కాంగార్ మైదానంలో జరిగిన మీటింగులో 15 వేల మంది పాల్గొన్నారు. ఖద్గికర్. జోగ్లేకర్. రణదేవ్ వగైరా కామ్రేడ్స్ ఉపన్యసించారు.

20 వ తేదీని రైల్వే ఫెడరేషను ప్రతినిధులు రైల్వే బోర్డువారితో కలసి మాట్లాడారు. రైల్వేబోర్డు సెలవులు వినియోగించుకోటము విషయంలోనూ, ప్యాసులగురించియు. తగాదాల పరిష్కారం కొరకు సంయుక్తస్థాయి సంఘాన్ని నియమించుటలోను కార్మికుల కోర్కెలను కొంతవరకు అంగీకరించింది. కాని ప్రధానమైన ప్రావిడెంటుఫండు విషయమై అంగీకరించలేదు. ఇప్పుడు రైల్వేకార్మికులలో నూటికి 65 మందికి ప్రావిడెంటు ఫండ్ సౌకర్యములు లభ్యమగుటలేదు.

21 వ తేదీని జరిగిన జనరల్ కౌన్సిల్ మీటింగులో ప్రావిడెంటు ఫండువిషయమై రైల్వే బోర్డుచూపిన వైఖరికి అసమ్మతి తెలుపుతూ తీర్మానించబడింది. అఖిలభారత రైల్వే ఫెడరేషన్ నాయకత్వం క్రింద రైల్వే కార్మికులందరు యీ న్యాయమైన హక్కుకై ఆందోళన కావించాలని హెచ్చరించబడెను. అందుకై యీ దిగువ కార్యక్రమం యివ్వబడింది.

1. ఒక్కొక్క రాష్ట్రంలో వున్న వివిధ యూనియన్లు కలసి ఒక జాయింటు కమిటీని నియమించాలి.

2. వివిధ స్థలాల్లో సభలు, ఊరేగింపులు, ప్రదర్శనాలు ఏర్పాటు చేయాలి.

3. ఉపన్యాసాలు. పత్రికలలో వ్యాసాలద్వారా ఆందోళన గావించాలి.

4. ఆగష్టు 21 వ తేదీ భారత దేశమంతటా రైల్వే కార్మికుల హక్కులను బలపరుస్తూ సభలు జరపాలి.

ఇండియా ప్రభుత్వం కార్మికుల కోర్కెలను అంగీకరించక పోయినను లేక సెప్టెంబరు నెలాఖరుకు జవాబు యివ్వక పోయినను ఫెడరేషను వెంటనే లాహోరులో సమావేశమయి. అనుసరించ వలసిన విధానము నిర్ణయించ వలెనని తీర్మానించ బడెను.

ఎం. యస్. ఎం. రైల్వే కార్మిక యూనియన్ మహాసభ

మిరాజ్‌లో జులయి 23 వ తేదీని పై యూనియన్ 13 వ మహాసభ ఫెడరేషను కార్యదర్శి గురుస్వామిగారి అధ్యక్షతను జరిగింది. ఆహ్వాన సంఘాధ్యక్షుడు కామ్రేడ్ వామన్ గోపాల్‌గారి ఉపన్యాసానంతరము గురుస్వామిగారు రైల్వేబోర్డు నిర్ణయాలను తెలియజేసారు. కార్మిక తగాదాల విషయమై మద్రాసు ప్రభుత్వం గావించిన సూచనలు బాగున్నవని చెప్పారు. ప్రావిడెంటు ఫండు సౌకర్యాలు కార్మికులందరికి వుండాలనీ, న్యాయమైన యీ కోరికను ప్రభుత్వ మంగీకరించాలన్నారు.

మహాసభ 1938-39 లెక్కలను ఆమోదించి నూతన సంవత్సరానికి క్రిందివారిని యూనియన్ ఉద్యోగులుగా ఎన్నుకొంది.

ప్రెసిడెంటు: యన్. గురుస్వామి
వైసు ప్రెసిడెంట్లు: ఎం. పున్నారెడ్డి.
జె. డి. ఫ్రాన్సిస్
జనరల్ కార్యదర్శి: జి. కృష్ణమూర్తి.ఎం.ఎల్.ఏ.
కోశాధికారి: సి. వెంకటాచలపతి.

రైల్వేబోర్డువారికి, రైల్వేమెన్స్ ఫెడరేషనుకు మధ్యజరిగిన ఒడంబడికను అనుసరించి, యూనియన్ నిబంధనలు చేయుటానికి ఆయువారాలకు జనరల్‌బాడీ మీటింగు పిలువాలని తీర్మానించ బడింది.

కాకినాడ బి. ఓ. సి. పనివారల సంఘము

కాకినాడ బర్మాషెల్ ఆయిల్ కర్పోరేషన్ అండ్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీలో షుమారు 224 గురు కార్మికులు పని చేస్తున్నారు.

వీరిని సంఘంగా చేర్చ కాకినాడ కాంగ్రెసు సోషలిస్టు పార్టీ నిశ్చయించింది. జూన్ మాసములో 15 వ



తేదీనుండి సభలు ప్రారంభించ బడ్డాయి. వెంటనే కొందరు కార్మికులు కలసి సంఘము నేర్పరచారు. అప్పటినుండి రోజూఉదయం కార్మికులు పనిలోకి వెళ్ళేముందు 15 నిముషాలు సభలు జరుపబడ్డాయి. సభలు ప్రారంభించ బడ్డప్పటినుండీ కంపెనీ టైముకు ఒక అరగంటకు ముందే సభాస్థలానికి వచ్చి కార్మికులు కూర్చుంటున్నారు. ఒకమాసం గడిచింది. తరువాత ప్రభుత్వ సి. ఐ. డి.లు గ్రహించారు. షార్టుహాండు రిపోర్టరుతో రావడం మొదలెట్టారు. మొత్తం 50 సభలు జరుప బడ్డాయి. కామ్రేడ్స్ కొరపాటి పట్టాభిరామయ్య. పర్వతనేని వెంకటేశ్వరరావు. పి. వి. కృష్ణారావు. పాలెపు సత్యనారాయణశర్మ. మనీలాల్ ముఖర్జీ. కె. కామేశ్వరశాస్త్రి. యస్. శ్రీనివాసరావు. పి. జగదాంబగార్లు యీ సభల్లో ఉపన్యసించే వారు. సభల్లో కార్మికులంతా పాల్గొన్నారు.

యజమానుల. సి. ఐ. డి లు. చేసిన బెదరింపులకు కార్మికులు చలించలేదు. అన్నింటికి ధైర్యంగా నిలబడ్డారు. దుష్ప్రచారాలకు లొంగలేదు. కంపెనీ యీ యెత్తులన్నింటినీ బాగా అర్థం చేసుకున్నారు. 3-8-39 వ తేదీకి 180 మంది సంఘంలో చేరారు.

3-8-39 వ తేదీ పనివారల సాధారణ సమావేశము జరిగింది. కంపెనీ కొందరు యేజెంట్లను పంపింది కాని వారు బయటికి పంపబడారు. సంఘాన్ని జిల్లా ట్రేడ్సుయూనియన్ కౌన్సిలుకు అనుబంధపరచటానికి తీర్మానించబడింది. దిగ్భాయ్ సమ్మెపట్ల సానుభూతి తెలియచేయబడింది. కార్మికబిల్లును కార్మికసంఘాలకు అభిప్రాయానికై పంపాలనీ తీర్మానించ బడింది. కామ్రేడ్ సి. వి. కృష్ణారావుగారు అధ్యక్షులుగను, శ్రీ కె. శేషగిరిరావుగారు బార్. ఎట్ లా. ఉపాధ్యక్షులుగను, కామ్రేడ్ పర్వతనేని వెంకటేశ్వరరావు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి.

తెనాలి

ప్రెస్‌వర్కర్సు యూనియన్ 3 వ వార్షికోత్సవము.

30-7-39 వ తేదీ మధ్యాహ్నము 4 గంటలకు పై వార్షికోత్సవము సదరు యూనియన్ కార్యాలయములో కామ్రేడ్. యం. మల్లికార్జునరెడ్డి (ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్ సహాయ కార్యదర్శిగారి అధ్యక్షతను జరిగెను. కామ్రేడ్. పోలేపెద్ది నరసింహమూర్తిగారు జాతీయ, ఎర్రజండాలను ఎగురవేసిరి. ఈ పతాకముల క్రిందనే మనరాజకీయ, ఆర్థిక పోరాటములను సాగించాలని చెప్పిరి. కామ్రేడ్ కాకుమాను సుబ్బారావుగారు సభాప్రారంభము గావించుచూ యూనియన్ సభ్యులు ఐకమత్యము కలిగి సంఘమును బలవత్తరము గావించి జాతీయ పోరాటమునకు ఎప్పటికప్పుడు సిద్ధముగా వుండవలెనని చెప్పిరి.

అధ్యక్షులు పనివారిలో ఐకమత్యమూ, విద్యావిజ్ఞానములు అవసరమనియు వారి వారి కనీసపు హక్కుల కొరకు దిన దినము ఎదుర్కొనుటకు పనివారు సిద్ధముగా వుండవలెననియు, "ఆంధ్రప్రభ" సమ్మెను గురించియు, కార్మిక శాసనమును గురించియు, బెంగాలు, పంజాబు, రాజకీయ ఖైదీలను గురించియు చక్కగా వుపన్యసించిరి. తరువాత కార్యదర్శిగారిచే సాంవత్సరిక నివేదిక చదువబడి అంగీకరించబడెను.

తీర్మానములు

వెంటనే మద్రాస్ ట్రేడ్‌యూనియన్‌వారి సలహాలతో కార్మిక శాసనం చేయాలని ప్రభుత్వమును కోరుచూ రాష్ట్ర యూనియన్ సభ్యులుగా చేరమని ప్రెస్ వర్కర్సును కోరుట. జులై 9 వ తేదీని సభలలో పాల్గొనిన వారిమీద శిక్షణాచర్య తీసుకొనుట జాతీయ పోరాటమున్కు హానికరము గనుక తీసుకొనరాదని, రాష్ట్ర. అ. భా. కాం. సంఘములను కోరుచూ ఎచ్చటనైనను సమ్మె జరుగునప్పుడు ప్రతియూనియన్ సభ్యుడు జీతమును బట్టి కొంత కోటా ఇచ్చునట్లు తీర్మానించవలసినదిగా రాష్ట్ర యూనియన్ వారిని కోరుచూ తీర్మానములు గావించబడెను.

తరువాత ఈ క్రిందివారిని కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకొనిరి. అక్కుల నరసింహారావుగారు. అధ్యక్షులు. కంచి నారాయణస్వామిగారు కార్యదర్శి. మాదాసు కోటయ్య. మండా వెంకటరత్నం. డి.కబీరు. పి. పానకాలు. కల్లూరి నరసయ్య. ఉగ్గం నాగేశ్వరరావు. చిలమకుర్తి లక్ష్మయ్య. ముత్తేవి మాధవాచార్య. జంపని వేరయ్యగార్లు సభ్యులు. ఇంకా అవసరమైన వారిని కార్యనిర్వాహక వర్గంలో చేర్చుకొనుటకు పైవారికి అధికారమివ్వట మైనది. సాయంకాలం ఊరేగింపు బహిరంగ సభ జరుపబడెను.

రాజయ్యపేట అగ్రహారం రైతుల దీనావస్థ

జమీందారీ బిల్లు ఈనాం రైతులకు కూడా వర్తింప జేయాలి

ఉత్తర విశాఖపట్నంజిల్లా రైతుసంఘముచే నియమించబడిన ఉపసంఘ సభ్యులు శ్రీ నంబూరి నారాయణరాజు, గేదెల సూరపునాయుడు, కర్నాయుని చిరంజీవి నాయుడు, యన్. నరసింహామూర్తిగారలు రాజయ్యపేట అగ్రహారం రైతుల స్థితినిగురించి సాక్షము తీసుకొని, నివేదికను సమర్పించగా, జిల్లా రైతుసంఘ కార్యవర్గమువారు దానిని ఆమోదించిరి. నివేదికలో యీ క్రిందివి ప్రధాన భాగములు:-

రాజయ్యపేట అగ్రహారం పాలకొండ తాలూకాలోనిది. ఇది ఫ్రీ సెటిలుమెంటు యినామని చెప్పుచున్నారు. ¾ వంతు సాగుచేయుచున్న రైతులకు గలదు. ఈ గ్రామభూములు సర్వేకాలేదు. సగమునకు పై భూభాగము కందారాం (సమీపగ్రామ) రైతులు సాగుచేయుచున్నారు. అగ్రహారం జనాభా షుమారు 500 లు. పల్లెయగుటచే యిచట సౌకర్యము లేమియు లేవు. కర్షకవర్గమునకు పీడితవర్గమగు భూస్వాములే గ్రామయజమానులైయుండుటచేతనో, లేక మరి యే కారముచేతనోగాని యిచట ప్రజోపయోగమగు పంచాయితీబోర్డు, పరపతి సంఘము మున్నగునవిలేవు. ఒక ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాల నామ మాత్రంగా యుంది.

ఇనాందారులు—కొలపాత్రలు

రాజయ్యపేట యీనాందారులు కొందరు వేరుశనగ వర్తకము చేయుచుందురు. వీరు యితరత్రా కొనిన వేరుశనగ గాక రైతులవద్దనుండి పంటరూపకముగను ధనరూపకముగను కూడ శిస్తు వసూలుచేయుచుందురు. పంటరూపకముగ యిచ్చు మొత్తము వారు ధనము క్రింద లెక్కజూచుటకు రైతులకు కొంతనష్టము కలుగుచున్నది.

బజారు కొలతలకును, రైతులు శిస్తుక్రింద యినాందారులకు చెల్లించే పంట కొలతలకును సగము వ్యత్యాసముగలదని ఋజువగుచున్నది. 4 మానికలు (అడ్డలు) కుంచముతో సమానము. అటుల గాక యిచట వీరు కొలిపించుకునేది 8 మానికలు (అడ్డలు) కుంచమని స్పష్టపడిన విషయము. యినాందారులలో ఒకరుబాధ్యతగల గ్రామోద్యోగి అయియుండికూడను యిట్టి అక్రమమును జరిగించుచున్నారంటే చాలా విషాదమును కలిగించక మానదు.

ఇట్టి అక్రమపు కొలతలకు గురిగాకుండా బజారులో పంటనమ్మి శిస్తుకట్టుటకు రైతులకు యినాందారులు అవకాశమీయక, దగ్గరనుండియే పంటను పొలమునుండి కొట్లులకు పట్టించుకు వెళ్లెదరు. ఇందుచే రైతులకు గత్యంతరములేదు.

అత్యధిక శిస్తులు-నిర్బంధ సేద్యము.

ఈ యినాం భూములు ఒకప్పుడు వీసం 1కి రూ. 6 నుండి రూ. 10 వరకుమాత్రమే శిస్తురేటులు కలిగియుండెడివి. దరిమిలా వీసం 1కి రూ. 25 నుండి రూ. 60 వరకు శిస్తులు పెరిగినవి. అన్ని యినాంభూములకు శిస్తురేటు సమమైనదికాదు. కాస్త గట్టిగా అధికారులతో తగాయించగల యినాందారుని భూముల దొకరేటు; నెమ్మదిగా ఆన్యస్థలంలో యుండు యినాందారుని భూముల దొకరేటు: 'నోరు గలవానిదే రాజ్యం' అన్నట్లు యిచట సరిపోయినది.

ఇనాందారులు రైతులచే సేద్యం నిర్బంధముగా కూడ చేయించుచున్నారు. రైతు తనకు కష్టమై భూమిని విడచుకొనుటకు యిష్టపడినను భూమిని విడిచిపోవుటకు వీలులేని పరిస్థితులు కల్పించుచున్నారు. భూములను విడచిపెడతానని రైతు అనినయెడల కొంత వసూలు ఇచ్చిననూ పూర్వపు బకాయిశిస్తులు యీపత్తు వసూలుచేస్తామంటారు. ఈ భయమువలన రైతులు భూములను విడువలేక తినుటకైన లేని కారణమున సేద్యముచేయలేక బాధపడుచుండుట వాస్తవము. ఇతరత్రా ఆధారములేక కూలికైనా పోలేక తన సనాతన వృత్తియగు వ్యవసాయమే చేసుకొనుచు గంజితోనైన కాలముగడుప నుత్సహించు రైతును భూమినుండి పొమ్మనుటయు గలదు.

కూలియే జీవనాధారము.

శిస్తులకైనను పంట చాలని కారణమున రైతులు కూలినాలి చేసుకొని తమ కుటుంబములను పోషించుకొనుచున్నారు. యేడాదిపొడుగున రెండు విధముల కష్టించి తుదకు భూస్వామికి సంపూర్తిగా శిస్తు అయినను చెల్లించుకొనలేనంతటి దౌర్భాగ్యం రైతుకు పట్టినది. పోనీ, వ్యవసాయం వద్దయ్యా, నన్ను విడచిపుచ్చు నేను కూలిమీదనే జీవిస్తాను, మీ భూములు పుచ్చుకోండి. అంటే యీ ఆర్తుని ఆలాపములాలించువారెవరు? బకాయీల భారము ప్రయోగింప నుద్యుక్తులైన యినాందారే గదా, వీరికి శరణ్యము.

గోగ్రాస భూములు—నౌకరీ మాన్యములు.

గ్రామముతోపాటు గ్రామ సౌభాగ్యమునకై గోగ్రాస భూములు, నౌఖరీ మాన్యములు యేర్పడినవి. గోగ్రాస భూములుదరిమిలాను యినాందారులు పంచుకొనిరనియు అందుచే గోగ్రాసమునకై గోష్పాదమంతైన భూమి లేదని రైతుల సాక్ష్యము. దీనిచే పశువుల సంరక్షణ రైతులకు కష్టమగుచున్నది. పుంతలుకూడ కొంత వరకు ఆక్రమింపబడినవి.

నౌకరీలకై పూర్వము యొసంగబడిన కమ్మరి. చాకలి. మంగలి. వగైరా మాన్యములు యీ యినాందారులు ఆక్రమించినటుల రూఢిగా తెలియుచున్నది. ఒకపుడు నౌకరీలకై యొసగబడిన యీ మాన్యములు యినాందారులు ఆక్రమించి విక్రయించుట చాలా అన్యాయము. ఇనాందారులు మాన్యములు తీసికొనినను గ్రామమునంటికొని నౌఖరులు మాత్రము నౌఖరీలుచేయుట తప్పలేదు. కొందరు మాన్యములు నౌఖరులకే క్రయమున కిచ్చినారు. ఒకడు నౌఖరీ మాన్యం (కంసాలి మాన్యం)ను క్రయముపొంది సదరు క్రయమునకు పత్రము వారికి వ్రాసియిచ్చినట్టును, ఆ పత్రము శా॥ వడ్డీక్రింద వారికి నౌఖరీ చేయుచున్నటులను చెప్పెను.

రైతుల అత్యవసర కనీసపు కోర్కెలు.

రైతులు యీక్రింది సంస్కరణలను వెన్వెంటనే చేయించగలందులకు కోరుచున్నారు.

1. ఇనాందారులు వాడుచున్న అక్రమపు కొలతపాత్రలను ఆపుజేసి క్రమమైన పాత్రలతో రైతుల పంటలను కొలిపించుకొనుట

2. రైతు తనయొక్క పంటను అమ్ముకొనుటకు స్వతంత్రుడై యుండుట

3. రైతులచే నిర్బంధముగా సేద్యము చేయించుకొనకుండుట

4. శిస్తులకొరకు యెట్టి క్రమమయినచర్యయు లేకయే రైతుల బంతీ దిక్కులు స్వయంవేలం వేయించకుండుట

5. ముజరాలో పక్షపాత దృష్టితో హెచ్చు తగ్గులు లేకుండుట

6. వసూలుచేసిన శిస్తులకు, ముజరాలకు క్రమమైన రసీదులిచ్చుట

7. నౌఖరీ మాన్యములకు నీరు క్రమముగా రానిచ్చుట

8. గ్రామోద్యోగి తన ఉద్యోగవిధులను నిర్వర్తించుటకు పగటిలో సగభాగమైన గ్రామమందుండుట

9. గ్రామములోగల కక్షలు నిర్మూలించి ఐక్యపరచుట

10. ఇనాందారులు రైతుసంఘమును గుర్తించుట

11. నిర్బంధ వెట్టినౌఖరీ లేకుండుట

12. జలాశయములు సకాలములో మరమ్మతులు చేయించుట

13. తగిన కారణములేకయే రైతులను భూమి నుండి తప్పించకుండుట

14. గోగ్రాసము నేర్పరుచుట, పుంతలు యథాస్థితి నుంచుట

15. నౌఖరీ మాన్యములు యథాపూర్వము నౌఖర్లకు యిప్పించుట; యివి గ్రామసముదాయిక భూముల క్రింద ప్రకటించుట

16. గ్రామసౌభాగ్యమునకై అన్నివిధముల యినాందార్లు కృషిచేయుట

17. ఇనాందారులు, గ్రామోద్యోగులు, అనధికార అక్రమచర్యలు చేయకుండచేయుట

18. పరపతి సౌకర్యములు కలుగజేయుట

19. జమీన్ రైతుల ఉపయోగార్థం త్వరలో ప్రవేశపెట్టబోయే బిల్లులోని సౌకర్యములైనను కనీసము యినాం రైతులు కూడ పొందకలుగుటకును, సదరు బిల్లు అగ్రహారములకు కూడ వర్తింపనటుల కాంగ్రెసు మంత్రాంగము శాసించుట

20. ప్రస్తుత క్లిష్టపరిస్థితులనుండి యినాం రైతులను సంరక్షించుటకుగాను మద్రాసు ప్రభుత్వము వెంటనే ఒక జి. ఓ. ప్రకటించుట మున్నగునవి.

కాబట్టి రాష్ట్ర కాంగ్రెసు సంఘములు రాష్ట్ర ప్రభుత్వము, జిల్లా ఉద్యోగులు యినాందారులు రైతులమధ్య సామరస్యముకల్పించి అక్రమముల వెంటనే తొలగించి యినాం రైతులకు రక్షణ చేయగలందులకు కోరుచున్నాము.

"శెట్టిపల్లి" స్మారక గ్రంథ నిధి

ఆచార్య రంగాగారి విజ్ఞప్తి

మన శెట్టిపల్లి మరణించెనని రంగూను నుండి చిగుటతోడనే కళ్ళవెంట నీరు పెట్టుకుంటూ గౌతు లచ్చన్న చెప్పుతుంటే నమ్మలేకపోతిని ఇంకను నా హృదయము కుదుటపడలేదు. ఇంకాకొన్నాళ్లు గడచిన గాని శెట్టిపల్లిలేని యీ లోకమున యెటుల రైతు కార్మిక కృషి జరుపుదునో ఊహించుకోజాలను.

చిన్నవాడు, పాలుగారు భావాలవిద్య, కానేలాంటి ఆనందమును పొందకుండగనే అందరికి యెంతో ఆనందము కలిగించెడివాడు, వ్రాసెదను మరోమారు, తనివితీర ఆయనగురించి వ్రాయగలనా చెప్పగలనా? నాకెదో గొప్పదెబ్బ తగిలినట్లు ఆలోచన ఆగిపోవు చున్నది. ఇక శెట్టిపల్లిని చూడలేననే తలంపు బహు బాధ కల్గిస్తూ యున్నది.

అయినా ప్రపంచ వ్యవహారము మానగలనా? యేమి చేతాము మన శెట్టిపల్లి భావాలతో? పరుగులెత్తవలసినదే? అతడి భావాలతో తన్మయత్త మొందుటయేగాక నూతన చైతన్యమును పొందాలసినదే? చాలదు? అతడు చెప్మనట్లు చేతాము, కష్టించమన్నట్లు కష్టించుతాము, సేవించినట్లు సేవించుతాము? ప్రాణాలు శక్తిసామర్థ్యాలు ధారపోయమన్నట్లు ధారపోతాము. ఆయనకు కావలసినది రైతు కార్మిక రాజ్యము? అదియే మనకును కావలెను!! ఆరరాదన్నాడు యీ అగ్నిజ్వాలలు: ఆరకుండ ఉంచుతాము? అణగరాదన్నాడు మన విజయ ఘోషలు!! అణగనిస్తామా మరి!! జయభేరి మ్రోగించన్నాడాతడు!! రైతు కార్మిక రాజ్యస్థాపనచేసి "జయభేరి" మ్రోగించుదాము!!

ఇంత చెయాలంటే శెట్టిపల్లి భావాలన్నిటిని చేర్చుకోవాలికదా? ఆయన వ్రాతలన్ని సేకరించి, జాగ్రత్తగా కూర్చి, ప్రేమతో ప్రకటించుకోవలెనుగదా!! "విద్యార్థి" "ఆకలి మంటలు" "అంబులపొది" "వీరనారీ తారాగణము" ఆపైని "రైతుగీతాలు" నేనింతవరకు యెరిగి యున్న పుస్తకాలు వ్రాతలు. మరియింకా యెన్నికలవో? వాటినికలవారు, యెరుగున్నవారు, త్వరలో నాకు, లేక "వాహిని" సంపాదకులు నాగేశ్వరరావు స్ట్రింగరు స్ట్రీటు మద్రాసుకు తెలుప ప్రార్థింతు. మనశాపకీయాలపై నాయకులు తోటి సేవకులతో వివాదములకు తావిచ్చినవి గాక మిగిలిన వ్రాతలన్నిటికూడ చేర్చవలెను.

నాల్గునెలలోనే వీటినన్నిటిని వాక్క- హృద్య మగు పుస్తకము రూపేణ ప్రకటించుట అవసరము. ఆయన ఫోటోలు, వివిధ జీవిత రంగాలలో తీయబడినవి యెవరివద్దనున్నవో వారెల్లరు దయతో నాకు పంప ప్రార్థింతు.

యీ ప్రకటనా కార్యమునంత, శెట్టిపల్లి, ప్రధాన సంపాదకత్వమున యే గ్రంధమాలవారు వహించిరో ఆ రయితాంగ గ్రంధమాలవారే పూనుకుందురు. రైతాంగ విద్యాలయమందు వారిచిత్రపటము ప్రదర్శింతురుకూడ!!

అయితే డబ్బు కావాలికదా!! దేశాన తిరిగి నాకు వసూలుచేయు అవకాశాలు లేవు. పైగా అలవాటునూ లేదు. కాన యెవరెవ్వరికి రైతాంగ ఉద్యమమందు ప్రేమగలదో శెట్టిపల్లిపాటల సద్యాలవిని, వుత్సాహులైరో, యీనవ "భారత బాలుని" వుగ్రంపు భావాల ప్రజల కందజేయ కుతూహలురో, వారందరు వారిశక్తి కొలది విరాళములను "వాహిని" పత్రిక, 23 స్ట్రింగరు స్ట్రీటు మద్రాసునకు పంపప్రార్థితులు. ఎవరెవరెంత పంపెదరో వారి చిరునామాలతో "వాహిని" పత్రికలో ప్రతివారము ప్రకటించు చుందుము.

బర్మాలోని కొందరు ధనికులు రు. 200 లు ఆంధ్ర రైతాంగ విద్యాలయ, రైతాంగ గ్రంధమాలలకై నావరంగా పంపుచున్నారు. బర్మానుండి మన భూమి చేరుటతోడనే యీ అవసరము నన్నెదుర్కొను చున్నది కనుక బర్మా భారతీయుల పేర, శెట్టిపల్లి స్మారక నిధిని రు. 100 లతో ప్రారంభము చేయుచున్నాను.

"స్మారకనిధి"కి సంబంధించిన వుత్తర ప్రత్యుత్తరాలు యీక్రింది వారితో జరుప ప్రార్థితులు:—

సంపాదకులు
వాహిని, 23 స్ట్రింగరు వీధి, మద్రాసు. జి. టి.

★ ★ ★

కామ్రేడ్ శెట్టిపల్లి వెంకటరత్నంగారి అకాలమరణమునకు చింతిల్లుచూ ఉత్తర విశాఖపట్నం జిల్లా కాంగ్రెసు కమిటీ, నర్సాపురం తాలూకా కాంగ్రెసు కమిటీ, వెంకటగిరి టవున్ కాంగ్రెసు కమిటీ, పాలకొల్లు యువజనసంఘము, మందపాడు ఆది ఆంధ్ర యువజనసంఘము, తెనాలి ప్రెస్‌వర్కర్సు యూనియన్, పిఠాపురం తాలూకా కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ, పల్లెకోన యువజనసంఘము, వెల్లటూరు గ్రామరైతు సంఘం, పురిణిగ్రామరైతుసంఘం, బత్తులాపురం రైతు మహాసభ, బాయవ యువజనసంఘము, ఇంకా యితర సంస్థలు, తీర్మానములు గావించెను. పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరు తాలూకా కాంగ్రెసుకమిటీ అధ్యక్ష కార్యదర్శులైన అడ్డాల అరవాలు, అబ్దుల్ మజీద్ ఖాన్, గారలు తమ సంతాపమును తెలియజేస్తూ ప్రకటన గావించారు.

లేఖలు

ది 21-6-39 తేదీ శ్రీ నందివెలుగు వెంకటేశ్వర శర్మగారు 'నవశక్తి'లో ప్రకటించిన ప్రకటనకు జవాబు:

పంతులుగారు! తమరు మాస్కూలులో 4-1-37 తేదీనుండి ది 31-5-39 తేదీవరకు మాత్రమే సహోపాధ్యాయులుగా పనిచేసి యున్నారుగాని ది 1-1-37 తేదీనుండి ది 6-6-39 తేదీవరకు గాదని తెలుసుకోండి. మాస్కూలులో ప్రవేశించినది మొదలు 2 వ తరగతికి టీచరుగా నియమింపబడి తరువాత ది 1-7-38 తేదీ నుండి 1 వ తరగతికి టీచరుగా నియమింపబడితిరి. తమకాలములో తమ వశములో నుంచిన 1 వ తరగతిలోని పట్టీసంఖ్యయు, హాజరుసంఖ్యయు వృద్ధి కాకపోగా యెక్కువ తగ్గుదల అయిన విషయము మీకు యీక్రింది విధమున తెలియును. అది తమరు మాబడికిసల్పిన గొప్ప మేలని మీమనసున తలంచితిరా?

1938	జనవరి	పట్టీసంఖ్య	32
1938	జూలై	,,	20
1939	జూన్	,,	23
1939	జూలై	నూతన టీచరు కాలములో	33

మీరు వెల్వడమునకు షుమారు $1\frac{1}{4}$ మైలు దూరములోనున్న మైలవరం గ్రామకాపురస్తులు. మైలవరం వెల్వడము మధ్య బుడమేరుకలదు. మీకు ఉపాధ్యాయ వృత్తియేగాక, పూజారత్వము, పురోహితము వైద్యం కూడ సహాయవృత్తులై యున్నవి. ఈ కారణముచే దినమునకు నాల్గుపర్యాయములు $1\frac{1}{4}$ మైలు దూరము నందున్న వెల్వడమునకు వచ్చిపోవుటలో అలస్యము ఒక్కొక్కప్పుడు రాకపోవుట జరుగుచున్నది. ఈ కారణములచే మిమ్ములను వెల్వడములోనే కాపురముండవలసినదిగా నేనున్ను గ్రామస్తులున్ను. సంవత్సరమునుండి చెప్పుచుంటిమి. అందులకు మీర నేక పర్యాయములు సరే అని జవాబు చెప్పుటయేగాని కాపురముండలేదు. మేనెలలో 2 వ తారీఖ్ను మీరు కాపురముండని యెడల మానుకోవలసి వచ్చునని చెప్పియుంటిని. తమరు గృహాయిబ్బందులచే వెల్వడములో కాపురముండజాలను యీ నెలాఖరు నుండి క్రొత్తటీచరును యేర్పాటు చేసికొనవచ్చునని చెప్పియుంటిరి. అప్రకారమే మీరు నెలాఖరునుండి బడికి రాక చాలించుకొంటిరి. నేను చెక్కును 2 వ తారీఖ్ను మార్చి మీకు రావలశ్ని డబ్బు తీసికొని వెళ్లవలసినదిగా కబురు చేసితిని. మీరు 5 వ తారీఖ్ను రాగా మీకిచ్చుటకు నిర్ణయించుకున్న 150-0-0 లు యిచ్చి రశీదు పొందితిని. మీరుచేస్ని ప్రకటన ప్రకారమే మీకు యేమీ నావల్ల యింకా డబ్బురావలసిన అవసరములేని సందర్భములో రు 36-0-0 లకు యివ్వకుండా రశీదు యివ్వమని మిమ్ములను కోరవలసిన పనేలేదుగదా?

మిమ్ములను బడిలోనుంచి తగ్గించుటకు మా గ్రామములో కాపురముండక పోవుటయు మీరు బడిలో సల్పిన స్వల్పకృషియు, మిమ్నులను యింతవరకు వుంచెదనన్న నిర్ణయములేక పోవుటయు, మేము నియమించబోవు నూతన టీచరు లోగడ మాస్కూలులో అన్‌ట్రైన్డ్‌గా సర్వీసుచేసి యుండి మాచేత ట్రైనింగుకు పంపబడిన వారగుటయు, ముఖ్య కారణములు.

ఇంతే కాకుండా దాదాపు 1 సంవత్సరం గడువిచ్చి తొలగించితిమిగాని గడువులేక తొలగించలేదు. ఇది మాగ్రామ పెద్దలకు, మీ స్నేహితులకు మీ అంతరాత్మకు తెలియదా?

యం. పర్వతరెడ్డి,
టీచరు మేనేజరు, వెల్వడం.

[ఈ చర్చ యింతటితో ముగింపబడమైనది.—సం.]

మునగాల సత్యాగ్రహులను విడుదల చేయుడు

మునగాల ఎస్టేటు నారాయణగూడెము గ్రామములో 1-8-'39 తేదీ సాయంత్రము 6 గంటలకు గోపిరెడ్డి వీరారెడ్డిగారి అధ్యక్షతను జమీన్‌రైతు సంఘము తరపున బహిరంగసభ జరుపబడినది. సభకు సుమారు 500 మంది ప్రజలు హాజరైనారు. యీ దిగువ తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించిరి.

1. మునగాల రైతు సత్యాగ్రహఖైదీలను ఎట్టి షరతులు లేకుండా వెంటనే విడుదల చేయవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచున్నాము.

2. జమీందారువల్ల ప్రస్తుతము ప్రజలపై అక్రమంగా పెట్టిన క్రిమినల్, సివిల్, రెవెన్యూ కేసులు అన్నియు రద్దుచేసేలాగు జమీన్‌దారు గారికి ఆర్డర్లు పంపవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచున్నాము.

3. సబ్‌జైళ్లలో వున్న మునగాల రైతు సత్యాగ్రహులపై పోలీసులు చేసిన దౌర్జన్యములను నిరసించుచున్నాము. ప్రభుత్వమువారిని యికముందునైన,సదరుసబ్‌జైళ్ల పరిపాలనను సక్రమ మొనరించునటుల చేయవలసినదిగా కోరుచున్నాము.

4. మునగాల ఖైదీలకు సెంట్రల్ జైలులో మిక్సెడ్ భోజనము నిచ్చుటను, ఖైదీలను రాచకీయ ఖైదీలుగా గుర్తించకపోవుటను ఈ సభవారు నిరసించుచున్నారు.

★ ★ ★

తాడేపల్లి సిమెంటు ఫ్యాక్టరీవారల అన్యాయాలు.

తాడేపల్లి గ్రామ వాసులైన రైతులు కొందరుయీక్రిందివిధముగా వ్రాయుచున్నారు:—

ఇప్పటికి షుమారు ఒకటిన్నర సంవత్సరం క్రిందట "బొంబాయి అసోసియేటెడ్ సిమెంటు కంపెనీ"వారు"కృష్ణా సిమెంటు వర్క్సు" అనే పేరుతో ఒక సిమెంటు ఫ్యాక్టరీని తాడేపల్లి పంచాయితీ సరిహద్దులలో కట్టుచున్నారు.

ఆ ఫ్యాక్టరీ సమీపంలో కొన్ని కొండలు వున్నవి. ఆ కొండలమీద కురిసే వర్షపునీరు ఫ్యాక్టరీవారు కట్టిన బిల్డింగులు, రైలుకట్టలు వగయిరా ఆటంకములవలన యిదివరకు పోవు మార్గములను తప్పి ఆ ఫ్యాక్టరీ సమీపంలో వున్న రైతుల పొలములను ముంచివేయుచున్నది. ఆ పొలములు మిక్కిలి సారవంతములైనవి. పసుపు వగయిరా పంటలుపండుటకు అనుకూలమయినవి. రైతులు కడు బీదవారు. ఈ వర్షపు నీటిమునకవలన క్రిందటిసంవత్సరం ఎక్కువ నష్టం కలిగినది.

క్రిందటి సంవత్సరం వర్షాకాలమందు చేలు అన్నియు పూర్తిగా మునిగిపోయి వున్న సమయమందు తాడేపల్లి రైతులు గుంటూరుజిల్లా కలెక్టరుగార్కి, రివిన్యూ మంత్రిగారికి ఈ విషయమై అర్జీలు యిచ్చుకోగా వారు స్వయంగా వచ్చి చూచి రైతుల యిబ్బంది గ్రహించి యీ మురుగునీరు పోవుటకు తగిన యేర్పాటు కంపెనీవారివలన చేయిస్తామని అభయ మిచ్చి వున్నారు. దరిమిలాను ఆ విషయమై గవర్నమెంటువారు గట్టిగా ప్రయత్నించినట్టున్ను, యింజనీయర్లు వగయిరాలు మురుగునీరు పోవుటకు ఒక కాలువ త్రవ్వుటకు ప్లానులు వగైరాలు తయారుచేసినట్లున్ను తెలిసినది.

పరిస్థితులు యిట్లా వుండగా యిప్పటికి షుమారు రెండుమాసముల క్రిందటివరకు సదరు సిమెంటు కంపెనీవారు తాడేపల్లి పంచాయితీ బోర్డువారివలన బిల్డింగులు వగయిరాలు కట్టుటకు పొందవలసిన లైసెన్సు పొందివుండలేదు, గ్రామ రైతులు పంచాయితీబోర్డువారిని సిమెంటు కంపెనీవారికి వారు సదరు మురుగు కాలువ త్రవ్వించేవరకు లైసెన్సు యివ్వవలదని పలుసారులు చెప్పుకున్నారు. వారుకూడా దానికి అంగీకరించినారు. పంచాయితీ లైసెన్సు యివ్వకుండా వుంటే కంపెనీవారు మురుగు నీటి యిబ్బంది తీరుస్తారని రైతులు ఎక్కువ విశ్వాసంతోను, నమ్మకంతోను వున్నారు.

ఇప్పటికి షుమారు నాలుగైదు మాసముల క్రిందట గుంటూరు జిల్లాకు లోగడవున్న జిల్లా కలెక్టరుగారు ట్రాన్సఫరు అయి క్రొత్త కలెక్టరుగారు వచ్చినారు. వీరు వచ్చినప్పటి నుంచి కంపెనీవారిమీద అభిమానంగా వున్నట్లున్నూ, సదరు కంపెనీవారికి తాడేపల్లి పంచాయితీబోర్డు వారివలన లైసెన్సు యిప్పించే ప్రయత్నము చేసినట్లున్ను కనబడినది. వారు తాడేపల్లి పంచాయితీ ప్రెసిడెంటును, వైసు-ప్రెసిడెంటును స్వయముగా బంగళాకు పిలిపించుకొని "మీరు కంపెనీవారికి లైసెన్సు యివ్వండి, మురుగుకాలువ త్రవ్వించే భారమునాది" అని చెప్పినారట. మంగళగిరి డిప్యూటీ తహసీలుదారుకూడా పంచాయతీబోర్డు ప్రెసిడెంటును తమవద్దకు పిలువించుకొని "మీరు కంపెనీ వారికి లైసెన్సుయివ్వండి, మురుగు కాలువ త్రవ్వించే భారము మాది" అని చెప్పినారు. అమాయకులైన మెంబర్లలో కొంతమంది యీ మాటలు నమ్మి లైసెన్సు యివ్వడానికి సిద్ధపడ్డారు. కొద్దిమందిమాత్రం వ్యతిరేకంగా వున్నారు.

లైసెన్సు యిచ్చే రోజున మంగళగిరి డిప్యూటీ తహసీలుదారుగారు, పోలీసు సబ్-యినస్పెక్టరుగారు, సిమెంటుకంపెనీ మేనేజరుగారు, మీటింగునకు హాజరయినారు. సదరు తహసీలుదారుగారు మీటింగు సమయమందు వ్యతిరేకంగా వున్న ఆ మెంబర్లను ఒక్కొక్కరిని చాటుకు పిలిచి, "మీరు కంపెనీవారికి లైసెన్సు యివ్వండి. మురుగుకాలువ త్రవ్వించే భారమునాది. నా మాట నమ్మండి కంపెనీవారు రేపోమాపో కాలువ త్రవ్వబోతున్నారు. మీరు లైసెన్సు యివ్వకపోయినా గవర్నమెంటువారు యిస్తారు" అని నయానాభయానా వారి మతి విరగదీసి తలకాయ వూపించారు. లైసెన్సు యివ్వటానికి అందరూ సిద్ధపడ్డారు. "వద్దు వద్దు మా పొలములు నాశనము అయిపోతవి, మీరు లైసెన్సు యిస్తే గవర్నమెంటువారు కాలువ త్రవ్వించరు" అని పైట రైతులు ఆందోళన చేస్తుంటే లైసెన్సు యిచ్చివేసినారు.

ఇంతవరకు కంపెనీవారు కాలువ త్రవ్వించలేదు. త్రవ్వించే ప్రయత్నంచేయలేదు. ఈ రోజువరకు పంచాయితీబోర్డువారు కంపెనీ మేనేజరుచుట్టూ తిరుగుచున్నారు. ఆయన "కాలువ త్రవ్వించే ఏర్పాటు యీసంవత్సరానికి జరగదు. వీలుగావుంటే వచ్చేసంవత్సరం చూస్తాము" అని మొగమాటంలేకుండా జవాబు చెప్పుచున్నారు. ఇక కంపెనీవారు కాలువ త్రవ్వించడనే సంగతికూడా అయినది.

వర్షాకాలం వచ్చింది. రైతుల పొలాలు మునిగిపోవుచున్నాయి. అలకించే దిక్కులేదు. ఇవతల గవర్నమెంటు ఆఫీసర్లు, అవతల బల వంతులైన కంపెనీవారు వీరితో అనూయకులైన బీదరైతులు ఏమి జయించగలరు? కాబట్టి గవర్నమెంటువారు యీ విషయమయి బాగా విమర్శించి తాడేపల్లి గ్రామ రైతులకు సదరు కంపెనీవారివలన కలిగే మురుగునీటి యిబ్బంది తీర్పించే ప్రయత్నమున్నూ, పంచాయితీ లైసెన్సు వ్యవహారంలో అక్రమమయిన జోక్యం కల్పించుకొని వ్యవహరించిన గవర్నమెంటు ఆఫీసర్ల విచారణ ఏర్పాటు చేయకపోతే కాంగ్రెసు ప్రతిష్ఠకు భంగమని తలుస్తాము.

★ ★ ★

ఈస్టుబ్యాంక్ కెనాల్ రైతుల ఆందోళన.

దివితాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులైన శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు యీ క్రింది విధముగా వ్రాయుచున్నారు;

ఈతాలూకాలో కృష్ణా ఈస్టుబ్యాంకు కాలవ క్రింద 34 వేల ఎకరములు సాగు కావలసి యున్నది. కృష్ణనీరు ఆలస్యముగా వచ్చుట చేతను వర్షములు లేకపోవుటచేతను యిప్పటికి 3 వ వంతు కూడ సాగుకాలేదు. అట్టిస్థితిలో

రైతులోకం

సూపరింటెండెంటు యింజనీయరుగార్ని రావలసినదిగా కోరిన మీదట వారు పులిగడ్డ క్యాంపుకు వచ్చిరి. రైతులు వేలకొలదివచ్చి వారియొక్క కష్టసుఖములు ప్రతినిధులద్వారా చెప్పుకొనిరి. ఎండిపోయిన వరినారుకూడ వారికి చూపించిరి. కాంగ్రెసు కమిటీ తరపున ఈ తాలూకాలో ప్రస్తుత మేర్పడిన నీటి యిబ్బందిని గురించి బ్రాంచి కాలువలకు కావలసిన సదుపాయమును గురించి వారికి తెలుపగా వారు నీటి సప్లయి విషయంలో యింతకంటె హెచ్చుగా యిచ్చుటకు అవకాశము లేనందున తాత్కాలికముగా నీటికొరకు ఎట్టి ఏర్పాటు చేయుటకు వీలు లేదనిన్ని చెప్పియుండిరి. 9 వ నెంబరు కాలువకు మాత్రము 2. 6. 9. మైళ్ళలో రైతుల కర్చులమీద తాత్కాలిక అడ్డీలు వేసు కొనుటకు ఏర్పాటుజేసిరి. గడిచిన దినములలో వచ్చిన నీరు కూడ యింజనీయర్లు వచ్చినప్పుడు రావడములేదు. కాలవ పూర్తిగా వచ్చినపుడు వేసిన మూనలు నీళ్లలేక ఎండిపోవుచున్నవి. వరద వచ్చినపుడు దివి ప్రాజెక్టు వద్దనున్న వాడ్లమూను అక్విడెక్టుకువున్న తూములు ఎత్తి వేయుటచేత వచ్చిన నీరుతో సాగుకాబడిన మూనలు యావత్తు ఎండిపోయినవి. పరిస్థితులు చూడ యీ సంవత్సరమునకు సెప్టెంబరు ఆఖరువరకు సాగుఅయ్యేటట్లు కనిపించవు. వర్షములు లేకపోవుటచేతను నీరులేక ఆకుమళ్ళు మాడిపోవుటచేతను యింకా కొంతకాలముండి వర్షము కురిసినప్పటికి నారులేమిచే నాటులు సాగవు. మాగానిచేయుటకు నూచిబడిన భూములు మెట్టపంటలు వేసుకొనుటకు కూడ వీలులేదు. దివిలోనున్న భూములు హెచ్చుభాగము చవిటినేలగుటచేత మెట్టకు అనలే నిరుపయోగము. ఈ పరిస్థితులనుబట్టి ప్రభుత్వమువారు ఏదైనా తాత్కాలిక సౌకర్యము జేసి సాగుచేయుంచు ఆశకూడ సూపరింటెండెంటు యింజనీయరువారి స్టేటుమెంటువల్ల నశించినది. ఏమిచేయవలెనో ఈ లక్షలాది ప్రజలయొక్క ఆకలిమంటలు తీర్చుటకు ప్రభుత్వమువారు ఏవిధముగ జవాబువారి వహింతెదరో తెలిసికొన రైతుల కర్తవ్యమైయున్నది. రైతులందరును సంఘీభావముతో ఈదుస్థితిని చెప్పుకొని ఆందోళన చేయవలెను. చీఫ్ యింజనీయరుగారితో యీ విషయము అంతయు తెలుపుటకుగాను డిప్యుటేషను వెళ్ళవలెను. రైతులందరు ఆర్థిక అంగబలము కూర్చు కొనవలసినదిగా కోరుచున్నాను. త్వరలో ఆందోళనజేసి నీటిసప్లయి పొందనిది రైతులకు కూలీలకు తిండిలేక కాటక మేర్పడి అనేక కష్టములు పాలుగావచ్చును. వెంటనే యీ విషయమై తగుచర్య తీసికొనుటకు రెవెన్యూ అధికారములకు రాష్ట్ర కాంగ్రెసు సంఘము వారికి తెలుపబడినది.

ఇట్టి విజ్ఞప్తినే దివితాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ వేములపల్లి వెంకయ్యగారు, కార్యదర్శి మానెంపాటి సీతారామయ్యగారు చేయుచున్నారు.

★ ★ ★

పుయ్యూరు.

శ్రీదండమూడి మాధవరావుగారిట్లు వ్రాయుచున్నారు.

పుయ్యూరు డిమాన్‌స్ట్రేటరు గారైన జి. యల్. నరసింహారావుగారు తమకెట్టి సలహాలు చెప్పడంలేదని, లంచాలు తీసుకుంటున్నాడని రైతులంతా పిటిషనుద్వారా డైరెక్టరు గారికి తెలియ పర్చుకోగా 29-9-39 తేదీన అసిస్టెంటు డైరెక్టరుగారు ఎంక్వయిరీ కొరకు వచ్చారు. ఎంక్వయిరీ జరిగేలోపుగానే యార్లగడ్డ వెంకటకృష్ణయ్యగారు వగైరా ఫ్యాక్టరీ డైరెక్టర్లు "డిమాన్‌స్ట్రేటరుగారిని యిక్కడినుంచి ట్రాన్స్‌ఫరు చేయిస్తామ"ని రైతులతో వాగ్దానం చేశారు. వారుకేన్ గ్రోయర్సు యూనియన్ ప్రెసిడెంటు కావడంవల్ల కొంతగౌరవంతో రైతులంతా వెళ్లిపోయారు. ఎట్టి ఎంక్వయిరీ జరగలేదు. వెంకటకృష్ణయ్యగారు తమ వాగ్దాన ప్రకారం వారిని ట్రాన్స్‌ఫరు చేయించి బీద రైతుల కష్టాలను నిర్మూలిస్తారని ఆశిస్తున్నా.

★ ★ ★

పొగాకు వర్తకుల అక్రమాలు

తుమ్మపూడి వాస్తవ్యులైన సూర్యదేవర వెంకటసుబ్బయ్యగారు యిట్లు వ్రాయుచున్నారు.

వర్తకులు నేడు పొగాకు అమ్మకపు పన్ను సాకుగా తీసుకొని, ప్రభుత్వము విధించిన దాని కంటె ఎంతో అదనంగా రైతులవద్ద గుంజుచున్నారు. మామూలు పన్నే బరువుగాయున్న ఈ రోజుల్లో వర్తకులు యీ విధంగా దద్దడం చాలా అక్రమం అదేమని యెవరైనా అడిగితే, కొంటే కొనండి, లేకపోతే వెళ్ళండి, అంటున్నారు. ఇంతకంటె ఘోరం మరొకటి ఉండదని తలుస్తాను.

ఇట్టి పరిస్థితులలో ప్రతిపల్లెలోను "కో ఆపరేటివ్ స్టోరులు" స్థాపించి కో ఆపరేటివ్ బ్యాంకు నాయకులు వర్తకుల అన్యాయాన్ని అరికట్ట పూనుకొన్నచో ప్రజా మన్ననలకు పాత్రులగుదురు.

గమనించండి

కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారి సంచార కార్యక్రమము.

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులైన శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణ మూర్తిగారు యీ క్రింది కార్యక్రమం ప్రకారం ఆయా తాలూకాల్లో సంచారం చేయుదురు :-

7-8-39 మొ 10-8-39 వరకు చింతలపూడి
12-8-39 ,, 16-8-39 ,, నర్సాపురం
18-8-39 ,, 22-8-39 ,, భీమవరం
23-8-39 ,, 28-8-39 ,, తాడేపల్లిగూడెం
30-8-39 ,, 4-9-39 ,, తణుకు
5-9-39 ,, 8-9-39 ,, ఏలూరు

పేటేటి వెంకటరత్నం,
సం॥ కార్యదర్శి,
ప॥ గో॥ జిల్లా కాంగ్రెస్ కమిటీ.

* * *

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం - బెజవాడ.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యనిర్వాహక వర్గ సమావేశము 11-8-39 వ తేదీ సాయంత్రం 3 గంటలకు బెజవాడ సంఘ కార్యాలయములో సమావేశమగును. గాన కార్యనిర్వాహక వర్గ సభ్యులందరును తప్పకుండా రాగోరుచున్నాను.

బెజవాడ. 5-8-39. } చలసాని వాసుదేవరావు,
కార్యదర్శి,
అం॥ రా॥ రైతుసంఘం.

* * *

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రాథమిక సభ్యుల పార్టీ సమావేశము.

10-8-39 గురువారం సాయంత్రం 3 గంటలకు గవర్నరుపేటలోని రైతుసంఘ కార్యాలయములో జరుగును.

పశ్చిమ కృష్ణా జిల్లాలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారిచే తొలగింపబడిన 35000 చిల్లర కాంగ్రెసు ప్రాథమిక సభ్యులకు సంబంధించిన భావి కార్యక్రమమును, రానున్న కృష్ణా జిల్లాబోర్డు ఎన్నికలలో పార్టీ అనుసరింపవలసిన విధానమును నిర్ణయించుకొనుటకు పై సమావేశమేర్పాటు చేయడమైనది. కనుక పార్టీ సభ్యులందరు దయచేయప్రార్థితులు.

గవర్నరుపేట, బెజవాడ, 1—8—39. } పేట బాపయ్య, కాకాని వెంకటరత్నం.

* * *

16-వ ఆంధ్రరాష్ట్ర విద్యార్థి మహాసభ కాకినాడ.

విద్యార్థి సోదరీ సోదరులారా!

16 వ ఆంధ్రరాష్ట్ర విద్యార్థి మహాసభ ఈ నెల మూడవవారములో జరుపబడును. మహాసభ ప్రారంభోత్సవము జరుపుటకు శ్రీ సుభాసు చంద్రబోస్‌గారు ఆహ్వానింపబడిరి. కామ్రేడ్ బొన్నలగడ్డ రామలింగయ్యగారు మహాసభాధ్యక్షులుగా నుండుటకు దయతో నంగీకరించిరి.

మహాసభ సందర్భమున ఈ క్రిందివాటిలో పోటీ పరీక్షలు జరుగును.

	అణాలు
1. వాగ్వాదము ప్రవేశరుసుం	8
2. వక్తృత్వము	4
3. వ్యాసరచన	4
4. జాతీయగీతములు పాడుట	4
5. కార్టూన్ వ్రాతలు	4
ఆటలు	
6. లాంగ్ — జంప్	4
7. హై — జంప్	4
8. 100 గజముల పరుగు	4
9. పారలల్ బార్	4
10. కసరత్తు	4

1. ఈ పోటీలలో విద్యార్థులు మాత్రమే పాల్గొనవలెను. విద్యార్థిసంఘాలలో సభ్యులు కానివారుకూడ పాల్గొనవచ్చును. విద్యార్థులని ఋజువుచేయుటకు వారివారి ప్రదేశములలో విద్యార్థిసంఘ కార్యదర్శిచేత సంతకముచేయించి పంపవలెను.

2. ప్రవేశరుసుము దరఖాస్తులు ఈ నెల 12 వ తేదీ లోపుగా ఆహ్వానసంఘ కార్యాలయమునకు పంపవలెను.

3. భోజనవసతి సదుపాయములు గోరువారు రు 0-8-0 దరఖాస్తు తోడనే 12 వ తేదీ లోపుగా ఆహ్వానసంఘ కార్యాలయమునకు పంపవలెను.

4. వాగ్వాద పోటీలో సమర్థించుటకు ఇద్దరు, ఎదిరించుటకు ఇద్దరు జట్టుగా రావలెను.

5. వ్యాసములు నిర్ణయింపబడిన వారి ఎదుట వ్రాయవలెను. విషయము 15 నిమిషములు ముందు చెప్పబడును.

6. జాతీయ గీతములు సాధ్యమైనంతవరకు స్వంతరచనలై యుండవలెను. నిర్ణయింపబడిన వారియెదుట పాడవలెను.

7. కార్టూన్‌వ్రాతలు Exhibits మహాసభ ఉదయములోపుగా కార్యాలయములో అందజేయవలెను.

గమనింపు:—పోటీ అన్నిటికి సందర్భాను సారముగా నిబంధన లేర్పరచబడును. అన్నిటిలోను బహుమతులు సంఘమువారే నిర్ణయించెదరు.

'విజిటర్లు'గా రాగోరువారు 12 వ తేదీలోగా తెలియజేయుచు భోజనవసతి సదుపాయముల నిమిత్తం అ 8 లు పంపవలెను. తీర్మానములు పంపగోరువారు 15 వ తారీఖులోగా పంపవలెను. ప్రతినిధులుగూడ భోజనవసతులకు 8 అణాలు పంపవలెను.

మహాసభకు విద్యార్థులందరూ దయచేసి దిగ్విజయంగా జరుపమని ఆహ్వానించుచున్నాం.

బాదంవారిమేడ దేవాలయం వీధి. కాకినాడ 3-8-39. } ఇట్లు, ఆహ్వానసంఘం

* * *

గుంటూరు ఓంకార్ ప్రెస్ సమ్మె.

ఓంకార్ ప్రెస్ పనివారలకు యజమానులు క్రిందటి జూన్‌నెల జీతము ఒకసారి యివ్వక చిల్లరగా యిచ్చుచు జులై 28 వ తేదీలోపుగా సరిపెట్టినారు. పనివారలు మాకు ఒకసారిగా యివ్వవలయునని ఎన్నిసారులు కోరిననూ, సమాధానములు చెప్పుచూ వచ్చినారు. అందువలన అక్కడ పనిచేయువారందరూ ఒకటిగా చేరి మాకు జులై నెలజీతము ఆగస్టు 1 వ తేదీకి యివ్వకపోయిన చాలా యిబ్బందిపడుతాము కాబట్టి 1 వ తేదీకి అందరికి జీతములు యివ్వవలయునని కోరగా డబ్బు రానివ్వండి యిస్తాము అని జరిపి 4 వ తేదీ వుదయం 11 గంటలకు ఒక పార్టనర్ తలా రు. 5 లు చొప్పున యివ్వగా పనివారలు తీసికొనుటకు నిరాకరించి జీతముఅంతా యివ్వవలయునని అడిగిరి. అందుకు నాకుతెలియదు. మాఅన్నగారినే అడగవలసినది అనిచెప్పి వెళ్ళిపోయిరి. అందువలన 4 వ తేదీ మధ్యాహ్నమునుండి పనివారలు యేమీ గత్యంతరములేక పనిలోకి పోవుట మానివేసిరి. 5 వ తేదీ ఉదయం 9 గంటలదాకా ప్రెస్ తలుపులు తీయలేదు. 9½ గంటలకు రెండవ యజమానివచ్చి తలుపులుతీసి లోపలగడియలు వేసుకొని కూర్చుని వుండగా పనివారలందరూ పోయి డబ్బువిషయము అడుగగా సరియయిన సమాధానము చెప్పక మాకు డబ్బువచ్చినప్పుడు యిస్తాము, అసలు మేము ప్రెస్ మూనివేయదలచుకున్నాం అని సమాధానము చెప్పినారు. అందువలన పనివారందరూ సమ్మెచేయ నిశ్చయించినారు. కాన తోటిపనివారలు, పురజనులు, ఓంకార్ ప్రెస్ పనివారలకు అన్నివిధముల సహాయము చేయవలయునని ప్రార్థన.

ఇట్లు,
గుంటూరు ప్రెస్‌వర్కర్సు యూనియన్.

★

సవరణ

గత సంచిక 7 వ పుట, మూడవకాలం, మూడవ పంక్తిలో "గోఖలే" అనుటకుబదులు "తిలక్" అని పడినది. పాఠకులు "గోఖలే" అని చదువుకొన గోరెదము. — సం.



సారథి "రైతుబిడ్డ" లోని శ్రీమతి సుందరమ్మ.



సారథి "రైతుబిడ్డ" లోని చిరంజీవి టంగుటూరి సూర్యకుమారి.

ఆంగ్లో సోవియటు రాయబారాల చరిత్ర

నేటి ప్రపంచం

మిలటరీ సంభాషణలు సాగించడానికి సోవియటు రష్యాకు బ్రిటిషు మిలటరీ అధికారులను పంపుతున్నామని ఛాంబర్లేను, 31 వ తేదీన కామన్సుసభలో ప్రకటించాడు.

నాలుగునెలలనుండి కొనసాగుతున్న ఆంగ్లో-సోవియట్ రాయబారాల చరిత్ర ఒక్కసారి సింహావలోకనంచేస్తే, ఈసంధి ఇన్నాళ్లవరకు జాగుచేయబడటానికీ, ఇంకా పూర్తికాకపోవడానికీ కారణం తెలుస్తుంది.

మార్చి 15 వ తేదీన హిట్లర్ జకోస్లావేకియాను ఆక్రమించాడు. మార్చి 17 వ తేదీన సోవియటు రష్యాలోని జర్మను రాయబారి సోవియటు ప్రభుత్వానికి ఒక 'నోట్' పంపించాడు. దానిలో జర్మనీ, బొహిమియా, మొరేవియాలను తనరక్షణ క్రిందకు తీసుకొన్నదని తెలియజేశాడు. కాని సోవియటు గవర్నమెంటు ఏమాత్రం సంకోచించకుండా ఇలా జవాబు చెప్పింది. "ఎవరికీ జకోస్లావేకియాను అమ్మే అధికారంలేదు. సోవియట్ గవర్నమెంటు ఈచర్యను గుర్తించదు. ప్రపంచ శాంతికి కల్గు అపాయాన్ని తప్పించకపోగా జర్మనీ ఆఅపాయాన్ని వృద్ధిచేసింది. మధ్యయూరప్‌లో శాంతికి భంగం కల్గించింది. ప్రజల విశ్వాసానికి పెద్దదెబ్బ కొట్టింది."

జర్మనీ ఈ దురాక్రమణ, మ్యూనిక్ నాటకమాడిన, ఛాంబర్లేను హాలిఫాక్సులకు తెలిసియున్నా, ప్రజాఆగ్రహాని పాత్రులమవుతామని తమకల్లుకూడ తెరవబడ్డవనీ, ఒక్కరాత్రిలో తాము 'అప్పీజ్‌మెంటు పాలసీ' (సంతృప్తి పరచడం) మాని విప్లవకారుల మైపోయామనీ అన్నారు.

జకోస్లోవేకియా తర్వాత హిట్లర్ డాక్టర్ వాహెల్టాట్ ద్వారా రుమేనియాపై ఆర్థికంగాలొంగిపొమ్మని ఒత్తిడి తెచ్చాడు. ఈ ఒత్తిడిలో బ్రిటన్‌కు ఎసరుపెట్టడమైంది. వెంటనే మార్చి 18 వ తేదీన రుమేనియాపై ఇతరులు దాడి వెడలితే సోవియట్ రష్యా వైఖరి ఏమిటి' అని బ్రిటను అడిగింది. దానికి జవాబుగా, సోవియటు రష్యా ఒక సలహా యిచ్చింది. 'బ్రిటన్, ఫ్రాంసు, పోలండ్, రుమేనియాలు, వీలుగా ఉంటే గ్రీసు టర్కీలతో కలిపి ఒక సభ జరపాలని' తెల్పింది. కాని 19 వ తేదీన హాలిఫాక్సు ప్రభువు ఇది 'అప్పుడే సమయం'కాదు అన్నాడు. ఈ లోగా, జర్మనీ-రుమేనియాలోని పెట్టుబడిదారులు హిట్లర్ బెదరింపులకు లొంగిపోయారు. "బ్రిటన్, ఫ్రాంసు, రష్యా, పోలండులు యూరప్‌లో ఏ భాగాన్నైనా దురాక్రమణ జరిగినపుడు, కలిసి సంప్రదించుకొంటామని ఒక ప్రకటన చేయాలని" బ్రిటన్ సోవియటు రష్యాకు సూచించింది. బ్రిటన్, సోవియటు రష్యాకిచ్చిన సలహా 21 వ తేదీకి చేరింది. సలహాను అంగీకరిస్తూ 'ఇది సరిపోదు' అని చెప్పింది. పోలండు వీనికి సమ్మతించలేదు. పోలిష్ విదేశాంగ మంత్రి ఏప్రిల్ 4 వ తేదీన లండన్ వెళ్ల నిశ్చయించుకున్నాడు. మార్చి 31 వ తేదీన పోలండుకు బ్రిటన్ హామీ నిచ్చింది. రష్యా సూచనల కంగీకరిస్తే ఒక్క పోలండుకే గాక, రష్యానుకూడ రక్షించాలి. అందుకనే ఛాంబర్లేను ఒక్క పోలండుకు హామీ నిచ్చి ఊరుకొన్నాడు. ఛాంబర్లేను ఇచ్చిన హామీ ఇది. "పోలిష్ స్వాతంత్ర్యానికి టతెల్లంగా భంగం కలిగించదని ఎంచబడినప్పుడు బ్రిటిషు గవర్నమెంటు తమ జాతీయశక్తులతో దీని (దురాక్రమణను) ఎదుర్కొనవలసిన అవసరం ఉన్నదని తలచినప్పుడు, బ్రిటన్ తన శక్తి అన్ని ఉపాయాలద్వారా సహాయం చేస్తుంది."

కాని దీనిలో ఎక్కడా డాంజిగ్ పేరులేదు! డాంజిగ్ కోసం పోలండు పోరాడితే బ్రిటన్ కూడా పోరాడుతుంది. కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు 'గెలాఘర్' దీనిని జకోస్లావేకియాకు వాగ్దానంతోనే పోల్చాడు. అంతేగాక 'టైమ్సు' పత్రిక 'పోలండు అన్ని సరిహద్దులనూ మనం కాపాడ నక్కరలేదు.' అని వ్రాసింది.

'సోవియటు రష్యా ప్రభుత్వాభిప్రాయాన్ని తెలిపే 'ప్రవద' పత్రిక ఈ హామీని గురించి ఇలా వ్రాసింది.

లాగైతే నేం బ్రిటన్ 'అప్పీజ్‌మెంటు'ను ఆపాలన్నసంగతి గుర్తింపవలసివచ్చింది. బ్రిటను సోవియటు నమ్మకం లేదని, 'టైమ్సు', డైలీటెలిగ్రాఫ్ పత్రికలు వ్రాస్తున్నాయి, నిజం దానికి కారణం వారి మ్యూనిక్ లొంగుబాటు, నాజీల దురాక్రమణను, తూర్పు దేశాల వైపునప్పి, సోవియటుపై జర్మనీని, దుమికించ బ్రిటన్ ప్రయత్నించింది. బ్రిటన్‌పై నమ్మకలగాలంటే, ఫాసిస్టు దురాక్రమణను నిజంగా ఆచరణలో తీవ్రంగా అరికట్టి చూపించడం.

ఏప్రిల్ 6 వ తేదీన పోలండు తిరిగి బ్రిటన్‌ను సమ్మతి చూపుతూ ప్రకటించింది.

ఈ ఇటాలియన్ ఫేసిజం మరొక దురాక్రమణ కావించింది. ఏప్రిల్ 7 వ తేదీన ఆల్బేనియా ఇటలీ మ్రింగివేసింది. ఏప్రిల్ 12 వ తేదీన బూటకపు కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీ (ప్రజాపరిషత్సభ — ఆల్బేనియాది) ఆల్బేనిని ఇటలీ కప్పజెప్పింది. ఈదురాక్రమణకారణం ఏమిటి?

సోవియట్ రష్యాలోని "ఇజ్వెస్టియా" పత్రిక ఇలా వ్రాసింది.

"చిన్నదేశాలకు హామీ నివ్వడానికి బ్రిటన్ మొదలైనవాళ్లు ఆలోచించడం జర్మనీ ఇటలీలకు లేదు. ముఖ్యంగా యుగోస్లావియా, ఒడంబడికలు చేసికోరాదు. అందుకనే ఈ దురాక్రమణ.

సమిష్టిశాంతివిధానమే దురాక్రమణను నిరోధిస్తుంది. వంకలు జెప్పి తప్పించుకోడం ప్రజలనుగాని దేశాలనుగాని రక్షించలేవు."

'ప్రవద' పత్రికకూడ ఇలాగే వ్రాసింది.

"ఫేసిస్టు దురాక్రమణ ఆపవచ్చు. శిథిలం చేయవచ్చు. దానికి వంకలతో చేతులు నులుపుకోవడం, బ్రిటన్ పోలండులమధ్య జరిగిన సరుగు ఒడంబడికలూ (బైలేటరల్) కాదు, శాంతిని స్థాపించ దలచిన వాళ్లు కలిసి ప్రయత్నించడం".

ఆల్బేనియా పతనంతో బ్రిటనుకు కొంతకలవరం గల్గింది. ఏప్రియల్ 13 వ తేదీన గ్రీసు రుమేనియాలకు బ్రిటన్ హామీనిచ్చింది. ఈ 20 రోజులలో బ్రిటన్ సోవియటును సంప్రదించనే లేదు, లేబర్‌పార్టీ నాయకుడు అట్లీ మొదలగువారు దాని కసమ్మతి చూపితే "సోవియటుతో సంధికి రావడానికి, సూత్రరీత్యా ఆక్షేపణ లేదు." "సోవియటుతో నిరంతరం సన్నిహితముగా ఉంటున్నాం" అని సమాధానంచెప్పాడు.

మధ్యధరా సముద్రంలోని బ్రిటిషు హక్కులకు అపాయం సంభవించుననే భయంవల్లనే గ్రీసుకు హామీనిచ్చింది. సోవియటు రష్యాలోని 'ప్రవద' పత్రిక ఈహామీపై ఇలా వ్రాసింది.

"గ్రీసు స్వాతంత్ర్యం అనుభవించుచున్నప్పటినుండి, (1822) బ్రిటన్‌కు దీనిపై పలుకుబడివుంది. ప్రాచ్యదేశాలలో, బొరబడేందుకు ఇది కేంద్రంగా ఉపయోగపడుతుంది.

ఇంతేగాదు ఇటలీవల్ల భయంకూడా ఈ మధ్య ఎక్కువైంది. ఇటలీ, 'లెరాస్'దీవిని నౌకా, విమానాల కేంద్రంగా మార్చింది. ఇది సైప్రస్‌కు 330 మైళ్లలోనూ, హైఫా (పాలస్టయిన్)కు 550 మైళ్లలోనూ, సైద్‌రేవుకు 510 మైళ్ల దూరంలోనూ ఉన్నది. ఆధునిక విమానాలు. వీటిని సులభంగా కొట్టవచ్చు. మొన్నటిదాకా గ్రీసును బెదరిస్తూ, బ్రిటిషు సామ్రాజ్య రహదారులకే ఎసరు పెడుతున్నది."

ఏప్రియల్ 15 వ తేదీన తిరిగి బ్రిటను పోలండు, రుమేనియాలకు సోవియటురష్యాను (పరస్పర సంధిగాక-కేవలం ఒక దేశమే సహాయం చేయడాన్ని) సహాయం చేయవలసిందని అడిగింది 17 వ తేదీ దానిని తిరస్కరించుతూ సోవియటు ఈ క్రింది సూచనలు గావించింది. (1) బ్రిటన్, ఫ్రాంసు రష్యాలు ఇందులో ఎవరిపై దాడి సల్పినా ఎదుర్కొనుట (2) మిలటరీ ఒడంబడిక గావించుకొనడం (3) బాల్టిక్ సముద్రం మొదలుకొని, నల్ల సముద్రంవరకు గల, సోవియటు పశ్చిమ సరిహద్దులలోని చిన్న దేశాలకు, సంయుక్తంగా హామి నివ్వడం.

బ్రిటన్ మరి 22 దినాలదాకా జవాబు చెప్పలేదు.

సోవియటు రష్యాతో సంధి గావించుకొంటున్నాననే వంకతో, హిట్లర్ ముస్సోలినీలను బెదరించి లాలించడం, దేశంలో నిర్బంధ సైనిక శిక్షణ పెట్టి, పౌరసత్వ హక్కులను, కార్మిక హక్కులను లాగివేయడానికి ఛాంబర్లేను ఎత్తువేశాడు. దీనికి వ్యతిరేకంగా దేశమంతటా ఆందోళన సాగింది.

బ్రిటిషు ప్రజాభిప్రాయాన్ని లెక్కలువేస్తే ఈవిధంగా తేలింది. బ్రిటన్, ఫ్రాంసు, రష్యాలు మిలిటరీ సంధి చేసుకోవాలని 100 కి 87 మంది కోరారు, 100 కి 7 గురు వ్యతిరేకం. 100 కి 6 గురు తటస్థం. ఇంత ప్రజాభిప్రాయమున్నా పాలకుల కిష్టం లేనపుడు సంధి ఎలా కుదురుతుంది?

మే 6 వ తేదీన లండన్‌లోని సోవియట్ రాయబారి మైస్కీతో హాలిఫాక్సు ప్రభువు రష్యా సూచనలను తిరస్కరించుతూ జవాబు చెప్పాడు. మే 7 వ తేదీన లండన్ మే దినోత్సవం జరిగింది, ఊరేగింపులు జరిగాయి. హైడ్ పార్కులో లక్షమందివాకాగుమిగూడారు. పార్లమెంటు సభ్యుడగు డాక్టర్, డాల్టన్ ఇలా చెప్పాడు.

"సోవియటు రష్యాతో ఒడంబడిక జరగకుండా, సహింపరాని ఆలస్యం జరుగుతోంది."

మే 8 వ తేదీన అధికార రీత్యా, సోవియటు సూచనలను తిరస్కరించామని ప్రకటించారు. లేబర్‌పార్టీ తీవ్రంగా ఎదుర్కొంది. లాయిడ్ జార్జి ఇలా ఉపన్యసించాడు.

"రష్యాలేకుండా, ఈహామీలివ్వడం బాధ్యత లేకుండా ఇవ్వడం ఇలాంటి బాధ్యతారహితమైన పని ఎవరూచేయరు. నేనింకా చెబుతాను, ఇవి పిచ్చిబట్టిన హామీలు. ఇవి పూర్తిచేయబడవు...., ఈ హామీలిచ్చేముందు జనరల్‌స్టాఫ్, తాము భద్రంగా ఉన్నామని, తమ వాగ్దానం నెరవేర్చగలమని, విజయం పొందగలమని సలహా ఇచ్చారా అని యుద్ధశాఖ కార్యదర్శిని సవాలుచేస్తున్నాను. అలాఇస్తే వాళ్లని పిచ్చి ఆస్పిటల్‌కు పంపించాలి. రష్యాలేకుండా అవి అసాధ్యం."

ఏప్రిల్ 15 వ తేదీన బ్రిటిషు కమ్యూనిస్టు పార్టీయొక్క 'పొలిట్ బ్యూరో' ఇలా ప్రకటించింది.

"ఛాంబర్లేను రాజనీతి, హిట్లర్ ముసోలినీల దాడిని మరొకచోట సాగించమని ఆహ్వానించడమే. క్రొత్తరూపంలో 'అప్పీజ్‌మెంటు' సాగిస్తున్నాడు...., శాంతిని రక్షించగల సోవియట్ సంధిని ఛాంబర్లేను అడ్డగిస్తున్నాడు."

ఏప్రియల్ 24 వ తేదీన హారీపాలిట్ (బ్రిటిషు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి) లెఫ్ట్ బుక్ క్లబ్బురాలీలో ఉపన్యసిస్తూ ఇలాఅన్నాడు.

"ప్రపంచంలోకల్లా రష్యా బలమైనదేశం. దానికి తుపాకులు, విమానాలు, మనుష్యులూ ఉండటమేగాదు. నిజమైన జాతీయ ఐక్యత ఆదేశంలో ఉంది. మిలటరీ దృష్టితో రష్యాదేశస్థులు దిట్టమైన వాళ్లేగాక, రాజకీయదృష్ట్యా కూడ వారు చాలా ముందుకుపోయారు. అంటే వారిని జయించడం అసాధ్యం అన్నమాట.

ఛాంబర్లేను శాంతికోసం పనిచేయడంలేదు, ఆంగ్లో-సోవియటు సంధిని కోరడమేగాకుండా, ఆసంధిని అక్షరాలా అమలు జరపాలంటే ఛాంబర్లేనును తొలగించాలని మనం ఒత్తిడి చేయాలి."

మే 9 వ తేదీన బ్రిటన్ తనపాట మళ్లీ పాడింది కొద్ది మార్పులతో. మే 14 వ తేదిన సోవియటు తిరస్కరించుతూ సమాధానం పంపింది. 17 వ తేదీన తిరిగి సోవియటు రష్యా తాను నెలక్రిందట సూచించిన సూచనలనే, చిక్కులులేని రూపంలోపెట్టి సూచించింది. కాని రెండువారాలవరకు సమాధానమే లేదు.

న్యూయార్కులో సోవియటు పెవిలియన్ (World Fair) ను బహిరంగపరచుతూ మే 17 వ తేదీన సోవియటు ప్రతినిధులు స్టాలిన్ వాక్యాలను ఇలా ఉద్ఘాటించారు.

(మిగతా ప్రక్క పేజీలో)

"సోవియటు ప్రజలు బెదరింపులకు లొంగరు. ఒడంబడికల కోసం దేవురించరు. దురాక్రమణకు భయపడి శాంతిని కాపాడుకో ప్రయత్నించు అన్ని దేశాలు పరస్పర సహాయం, సమానమైన బాధ్యత చూపించాలి."

మే 27 వ తేదీన సోవియటు సూచనలలో రెండింటికి అంగీకరించింది (1) మూడు దేశాల సంధి (2) మిలిటరీ ఒడంబడిక. కాని బాల్టిక్ దేశాలకు హామీ సమస్య. పోలండు రుమేనియాలకు మాత్రమే హామీ నీయాలని సూచించింది. ఈ సూచనల అర్థం బాల్టిక్ దేశాల గుండా రష్యాను జర్మనీ వెన్నుగొట్టితే, బ్రిటన్ ఫ్రాంసులు న్యూయిట్రాలిటీ 'నాన్ ఇంటర్వెన్షన్' నాటకంతో సోవియటును వెన్నుగొట్టవచ్చునని. జూన్ 2 వ తేదీన 'బాల్టిక్ దేశాలకు తప్పక రక్షణ ఈయాలని' సోవియటుకోరింది. మళ్లా 13 రోజులవరకు దిక్కూ దివాణంలేదు.

ఈ ఆలస్యానికి కారణం ఏమని ఒకసారి లాయిడ్ జార్జి ఇలా అన్నాడు. "ఎన్నో నెలల క్రిందట రష్యా స్నేహానికి వచ్చింది. కాని మనం ఆలస్యం చేస్తున్నాం. అ బలమైన స్నేహాన్ని (రష్యా) కావాలనుకుంటున్నాం. కాని దాని వల్ల జూచి భయపడుతున్నాం"

మే 27 వ తేదీన బ్రిటన్ మూడుదేశాల మిలిటరీ ఒడంబడికను అంగీకరిస్తూ పోలండు, రుమేనియాలకు మాత్రమే హామీ నీయాలని సూచించింది. ఇతర దేశాలు సహాయమడగందే హామీ నివ్వడం వారి హక్కుల ఉల్లంఘించడమే అని సూచించింది. జూన్ 2 వ తేదీన బాల్టిక్ దేశాలకు రక్షణ ఈయాలనిం దే నంటూ సోవియటు కోరింది.

జూన్ 15 వ తేదీన విలియం స్ట్రాంగ్ మాస్కోచేరాడు. 16 వ తేదీన మళ్లా ఇంకొక సూచన గావించింది, రష్యా. ఇతర దేశాలకు రక్షణమాటవదలి. వెంటనే దురాక్రమణ నెదుర్కోడానికి, డైరక్టు ఎగ్రెషన్‌ను ఎదుర్కోడానికి మూడు దేశాలూ సంధిచేసుకోవాలి. జూన్ 2 వ తేదీన ఈసలహాను పాటించక బ్రిటన్ ఫ్రాంసు క్రొత్తసూచనలు కావించాయి. పోలండు రుమేనియా, బెల్జియం, టర్కీ, గ్రీసులకు ఇచ్చిన హామీలవల్ల బ్రిటను ఫ్రాంసులు యుద్ధంలో తగుల్కొంటే, రష్యా తనంతట తానే సహాయం చేయాలట. ఇదికూడ ఒక పక్షం ఇరుక్కోవడమే అవుతుంది. బాల్టిక్ రాజ్యాల ద్వారా సోవియటు దురాక్రమణకు గురియైతే ఏమిటి అని సోవియటు ప్రశ్నిస్తే అప్పుడు 'సంప్రదింపులు మొదట సాగించాలి' అని బ్రిటన్ సమాధానం. జూలై 2 వ తేదీన వీటిని తిరస్కరించింది రష్యా. తర్వాత జూలై మొదటి తేదీన తాము బాల్టిక్ రాజ్యాలకు రక్షణ ఇస్తాం గాని, హాలండ్, స్విట్జర్లండు. లక్సెంబర్గులకు రక్షణ ఇస్తారా అని రష్యావారిని అడిగారు దానికి జవాబుగా, 3 వ తేదీన, పోలండు, టర్కీలతో తాము ప్రత్యక్షసంధిని గావించు కొంటామని సోవియటు కోరింది. దీనిపైన బ్రిటన్, స్విట్జర్లండు మొదలగు దేశాలకు. రక్షణ అవసరం లేదంటూ బ్రిటన్ జూలై 17 వ తేదీన ప్రకటించింది. జూలై 26 వ తేదీన పత్రికలు, ఆంగ్లో-సోవియటు స్టాఫ్‌సంభాషణలు ప్రారంభమవుతాయని సూచించాయి జూలై 29 వ తేదీన ఫ్రెంచి విదేశ మంత్రి బోనెట్ అన్నివిషయాలలోనూ సంధికుదిరిందేకాని, 'ఇండైరక్టు ఎగ్రెషన్ (పరోక్ష ఆక్రమణ) అంటే ఏమిటి అనే విషయం మీద వివాదం, ఉన్నట్లు ప్రకటించాడు. జూలై 30 వ తేదీన సోవియటు పత్రిక ఇజ్వెస్టియా ఇలా వ్రాసింది:—

"మేము అహింసావాదులం (పాసిఫిస్టు) 1914 లో గాని, ఇప్పుడుగాని కాదు. మేము ఇచ్చి పుచ్చుకొనుట, సమానత, మర్యాద, తట స్థవిధాన నిరసన మీద ఆధారపడిన సంధిని కోరుతున్నాం."

జూలై 31 వ తేదీన మిలిటరీసంప్రదింపులు సాగించడానికి ప్రతినిధుల పంపించుతున్నానని ఛాంబర్లేను ప్రకటించాడు. ప్రతినిధుల పేర్లను కూడా ప్రకటించాడు. ఫ్రాంసు, రష్యాకు ప్రతినిధులు వెళ్లారు.

కానిసంభాషణలవల్ల ఏమైనలాభముంటుందా? ఛాంబర్లేను రాజనీతి మార్చుకోనంతకాలం ఉండదు. ఇండైరక్టు అగ్రెషన్ (పరోక్ష ఆక్రమణ) అంటేయేమీ తేలలేదు. ఛాంబర్లేను హాలిఫాక్సులు ఒడంబడిక పేరిట ఇతర దేశాలను 'ఆక్రమించు' కోమంటున్నారు. హిట్లర్ బాల్టిక్ దేశాలను 'ఆక్రమించు'కోమని హామీల నిస్తున్నాడు. కాబట్టి హృదయం మారనిదే లాభం ఏమిటి? ఈ సంశయములనే ప్రతిపక్షసభ్యులు కామన్సు సభలో ప్రశ్నించారు. పార్లమెంటును అక్టోబరు దాకా మూయవలెనన్న తీర్మానంతో, తనపై విశ్వాసం ప్రకటించుకున్నాడు ఛాంబర్లేను. రష్యాతో సంధికి రానంతకాలం, డాంజిగ్, టీన్ట్సిన్‌లో బ్రిటన్ ఏమీ చేయలేదు.

డాంజిగ్

డాంజిగ్ అల్లకల్లోలం ఏమాత్రం తగ్గలేదు. సైన్యాలు, ఆయుధాలు డాంజిగ్ చేరుతూనే ఉన్నాయి. మొదట సాయుధ యుద్ధంకన్నా వర్తకయుద్ధం సాగించాలని డాంజిగ్ సెనేట్ తలచింది. మార్గరైన్ కంపెన్ను ఫ్యాక్టరీలో తమ ఇనస్పెక్టర్లకు సరియైన మర్యాద చూపక పోతే తమవర్తకం మానివేస్తామని పోలండు బెదరించింది. దానిపైన ఫ్రీసిటీ (డాంజిగ్) ఆర్థికయుద్ధం చేస్తామంటూ ప్రకటించింది. ఈ మధ్య కమ్యూనిస్టు వ్యతిరేక ఉద్యమంలో చాలామందిని అరెస్టుచేసి, జర్మనీ పంపారు డాంజిగ్‌వారు. జర్మనీలో చాలమంది రాజద్రోహం క్రింద ఉరితీయబడ్డారు. తమకు పోలండులో అవమానాలు జరుగుచున్నాయనే నెపంతో జర్మనీ వేస్తూనేఉంది. 15 లేక 16 లక్షల సైన్యాలు పోలండు పశ్చిమ సరిహద్దులలోకి చేరినట్లు వార్తలు వస్తున్నాయి. పోలిష్‌కష్టమ్సు అఫీసర్లకు తిండి అమ్మడం లేదు డాంజిగ్‌వారు. జర్మనీ వస్తువులు స్వేచ్ఛగా దిగుమతి కావడానికి, పోలీసు కష్టమ్సు అఫీసును తొలగించాలని కోరుతున్నాయి, జర్మనీ పత్రికలు. పైగా డాంజిగ్ ఎలాగైనా తమకు వస్తుందనీ మాస్కోతో సంధిచేసుకొంటే, పోలండ్ బలి అవుతుందనీ పోలండును బెదరిస్తున్నాయి. పోలండుతమకస్టంస్ ఆఫీసర్లను పిలిపించి, డాంజిగ్ దిగుమతులపై నిర్బంధం పెట్టింది. మూడవపార్టీకి, డాంజిగ్ సరిహద్దులనుతెరచినచో, అతి ప్రమాద విషయముగా భావిస్తామని పోలిష్‌ప్రభుత్వం ఒక 'నోట్' డాంజిగ్‌కు పంపించింది. డాంజిగ్ ఫ్యాక్టరీలో కస్టమ్సుఇనస్పెక్టర్లను తీసివేసి, వర్తకనష్టం కల్గించినందుకు అసమ్మతి చూపింది. డాంజిగ్ తన వైఖరి మార్చుకొంటేగాని, లాభంలేదని పోలండు తెల్పింది. పోలిసు కస్టమ్సు అఫీసర్ల అవసరం లేదు, వెళ్ళిపొండి, అని డాంజిగ్ పంపిన నోటును, డాంజిగ్ ఫ్యాక్టరీలలో పోలిష్ కష్టమ్సు అఫీసర్లను కూడపిలిపించి వేసి, వర్తకాన్ని స్తంభింప చేయుటవల్ల, డాంజిగ్ తాత్కాలికంగా పోలండుకు లొంగిపోయి, తన 'నోటు'ను రద్దు చేసికుంది. పోలండు జర్మనీ చర్య లన్నింటినీ కనిపెట్టి చూస్తూ సన్నాహమవుతున్నది. మార్షల్ స్మిగ్లీరిడ్జ్ మాటాడుతూ డాంజిగ్‌ను తీవ్రంగా హెచ్చరించాడు "శాంతి అంటే కొందరు దేశాలని పుచ్చుకోవడం, మరికొందరు అప్పజెప్పేయడం ఐతే అర్థంకాదు.... అని అన్నాడు."

హిట్లర్, ముస్సోలినీ వెనుకంజ

మొత్తంమీద హిట్లరు, ముస్సోలినీలు వెనుకంజవేశారు. స్పెయిన్‌లో పరిస్థితులు చెడిపోయాయి. ఫెలాంగిస్టు (ఫాసిస్టు)పార్టీకి ఎక్కువ అధికారాలు వచ్చాయి. ఎవరో ఒకరిని హత్యచేశారన్న నెపంతో, 60 మంది కమ్యూనిస్టులను ఉరిదీశారు. స్పెయిన్ తన చేతులలోనుండి తప్పించుకొనా హిట్లర్ కట్టుదిట్టాలు చేస్తున్నాడు. జపాను నుండి వెళ్లిన రాయబారులు, ఇటలీలతో మిలటరీ ఒడంబడికకై ప్రయత్నం చేస్తున్నారు. ఈసంభాషణ బ్రిటన్‌ను బెదరించడానికే గావచ్చు. కాని ఎక్కడో యూరోపు యుద్ధంకోసం జపాను బలికావడం, జపానులో కొందరికిష్టంలేదు. కాని చైనాలో ఎటూ తేలలేదని నిస్పృహ కల్గినా, బ్రిటన్ తమకు లొంగదని గట్టిగా తేలినా, మిలటరీ ఒడంబడిక గావించుకొంటుంది.

బ్రిటన్ : జపాను

పార్లమెంటును అక్టోబరు వరకుగాని వేయాలను సమస్య వచ్చినపుడు, కలనాయకుడు, ప్రాచ్యదేశాలలో మరొక మ్యూనిక్ ఎందుకు జరుగకూడదు? అని అనుమానించాడు. ఇటలీ జర్మనీలనుండి, బ్రిటను విడదీయాలనీ రష్యాపైకి తోలాలనీ ప్రయత్నం. ఛాంబర్లేను తగినంత సమాధానం లేదని బొల్లికబుర్లు చెప్పాడు. ఛాంబర్లేను ప్రకటన ననుసరించి, ఇదివరకు హత్యకేసు వంకతో అరెస్టుచేయబడిన చైనావారిని జపానుకు అప్పగించుతుంది. తమూల్ని ఇతర చైనావారిని కన్సెషన్ ఏరియాలో వారిని, అప్పగించుతుంది. మళ్లా వాడ వీనుదం మొదలగు మర్యాదలు ప్రారిక్ట జపాను చేస్తున్నది. చైనావారి మార్పి ఇంకా ఏమీతేలలేదు. బ్రిటిషు వ్యతిరేకదర్శనాలు, ఆందోళన తీవ్రంగాసాగుతున్నాయి.

చంగ్‌కింగ్‌పై బాంబులు వేయడము జపాను మానలేదు. చైనా సైన్యాలుతావులలో జపానును వెనక్కి తరుముతున్నాయి. ఈ సంతోషంకన్న బ్రిటన్ ద్రోహంచేస్తుందేమోనన్న భయం విపరీతంగా వారిని బాధిస్తున్నది.

సవరణ

'నవశక్తి' రెండవపుటలో గత ప్రకటించబడిన "యుద్ధమువస్తే ఏమి చెయ్యాలి" అనే వ్యాసములో బ్యాంకులను నేటినుండే బహిష్కరించవలెనని, డిపాజిట్టులను తీసుకొని వేయవలెనినదనించబడినది. అది పొరపాటని పాఠకులకు తెలియచేయగోరుచున్నాము. యుద్ధముతకాలం డిపాజిట్టులను తీసుకోవడము, బ్యాంకులను బహిష్కరించడము దేశీయ ఆయతానికి ఎక్కువ నష్టము కలిగిస్తాయి. స్వాతంత్ర్య పోరాటముకోసం, బ్రిటిషు ప్రభుత్వపు సేవింగ్సు బ్యాంకులనుండికూడ బహిష్కరించవచ్చుగాని, బ్యాంకులను బహిష్కరించజాలరు. యుద్ధము వచ్చినపుడు మన డిపాజిటులను మనము తీసుకొనుటకు వీలు లేకుండాజేస్తే బ్యాంకులు దివాలాదీయడం అవుతుంది. అంతేగాక, బ్యాంకులు మనకు డిపాజిటులు ఇవ్వకుంటే మనము బ్యాంకుల నుండి తీసుకొన్న అప్పులను చెల్లించకుండడమే దానికి మందు. ఈ సవరణను అందరూ గుర్తిస్తారని కోరుచున్నాము.

—సంపాదకుడు

* * *

నవశక్తి

జూన్, జూలై నెలలు కలిపి జూచిన తూర్పుగోదావరి రూ. 62 లు. కృష్ణా రూ. 75 లు. బాకీపడి ఉన్నాయి. పశ్చిమ గోదావరి రూ. 72 లు. నెల్లూరు రూ. 126 లు. ఎక్కువగా చేర్పించుటచే ఈలోటును భర్తీచేయగలిగాము. విశాఖపట్టణము, గుంటూరు జిల్లాలు తమకోటాలు పూర్తిచేశాయి. జూన్, జూలై నెలల నవశక్తి లెక్కలు క్రిందనిస్తున్నాము.

జూన్—జూలై నెలలలో బాలన్సుషీటు

	జూన్	జూలై
చందాలు	184-15-0	451-11-0
ఏజెంట్లు	120- 0-6	63-15-0
అడ్వర్టయిజుమెంట్లు	57-14-0	64-14-0
జాబ్‌వర్కు	46-14-9	8-15-0
విరాళములు	179- 0-0	106-12-0
	588-12-3	696- 3-0

ఖర్చులు

	జూన్	జూలై
ఎస్టాబ్లిషుమెంటు	8-10-6	8-13-0
ఆఫీసు అద్దె	26- 0-0	26- 0-0
స్టాకులు	21-13-0	12- 7-0
కాగితం	119-15-6	120- 9-0
పార్సెల్సు	13- 5-0	12- 5-9
పోస్టేజి	97- 7-6	100-15-0
ప్రింటింగు	222- 8-3	203- 4-9
సంపాదకీయవర్గం	101- 2-0	107-15-6
ప్రాతబాకీలు చెల్లించడానికి	—	100- 0-0
	610-13-9	692- 6-0

ఆగస్టునెలలో అన్నిజిల్లాలు తమ కోటాలు పూర్తిచేయడమేగాక బాకీపడిన జిల్లాలు తమ బాకీలనుకూడ పూర్తిచేయాలని హెచ్చరించుచున్నాము.

సంపాదకవర్గం.

★

మొదటి వారములో చేర్పిన

	నెలకోటా	చందాలు.	విరాళాలు.
విశాఖపట్టణం	4	0	0
తూర్పుగోదావరి	15	0	0
పశ్చిమ గోదావరి	20	1½	25-0-0
కృష్ణా	37	10½	0
గుంటూరు	25	3½	0
నెల్లూరు	25	5	0
చిత్తూరు	2	0	0
ఇతరస్థలాలు	6	0	0
	134	20½	25-0-0

Published by M. Chandrasekhara Rao at Navasakti Press, Governorpet, Bezwada.
Printed by Tummala Venkata Ramia

బలిజేపల్లి
లక్ష్మీకాంతం

★

★

నటీనటులు

వై. వి. రావు

★

★

★

బలిజేపల్లి
లక్ష్మీకాంతం కవి

★

★

అయ్యంగార్

★

రామచంద్ర
మూర్తి

★

సత్యనారాయణ

★



END OF ISSUE